అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :226 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ శుక్రవారం- 20 - ఫిబ్రవరి - 2026

## క్షమాపణలు కోరి లెంప లేసుకుంటేనే వైఎస్సార్సీపీకి తిరుమల పేరెత్తే అర్హత'



మండలిలో క్షమాపణలు కోరి లెంప లేసుకుంటేనే


వైసీపీకి తిరుమల పేరెత్తే అర్హత

వైఎస్సార్సీపీ సభ్యులు క్షమాపణ చెప్పాకే కల్తీ లడ్డూ వ్యవహారంపై మేము చర్చిస్తాం

అసెంబ్లీ లాబీలో మీడియాతో మంత్రులు చిట్‌చాట్

అమరావతి : వైఎస్సార్సీపీ సభ్యులు క్షమాపణ చెప్పాకే కల్తీ లడ్డూ వ్యవహారంపై తాము చర్చిస్తామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. శాసన మండలిలో క్షమాపణలు కోరి లెంప లేసుకుంటేనే వైఎస్సార్సీపీకి తిరుమల పేరెత్తే అర్హత ఉందని చెప్పారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో మిగతా..2లో

## ఈ నెల 25 నుంచి ఇంటర్ పరీక్షలు - రిజిస్టర్ మొబైల్ నంబర్‌కు హాల్‌టికెట్లు



ఇంటర్ హాల్ టికెట్లు విడుదల

తొలిసారిగా విద్యార్థుల రిజిస్టర్ మొబైల్ నంబర్‌కు హాల్‌టికెట్లు పంపిన ఇంటర్ బోర్డు

ఈ నెల 25 నుంచి ఇంటర్ పరీక్షలు

హైదరాబాద్: : తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 25న ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఇంటర్ వార్షిక పరీక్షలకు హాల్ టికెట్లు విడుదల చేశారు. తొలిసారిగా విద్యార్థుల రిజిస్టర్ మొబైల్ నంబర్ కు ఇంటర్మీడియట్ బోర్డు హాల్ టికెట్లు పంపింది. రిజిస్టర్ మొబైల్ నెంబర్ నుంచి మిగతా..2లో

### బీఆర్ఎస్ నేతలను వేధిస్తే ఊరుకోం..

## తగిన మూల్యం తప్పదు




- బాల్క సుమన్ అరెస్ట్ దుర్మార్గపు చర్య అని మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు.
- కాంగ్రెస్ నేతలే పథకం ప్రకారం దాడి చేసి అక్రమ కేసులు పెట్టించారని ఆరోపించారు..

### ఈ నెల 26 నుంచి

# తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

- ఈ నెల 23న కేబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం
- ఈనెల 26 నుంచి అసెంబ్లీ సమావేశాలు ఉండే అవకాశం
- 10-15 రోజులు బడ్జెట్ సమావేశాలు నిర్వహించే యోచనలో ప్రభుత్వం



హైదరాబాద్: ఈ నెల 26 నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించే అవకాశం ఉన్నట్లు ప్రభుత్వ వర్గాల విశ్వసనీయ సమాచారం. దానిపై ఈనెల 23న జరగబోయే కేబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 28న అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. ఈ సమావేశాలు దాదాపు 10 నుంచి 15 రోజులు నిర్వహించే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. రసవత్తరంగా బడ్జెట్ సమావేశాలు : ఈసారి బడ్జెట్ సమావేశాల్లో ప్రశ్నోత్తరాల సమయం మరింత ఆసక్తిగా ఉండనుంది. ప్రతిపక్ష పార్టీలైన బీఆర్ ఎస్ , బీజేపీలు ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టాలని చూస్తున్నాయి. 6 గ్యారెంటీల అమలు 13 అంశాల హామీలపై తదితర రాష్ట్రంలో నెలకొన్న సాగునీటి ప్రాజెక్టులు, యూరియా కొరత, ఉద్యోగ నియామకాలు, హిల్ట్ పాలసీ వంటి సమస్యలపై అసెంబ్లీ వేదికగా గళమెత్తనున్నట్లు తెలుస్తోంది. ప్రతిపక్షాల దాడిని సమర్థవంతంగా ఎదుర్కోవాలనే అంశాలపై కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. ఈసారి బడ్జెట్ సమావేశాలకు ప్రతిపక్షనేత, మాజీ సీఎం కేసీఆర్ వస్తారా? లేదా అనే ప్రశ్నలు కూడా ఉత్పన్నమవుతున్నాయి. ఒకవేళ కేసీఆర్ బడ్జెట్ సమావేశాలకు హాజరైతే మరింత ఇంట్రెస్టింగ్ గా ఉండే అవకాశం ఉంది. మిగతా..2లో

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి

## కేటీఆర్ బహిరంగ లేఖ

రాబోయే బడ్జెట్‌లో హామీల అమలుకు నిధులు కేటాయించాలని డిమాండ్

ఆరు గ్యారెంటీలు సహా 95 శాతం హామీలు పెండింగ్‌లో ఉన్నాయని విమర్శ

నిధులు కేటాయించకపోతే ప్రజలతో కలిసి ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరిక

గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పించాలన్న బీఆర్ఎస్




హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సగం పదవీకాలం పూర్తికావస్తున్న తరుణంలో, ఇచ్చిన హామీల అమలుకు రాబోయే బడ్జెట్‌లో తగినన్ని నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గురువారం బహిరంగ లేఖ రాశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారెంటీలు,

### తెలంగాణ నేతలు బాగా పనిచేస్తున్నారు..

## రాహుల్, ఖర్గే కితాబు..




- కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వ పనితీరుపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ సంతృప్తి వ్యక్తం చేశారు.
- ఏఐసీసీ నేతలు ప్రభుత్వ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు.
- సంక్షేమ పథకాలపై ప్రజల అభిప్రాయం తెలుసుకోవాలని రాహుల్‌గాంధీ సూచించారు..

### ఏఐ రంగంలో భారత్ కీలక పాత్ర'- సమ్మిట్‌లో

## యూఎన్ చీఫ్, టెక్ దిగ్గజాల ప్రసంగం

- ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సులో పాల్గొన్న యూఎన్ చీఫ్ గుటెర్రెస్, టెక్ దిగ్గజాలు
- ఈ క్రమంలో ఏఐ రంగంలో భారత్ పాత్రపై ఆసక్తికర వ్యాఖ్యలు



ఢిల్లి : ఢిల్లీలో జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సులో యూఎన్ చీఫ్ ఆంటోనియో గుటెరస్, గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్, టాటా సన్స్ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ తదితర టెక్ దిగ్గజాలు కీలక ప్రసంగం చేశారు. ఏఐ రంగంలో భారత్ పాత్ర గురించి వ్యాఖ్యానించారు. భారత్‌లో తమ సంస్థ 15 బిలియన్ డాలర్లు పెట్టుబడులు పెడుతోందని, అందులో భాగంగా పూర్తి స్థాయి ఏఐ హబ్‌ను ఏర్పాటు చేస్తోందని గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ స్పష్టం చేశారు. అలాగే దేశంలోని ప్రతి పౌరుడికి ఏఐ టూల్స్ చేరేలా చేయడమే తమ లక్ష్యమని టీసీఎస్ ఛైర్మన్ చంద్రశేఖరన్ ప్రకటించారు.

**ఏఐ భవిష్యత్ ను కొందరు నిర్ణయించలేరు: యూఎన్ చీఫ్**

ఈ సదస్సుకు తనను ఆహ్వానించిన భారత ప్రధాని నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలిపారు యూఎన్ సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్. ఈ క్రమంలో గ్లోబల్ సౌత్‌లో మొదటి ఏఐ సమ్మిట్‌ను నిర్వహిస్తున్న భారత్‌కు అభినందనలు తెలియజేశారు. మిగతా..2లో

## బ్లాక్ బాక్స్ కాదు గ్లాస్ బాక్స్ విధానం కావాలి'

## వినియోగానికి మోదీ 3సూచనలు

ఏఐ నైతిక వినియోగానికి సమగ్ర రోడ్ మ్యాప్ ను రూపొందించాల్సిన అవసరం ఉందన్న మోదీ




ఢిల్లి : ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ లో అనైతిక ప్రవర్తనకు అవకాశం అపరిమితంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. అందుకోసమే ఏఐ వినియోగానికి సమగ్ర రోడ్ మ్యాప్ ను రూపొందించాల్సిన అవసరం ఉందని మోదీ అభిప్రాయపడ్డారు. మానవ విలువలు, సరైన మార్గ దర్శకత్వం లేకుండా సాంకేతికతను ఉపయోగిస్తే అది స్వీయ విధ్వంసకరంగా మారవచ్చని హెచ్చరించారు. అందుకే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కు తప్పనిసరిగా మానవ విలువలు, స్పష్టమైన దిశ ఉండాలని చెప్పారు. ఏఐ ఇంపాక్ట్ సదస్సు 2026లో భాగంగా నిర్వహించిన లీడర్స్ ప్లీనరీలో ప్రధాని మోదీ ప్రసంగించారు. డేటా సార్వభౌమత్వాన్ని గౌరవించడం సహా పారదర్శక భద్రతా నియమాలను రూపొందించాలని సూచించారు. "భారత్ బుద్ధుడు జన్మించిన దేశం. సరైన ఉద్దేశం ఉంటేనే సరైన నిర్ణయాలు ఉంటాయని బుద్ధుడు చెప్పారు. అందుకోసమే అందరూ కలిసి ఏఐని సరిగ్గా వినియోగించుకునేందుకు సమగ్రమైన రోడ్ మ్యాప్ ను రూపొందించాల్సిన అవసరం ఉంది. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ను

### వచ్చే ఏడాది ఏప్రిల్ వరకు రాజధానిలో

## ప్రధాన రహదారుల పనులు పూర్తి




- వచ్చే వ్యవసాయ సీజన్ నాటికి పెండింగ్ లో ఉన్న 46 వేల విద్యుత్ కనెక్షన్లు మంజూరు
- 2025–26 ఆర్థిక సంవత్సరంలో డిస్కంలు, ఉచిత వ్యవసాయ కనెక్షన్లు కోసం రూ. 839.44 కోట్లు ఖర్చు

అమరావతి : రాజధానిలోని ప్రధాన రహదారులు (ట్రంక్ రోడ్లు) ఏప్రిల్ 2027కి పూర్తి చేసేందుకు

### మంత్రులు, ఐఏఎస్‌ల బండారం

# అంతా బయట పెడతా..

ఒవైసీ కళ్లలో ఆనందం కోసం సీఎం రేవంత్ రెడ్డి జీహెచ్ఎంసీ విభజన చేశారని బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.



హైదరాబాద్: మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి (దీజీు) వ్యతిరేకంగా కాంగ్రెస్ బీఆర్ఎస్ కలిసి పని చేశాయని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. ఎన్ని కుట్రలు చేసిన కరీంనగర్ ప్రజలు కాంగ్రెస్, బీఆర్ఎస్ చెంప చెళు మనిపించారన్నారు. సీఎం స్థాయి వ్యక్తులు కరీంనగర్ కార్పొరేషన్‌లో కుట్రలు చేశారని.. సభ్యులకు బ్లాంక్ చెక్కులు, కార్లు ఆఫర్ చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ పెద్దలు, బీఆర్ఎస్ పెద్దలు ఈ కుట్రలో భాగమయ్యారని ధ్వజమెత్తారు. ఇవాళ కరీంనగర్ కార్పొరేషన్‌కు చెందిన 10 డివిజన్ కార్పొరేటర్ నాంపల్లిలోనీ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో స్టేట్ చీఫ్ రామచంద్రరావు, కేంద్ర మంత్రి బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడారు.

**ఒవైసీ కళ్లలో ఆనందం కోసమే:**

ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా, అఖిలపక్షం మీటింగ్ లేకుండా, ప్రజాప్రతినిధుల అభిప్రాయం

### ఏపీ బడ్జెట్ అబద్ధాలు, తప్పుడు లెక్కలమయం

## అని జగన్ విమర్శ

- సూపర్ సిక్స్ హామీలను గాలికి వదిలేశారని ప్రభుత్వంపై ఆరోపణ
- రాష్ట్ర ఆదాయం బాబు అండ్ కో జేబుల్లోకి వెళుతోందని ఘాటు వ్యాఖ్యలు
- సొంత ఆదాయాల వృద్ధిలో ఏపీ 22వ స్థానంలో ఉందని వెల్లడి
- నారా లోకేశ్ పైనా తీవ్ర స్థాయిలో జగన్ ధ్వజం



అమరావతి : వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఇది ప్రజల బడ్జెట్ కాదని, కేవలం చంద్రబాబు భజన, తప్పుడు లెక్కలతో మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

## మంత్రులు, ఐఏఎస్‌ల బండారం అంతా బయట పెడతా..

లేకుండా ఏకపక్షంగా జీహెచ్ఎంసీని విభజించడం సిగ్గు చేటని బండి సంజయ్ ఫైర్ అయ్యారు. జీహెచ్ఎంసీని మూడు ముక్కలు ఎందుకు చేశారో రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. జీహెచ్ఎంసీలో బీజేపీకి అనుకూల వాతావరణం ఉందని, బీజేపీకి భయపడే హిందూ సమాజ ఓట్లను చీల్చడానికే జీహెచ్ఎంసీని మూడు ముక్కలు చేశారన్నారు. కోటిన్నర జనాభా, 40 వేల కోట్ల బడ్జెట్ కలిగిన ముంబై కార్పొరేషన్ ను విభజించలేదని రెండు కోట్ల జనాభా కలిగిన ఢిల్లీని, చెన్నై కార్పొరేషన్ ను చీల్చలేదు... మరి జీహెచ్ఎంసీని ఎందుకు ముక్కలు చేశారని ప్రశ్నించారు. ఒవైసీ కళ్లల్లో ఆనందం చూడటం కోసం సీఎం రేవంత్ రెడ్డి జీహెచ్ఎంసీని మూడు ముక్కలు చేశారని ఆరోపించారు.

ఆ డబ్బులన్ని ఎటుపోయాయి?

రెండేళ్ల పాలనలో జీహెచ్ఎంసీ పరిధిలో తట్ట మొరం పోసిన దాఖలాల్లేవని భాగ్యనగర్ ప్రజలంతా తిరగబడే రోజులు రాబోతున్నాయన్నారు. తెలంగాణ రైజింగ్ పేరుతో రూ.5.75 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు కదా? ఆ డబ్బులన్నీ ఎటుపోయాయి? ఎంత మందికి ఉద్యోగాలిచ్చారు? ఎన్ని యూనిట్లు ప్రారంభించారు? సమాధానం చెప్పాలన్నారు. దావోస్ కు రెండు సార్లు వెళ్లి రూ.2.15 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదుర్చుకున్నారు.. ఇప్పటి వరకు ఎన్ని పెట్టుబడులు వచ్చాయి? ఎంత మందికి ఉద్యోగాలు వచ్చాయని ప్రశ్నించారు.

టీపీసీసీ కాదు.. టీ4సీ:

ఇది టీపీసీసీ కాదని టీ4సీ (తెలంగాణ కరప్షన్, కమీషన్, కలెక్షన్, కాంగ్రెస్)అని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. భాగ్యనగర్‌లో కాంగ్రెస్‌ను మూసీ నదిలో పడేయడం ఖాయం అన్నారు. దిమ్మతిరిగే విధంగా కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పబోతున్నారని భాగ్యనగర్ ప్రజలారా....ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నేతలను రెండేళ్లలో చేసిందేమిటో చెప్పాలని నిలదీయాలని పిలుపునిచ్చారు. ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలకు మూటలు అప్పగించడానికే పరిమితమవుతున్నారే తప్ప తెలంగాణకు చేసిందేమిటో చెప్పాలన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల బెన్ ఫిట్స్ ఇవ్వకుండా వారి ఉసురు తీసుకుంటున్నారని ఇదేమిటని ప్రశ్నిస్తున్న వృద్ధులను జైల్లో వేయడానికి సిగ్గు లేదా? అని మండిపడ్డారు.

## ఏపీని టెక్నాలజీ హబ్‌గా మార్చే లక్ష్యంతో
## సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన

పరిశోధన, అభివృద్ధిని ప్రోత్సహించేందుకు యూనిసీసీ సంస్థతో కలిసి 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్రంలో క్వాంటం ఏఐ యూనివర్సిటీ ఏర్పాటు కోసం ఎన్ఐఈఎల్ఐటీ సంస్థతో, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ట్యూటర్ కోసం ఐఐటీ మద్రాస్‌తోనూ ప్రభుత్వం ఎంఓయూలు చేసుకోనుంది. ప్రముఖ టెక్ సంస్థ ఎన్విడియా భాగస్వామ్యంతో రాష్ట్రంలో ఏఐ లివింగ్ ల్యాబ్స్ ఏర్పాటుపై కూడా ఈ సదస్సులో కీలక ప్రకటన చేయనున్నారు. రేపు ఉదయం 9:30 గంటలకు జరిగే ప్లీనరీ సెషన్‌లో అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ, కేంద్ర మంత్రి జితిన్ ప్రసాద, టీసీఎస్ ప్రతినిధులతో కలిసి చంద్రబాబు ప్రసంగిస్తారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు ప్రపంచ ఆర్థిక వేదిక (వరల్డ్ ఎకనామిక్ ఫోరం) నిర్వహించే రౌండ్‌టేబుల్ సమావేశంలో కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్, డబ్ల్యూఈఎఫ్ సీఈఓ బోర్కే బ్రెండేతో కలిసి కృత్రిమ మేధస్సు అంశంపై చర్చిస్తారు. ఈ పర్యటనలో భాగంగా యునైటెడ్ కింగ్‌డమ్ ప్రతినిధి బృందంతో పాటు అరామ్కో, అడోబ్, ఆటోడెస్క్ వంటి కంపెనీల అధిపతులతోనూ ముఖ్యమంత్రి విడివిడిగా సమావేశమై రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడంపై చర్చలు జరుపుతారు.

## ఈ నెల 26 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

3 లక్షల కోట్లతో గతేడాది బడ్జెట్ : 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.3,04,965 కోట్ల అంచనా వ్యయంతో కాంగ్రెస్ ప్రభుత్వం గతేడాది పూర్తిస్థాయి బడ్జెట్ ను ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఆ బడ్జెట్ లో సంక్షేమ రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు ఆర్థిక మంత్రి భట్టి తెలిపారు. ఆరు గ్యారంటీలకు సుమారు రూ.56,084 కోట్లను కేటాయించారు. రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు కాగా, మూలధన వ్యయం రూ.36,504 కోట్లుగా వెల్లడించారు. రాష్ట్రం రుణాలు రూ.5,04,814 కోట్లుగా ఉన్నాయని తెలిపారు. శాసనసభలో బడ్జెట్ పై భట్టి విక్రమార్క 1.43 గంటల పాటు ప్రసంగించిన సంగతి తెలిసిందే. మార్పు తెచ్చేలా మా పాలన : గత బీఆర్ ఎస్ ప్రభుత్వ పాలనలో ధ్వంసమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నామని, తాత్కాలిక, దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని నిరంతరం పనిచేస్తున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు. ప్రజలకు నిజాలు చెప్పకపోతే స్వార్థపరులు చెప్పేవే నిజమని అనుకుంటారని, మార్పు తెచ్చేలా బాధ్యతాయుత పాలన అందిస్తామని తెలిపారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ

420 హామీల అమలుకు ప్రభుత్వం ఈ బడ్జెట్‌లోనైనా చిత్తశుద్ధి చూపాలని, లేనిపక్షంలో ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని నిలదీస్తామని ఆయన హెచ్చరించారు. ఆరు గ్యారెంటీల పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, వాటి అమలును పూర్తిగా పక్కన పెట్టిందని కేటీఆర్ తన లేఖలో విమర్శించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో 95 శాతం ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉన్నాయని ఆరోపించారు. గత రెండు బడ్జెట్లలోనూ హామీల అమలుకు అవసరమైన కేటాయింపులు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని దుయ్యబట్టారు. ఈ నేపథ్యంలో 2026-27 బడ్జెట్‌లో అయినా మహిళలు, వృద్ధులు, విద్యార్థులు, యువత, రైతుల కోసం ఇచ్చిన హామీల మేరకు భారీగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రజల ఓపిక నశిస్తోందని, వారిని ఇకపై వేచి చూసేలా చేయవద్దని సూచించారు. కేవలం గ్యారెంటీలే కాకుండా, ఎన్నికలకు ముందు వివిధ డిక్లరేషన్ల రూపంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు ఇచ్చిన వాగ్దానాలను కూడా ప్రభుత్వం నిలబెట్టుకోవాలని కేటీఆర్ కోరారు. గత రెండేళ్లుగా ఆయా వర్గాలకు చెల్లించాల్సిన నిధులు, బకాయిలను ఈ బడ్జెట్‌లో చేర్చి వెంటనే విడుదల చేయాలని స్పష్టం చేశారు.

## బీఆర్ఎస్ నేతలను వేధిస్తే ఊరుకోం..
## తగిన మూల్యం తప్పదు

ఆదిలాబాద్, ఫిబ్రవరి 19: రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని మాజీ మంత్రి హరీశ్ రావు వ్యాఖ్యలు చేశారు. గురువారం జిల్లా జైల్లో ఉన్న మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను హరీశ్ పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బాల్క సుమన్ అరెస్ట్ దుర్మార్గపు చర్య అని మండిపడ్డారు. కాంగ్రెస్ నేతలే పథకం ప్రకారం దాడి చేసి బీఆర్ఎస్ నేతలపై అక్రమ కేసులు పెట్టించారని ఆరోపించారు. బలం లేని చోట కాంగ్రెస్ ఎలా గెలుస్తుందో సీఎం రేవంత్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. మంత్రి వివేక్ వెంకటస్వామి తీరు జుగుప్సాకరంగా ఉందని హరీశ్ విమర్శించారు. క్యాతనపల్లిలో మహిళా కౌన్సిలర్లపై దాడి జరిగితే పోలీసులు ఫిర్యాదు తీసుకోలేదని.. బీఆర్ఎస్ నేతల వాహనాలు ధ్వంసమైనా ఫిర్యాదు తీసుకోలేదని మండిపడ్డారు. పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోస్టింగ్‌ల కోసం బీఆర్ఎస్ నేతలను వేధిస్తే ఊరుకునేది లేదని.. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక తగిన మూల్యం చెల్లించుకుంటారని పోలీసులను మాజీ మంత్రి హెచ్చరించారు. కాంగ్రెస్ పాలనపై ప్రజల తిరుగుబాటు మొదలైందన్నారు. 'రాహుల్ గాంధీ.. మీ రాజ్యాంగం ఏమైందో చెప్పాలి' అని డిమాండ్ చేశారు.

## తెలంగాణ నేతలు బాగా పనిచేస్తున్నారు..
## రాహుల్, ఖర్గే కితాబు..

ఢిల్లీ, ఫిబ్రవరి 19 : కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వ పనితీరుపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే , కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాల అమలుతీరును అడిగి ఏఐసీసీ నేతలు తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలపై ప్రజల అభిప్రాయం తెలుసుకోవాలని రాహుల్‌గాంధీ సూచించారు. వరి ధాన్యం సాగు, కొనుగోలుకు సంబంధించిన విషయాలపై రాహుల్, ఖర్గే ప్రత్యేకంగా ఆరా తీశారు. తెలంగాణలో ఆయిల్ ఫాం పంటను ప్రోత్సహిస్తున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. రైతు సంక్షేమం విషయంలో కాంప్రమైజ్ కావొద్దని ఏఐసీసీ నేతలు సూచించారు. పార్టీని బలోపేతం చేయాలని రాహుల్ దిశానిర్దేశం చేశారు. తెలంగాణలో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలు చాలా బాగున్నాయని ఏఐసీసీ నేతలు ప్రశంసించారు. గ్రేటర్ ఎన్నికలు ముందు జరపాలా..? లేదా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు ముందు జరపాలా? అనే అంశం క్యాబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకోవాలనే అభిప్రాయానికి నేతలు వచ్చారు. శాఖల వారీగా మంత్రుల నిర్ణయాలని రాహుల్ గాంధీ అడిగి తెలుసుకున్నారు.

## ఈ నెల 25 నుంచి ఇంటర్ పరీక్షలు
## - రిజిస్టర్ మొబైల్ నంబర్‌కు హాల్‌టికెట్లు

వీటిని డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పించింది. కళాశాల ప్రిన్సిపల్స్ నుంచి కూడా హాల్ టికెట్లు తీసుకునే అవకాశం కల్పించారు. 9.9 లక్షల మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాయనున్నారు. కళాశాలల యాజమాన్యాల బెదిరింపుల నుంచి విముక్తి : ప్రస్తుతం ఆయా ఇంటర్ బోర్డు హాల్‌టికెట్లను విద్యార్థుల రిజిస్టర్ మొబైల్ నంబర్ కు పంపింది. గత కొన్ని సంవత్సరాలుగా పరీక్షలకు కొద్ది రోజుల ముందు వెబ్‌సైట్లో కూడా పెడుతున్నాయి. కొంతమంది హాల్‌టికెట్లు తీసుకుంటారు. ఫీజు బకాయిలు ఉన్న విద్యార్థులు వాటిని పొందలేకపోతున్నారు. దీంతో పరీక్షా కేంద్రం ఎక్కడ ఉందో తెలియక వారు సతమతమవుతుంటారు. ఫీజు మొత్తం చెల్లిస్తేనే హాల్‌టికెట్లు ఇస్తామని విద్యార్థులను చాలా వరకు కళాశాలల యాజమాన్యాలు బెదిరిస్తుంటారు. అసలే పరీక్షల టెన్షన్ మరో వైపు హాల్‌టికెట్లు ఇవ్వరేమో, పరీక్షలు రాయలేకపోతానేమోనని విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవుతుంటారు. ఇలాంటి పరిస్థితికి చెక్ పెట్టేందుకే ఇంటర్మీడియట్ ప్రత్యామ్నాయ మార్గంగా హాల్‌టికెట్లను విద్యార్థులకు పంపింది. ఫిబ్రవరి 25 తేదీ నుంచి పరీక్షలు ప్రారంభం : ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ఫిబ్రవరి 25 తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి.

# ఏపీ బడ్జెట్ అబద్ధాలు, తప్పుడు
# లెక్కలమయం అని జగన్ విమర్శ

మొదటి పేజి తరువాయి

నిండిన మోసపూరిత పత్రమని ఆయన అభివర్ణించారు. గురువారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ప్రభుత్వ తీరును ఎండగట్టారు. "మోసానికి షర్టు, ప్యాంటు వేస్తే అది చంద్రబాబే. అబద్ధానికి రెక్కలు కడితే అది కూడా చంద్రబాబే" అంటూ జగన్ ఘాటు వ్యాఖ్యలతో ప్రసంగాన్ని ప్రారంభించారు. చంద్రబాబు పాలన "పబ్లిసిటీ పీక్.. పర్ఫామెన్స్ వీక్" అన్న చందంగా ఉందని ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు ఊదరగొట్టిన సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలను మూడు బడ్జెట్‌లలోనూ గాలికి వదిలేసి అన్ని వర్గాల ప్రజలను వెన్నుపోటు పొడుస్తున్నారని ఆరోపించారు. ఆర్థిక లెక్కలన్నీ తప్పుల తడకలేనని జగన్ అంకెలతో సహా వివరించారు. 2024-25లో రూ.1.19 లక్షల కోట్ల ఆదాయం వస్తుందని చెప్పి, వాస్తవానికి రూ.94,937 కోట్లు మాత్రమే రాబట్టారని తెలిపారు. పది నెలల్లో రాష్ట్ర ఆదాయ వృద్ధి కేవలం 4.25 శాతమేనని పేర్కొన్నారు. కాగ్ రిపోర్ట్ ప్రకారం, దేశంలోని 23 రాష్ట్రాల్లో సొంత ఆదాయాల పురోగతిలో ఏపీ చివరి నుంచి రెండో స్థానంలో (22వ ర్యాంక్) ఉందని, ఇది ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని విమర్శించారు. ఇలాంటి పరిస్థితుల్లో 2026-27 నాటికి ఆదాయం 45% పెరుగుతుందని చెప్పడం హాస్యాస్పదమన్నారు. ప్రభుత్వ అసమర్థత వల్లే రాష్ట్ర ఆదాయం 'బాబు అండ్ కో' జేబుల్లోకి వెళ్తోందని, "దోచుకో.. దాచుకో.. పంచుకో" అనే విధానం అమలవుతోందని జగన్ ఆరోపించారు. అప్పుల వివరాలను బడ్జెట్‌లో చూపించకపోవడం పారదర్శకత లేకపోవడానికి నిదర్శనమన్నారు. మహిళలకు రూ.1,500, నిరుద్యోగ భృతి వంటి హామీలకు నిధుల కేటాయింపు ఏదని ప్రశ్నించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ ను లక్ష్యంగా చేసుకుని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రజల డబ్బుతో కొలంబో, ఢిల్లీ అంటూ విమానాల్లో తిరుగుతూ క్రికెట్ మ్యాచ్ లు చూస్తూ, స్టేడియాల్లో జల్సాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. "రాత్రికి కొలంబోలో ఉంటాడు, మరుసటి రోజు ఉదయం విజయవాడలో ఉంటాడు... సాయంత్రానికి ఢిల్లీ వెళతాడు... అంతా ప్రైవేటు విమానాలే. దేశంలో బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్నవారు ఇలా జల్సాలు చేయడం ఎక్కడైనా ఉందా? చంద్రబాబుకు ఒక విమానం, లోకేశ్ కు ఒక విమానం, పవన్ కల్యాణ్ కు ఓ విమానం... అందరూ గాల్లోనే ఉంటారు. క్రికెట్ మ్యాచ్ చూడాలంటే కొలంబోనే వెళ్లాలా... టీవీలో చూస్తే కనపడదా... నేను కూడా టీవీలోనే చూశాను" అంటూ జగన్ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.

## వచ్చే ఏడాది ఏప్రిల్ వరకు రాజధానిలో ప్రధాన రహదారుల పనులు పూర్తి

మొదటి పేజి తరువాయి

ప్రణాళిక చేశామని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ తెలిపారు. శాసనసభలో అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డుపై సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి నారాయణ సమాధానం ఇచ్చారు. ఇన్నర్ రింగ్ రోడ్డులో 96.2. కి.మీ పొడవు, 75 మీటర్ల వెడల్పుతో 8+4 వరసల రోడ్డు నిర్మాణానికి డిజైన్ చేశామని మంత్రి తెలిపారు. దీని నిర్మాణం రెండు ఫేజ్ లలో జరుగుతుందని, అది పీపీపీ విధానంలో చేపట్టినట్లు తెలిపారు. రాజధానిలోని ట్రంక్ రోడ్ల మౌలిక సదుపాయాలు ఏడీబీ, ప్రపంచ బ్యాంకు, హడ్కో, నాబార్డ్, వివిధ సంస్థల ద్వారా రూ. 40,847 కోట్లు సమకూర్చామని మంత్రి వివరించారు. 2027 నాటికి అంతా సిద్ధం: ఇన్నర్ రింగ్ రోడ్డు కోసం భూ సమీకరణ అయ్యాక అభివృద్ధి కోసం కనీసం 24 నుంచి 30 నెలల సమయం పడుతుందన్నారు. మొదటి ఫేజ్ లో కేతనకొండ-నున్న వరకు, రెండో ఫేజ్ లో నున్న-కేతనకొండ వరకు నిర్మాణం జరుగుతుందని మంత్రి నారాయణ వివరించారు. రాజధానిలోని ప్రధాన రహదారుల నిర్మాణం వచ్చే ఏడాదికి పూర్తవుతుంది: మంత్రి నారాయణ మొదటి దశలో 67.6 కిలోమీటర్ల నిర్మాణం, గుంటూరు జిల్లాలో 14, పల్నాడులో 3, కృష్ణాలో 6, ఎన్టీఆర్ లో జిల్లాలో 3 గ్రామాలు, మొత్తం 26 గ్రామాల ద్వారా నిర్మాణం జరుగుతుంది. దీనికోసం డీపీఆర్ కూడా సిద్ధమయ్యింది. ఈ నిర్మాణానికి భూ సమీకరణ కూడా ప్రారంభించాం. ఆరు నెలల్లో భూ సమీకరణ పూర్తి చేసే విధంగా అధికారులకు ఆదేశాలు ఇచ్చాం. 2027 నాటికి ట్రంక్ రోడ్ల నిర్మాణం పూర్తవుతుంది.' -నారాయణ, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి 200-500 యూనిట్లు ఉచితం: రాష్ట్రంలోని వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లపై ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అడిగిన ప్రశ్నకు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సమాధానం ఇచ్చారు. ఈ నేపథ్యంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో 22,30,703 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత మూడు డిస్కంల పరిధిలో 1,02,538 కనెక్షన్లు ఇచ్చామన్నారు. వ్యవసాయ సీజన్ నాటికి పెండింగ్‌లో ఉన్న 46 వేల వ్యవసాయ కనెక్షన్లు మంజూరు చేస్తామని తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో డిస్కంలు ఉచిత వ్యవసాయ కనెక్షన్ల కోసం రూ. 839.44 కోట్లు ఖర్చు చేశామన్నారు. పీఎం కుసుమ్ పథకం కింద రాష్ట్రంలో 2,61,481 వ్యవసాయ కనెక్షన్లు మంజూరు చేశామని వివరించారు. ఫీడర్ లెవల్ సోలార్ ప్రాజెక్టు ద్వారా ప్రభుత్వానికి రూ. 1,059 కోట్లు ఆదా అవుతుందన్నారు. ఏప్రిల్ నుంచి వీవర్స్ కు 200- 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు.పోస్టులు-ఖాళీలు: ఏపీఈపీడీసీఎల్ పరిధిలో లైన్ మెన్ ల కొరతపై బండారు సత్యానందరావు అడిగిన ప్రశ్నకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ సమాధానం ఇస్తూ ఆ పోస్టుల ఖాళీలు ఉన్నాయని తెలిపారు. ఎనర్జీ అసిస్టెంట్ లు 581, జూనియర్ లైన్‌మెన్ పోస్టులు 1260, అసిస్టెంట్ లైన్ మెన్ లు 1084, లైన్ మెన్ పోస్టుల్లో 22 ఖాళీలు ఉన్నాయన్నారు. వినియోగదారులకు మెరుగైన సేవల కోసం త్వరలోనే ఖాళీలను భర్తీ చేస్తామని ఆయన వెల్లడించారు. వినియోగదారుల సౌలభ్యం కోసం అవుట్ సోర్సింగ్ విధానంలో 8770 మంది పని చేస్తున్నారన్నారు. లోడ్ ఆధారంగా విద్యుత్ సబ్ స్టేషన్లు మంజూరు చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు.

## బ్లాక్ బాక్స్ కాదు గ్లాస్ బాక్స్ విధానం కావాలి'
# వినియోగానికి మోదీ 3సూచనలు

మొదటి పేజి తరువాయి

అనైతిక పద్ధతిలో వాడుకునేందుకు అపరిమిత అవకాశాలు ఉన్నాయి. వీటన్నింటిని అరికట్టేలా ఏఐ కంపెనీలు చర్యలు తీసుకోవాలి. మనకు బ్లాక్ బాక్స్ కు బదులుగా గ్లాస్ బాక్స్ విధానం అవసరం. అందులో భద్రతా నియమాలను ధ్రువీకరించవచ్చు. జవాబుదారీతనం మరింత స్పష్టంగా మారుతుంది. వ్యాపారంలో నైతిక ప్రవర్తన కూడా మెరుగపడుతుంది. మనం ఏఐకి ఆకాశమే హద్దుగా ఎదిగే ఆకాశాన్ని ఇవ్వాలి, కానీ అదే సమయంలో మన చేతుల్లోనే పగ్గాలు ఉంచుకోవాలి. కృత్రిమ మేధస్సు అనేది ఒక పరివర్తనాత్మక శక్తి. దీనికి సరైన దిశానిర్దేశం లేకపోతే, అది ఒక పెను వినాశకారిగా మారుతుంది. అదే దానికి సరైన దిశ దొరికితే, అద్భుతమైన పరిష్కారంగా మారుతుంది. ఏఐని యంత్ర-కేంద్రక విధానం నుంచి మానవ-కేంద్రక విధానంగా ఎలా మార్చాలి, దానిని సున్నితంగా, బాధ్యతాయుతంగా ఎలా తీర్చిదిద్దాలి అనేదే ఈ గ్లోబల్ ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ ప్రాథమిక లక్ష్యం."

**నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి**

దిల్లీలోని భారత్ మండపంలో నిర్వహిస్తున్న ఐదు రోజుల ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు 2026లో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. గూగుల్, ఓపెన్‌ఏఐ, ఆంత్రోపిక్ సీఈవోలు సుందర్ పిచాయ్, సామ్ ఆల్ట్‌మన్, డారియో అమోడీ సహా పలువురు ప్రపంచ టెక్ దిగ్గజాలతో మోదీ గ్రూప్ ఫోటో దిగారు. ఈ సదస్సుకు ఐరాస చీఫ్ అంటోనియో గుటెరెస్, ఫ్రాన్స్, బ్రెజిల్, శ్రీలంక అధ్యక్షులు ఎమ్మాన్యుయేల్ మేక్రాన్, లులా డాసిల్వా, అనుర కుమార దిసానాయకే సహా భూటాన్, ఫిన్లాండ్, మారిషస్, క్రొయేషియా, సీషెల్స్, సెర్బియా, ఎస్టోనియా దేశాల అధినేతలు హాజరయ్యారు.

### మానవ్ విజన్ ఉండాలని చెప్పిన ప్రధాని మోదీ

అంతకుముందు కృత్రిమ మేధ వినియోగంలో 'మానవ్ (హ్యూమన్) విజన్' ఉండాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



పిలుపునిచ్చారు. ఈ విజన్ అర్థం, ఫ్రేమ్‌వర్క్‌ను కూడా ఆయన వివరించారు. వీ - మోరల్ అండ్ ఎథికల్ సిస్టమ్: నైతిక విలువలు, బాధ్యతలను పరిగణనలోకి తీసుకుని ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వ్యవస్థలకు మార్గనిర్దేశం చేయాలి.

## ఏఐ రంగంలో భారత్ కీలక పాత్ర'- సమ్మిట్‌లో యూఎన్ చీఫ్, టెక్ దిగ్గజాల ప్రసంగం

మొదటి పేజి తరువాయి

భారత్‌లో జరిగే ఈ ఏఐ సమ్మిట్‌కు ప్రత్యేక అర్థం ఉందని చెప్పారు. ఏఐ భవిష్యత్తును కొన్ని దేశాలు లేదా కొంత మంది బిలియనీర్లు నిర్ణయించలేరని స్పష్టం చేశారు. నిజమైన ఇంపాక్ట్ అంటే జీవితాలను మెరుగుపరిచి, భూమిని రక్షించే సాంకేతికత అని అభిప్రాయపడ్డారు.

### దేశంలో మార్పుల వేగాన్ని చూసి ఆశ్చర్యపోతున్నా : సుందర్ పిచాయ్

తాను భారత్‌ను సందర్శించిన ప్రతిసారీ దేశంలో మార్పుల వేగాన్ని చూసి ఆశ్చర్యపోతున్నానని గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ స్పష్టం చేశారు. తాను విద్యార్థిగా ఉన్నప్పుడు చెన్నై నుంచి ఐఐటీ ఖరగ్‌పూర్‌కు కోరమాండల్ ఎక్స్‌ప్రెస్‌లో విశాఖ మీదుగా వెళ్లేవాడిని తెలిపారు. ఇప్పుడు తీరప్రాంత నగరమైన అదే విశాఖపట్నంలో గూగుల్ ఫుల్ స్టాక్ ఏఐ హబ్ ఏర్పాటు చేస్తోందని వెల్లడించారు. ఈ హబ్ గిగా వాట్ స్కేల్ కంప్యూటర్, కొత్త అంతర్జాతీయ సబ్‌సీ కేబుల్ గేట్‌వేను కలిగి ఉంటుందని అన్నారు. దీని వల్ల యువతకు ఉద్యోగాలు వస్తాయని పేర్కొన్నారు. అలాగే భారత ప్రజలకు అత్యాధునిక ఏఐ అందుబాటులోకి వస్తుందని చెప్పారు.

### ప్రతి పౌరుడికి ఏఐని అందించడమే లక్ష్యం : టాటా సన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్

ప్రజలపై ఏఐ చాలా బలమైన ప్రభావాన్ని చూపుతుందని టాటా సన్స్ ఛైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ అభిప్రాయపడ్డారు. సమాజంపై తీవ్ర ప్రభావం చూపే తదుపరి ప్రధాన మౌలిక సదుపాయం ఏఐయేనని స్పష్టం చేశారు. దేశంలోని ప్రతి పౌరుడికి ఏఐ టూల్స్ అందేలా చేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్యక్రమాలకు భారత్ సాక్షిగా నిలుస్తోందన్నారు. 'ప్రపంచంలో సగం డిజిటల్ లావాదేవీలు భారత్‌లోనే' అలాగే 140 కోట్ల మంది ప్రజలతో అతిపెద్ద డిజిటల్ ఐడెంటిటీ వ్యవస్థను భారత్ కలిగి ఉందని ఎన్ చంద్రశేఖరన్ స్పష్టం చేశారు. ప్రపంచంలో జరిగే వాటిలో భారత్ నుంచే సగం డిజిటల్ లావాదేవీలు ఉన్నాయని అన్నారు. భారత్‌ను ఏఐ కేంద్రంగా ప్రధాని మోదీ తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు. సెమీకాన్ ఇండియా, ఇండియా ఏఐ మిషన్‌లో భాగంగా సాంకేతికత అభివృద్ధి జరుగుతోందని వెల్లడించారు. ఏఐ నైపుణ్య శిక్షణలో భారత్ పురోభివృద్ధి సాధిస్తోందని చెప్పారు.

### 118 దేశాలు హాజరు

గ్లోబల్ సౌత్‌లో మొదటిసారి జరుగుతున్న ఏఐ సమ్మిట్‌లో 118 దేశాలు పాల్గొన్నాయని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ప్రపంచంలో ఇప్పటివరకు జరిగిన అతిపెద్ద ఏఐ సదస్సు ఇదేనని పేర్కొన్నారు. ఈ సమ్మిట్‌ను విజయవంతం చేసిన దేశాధినేతలు, నాయకులు, టెక్ నిపుణులకు ధన్యవాదాలు వెల్లడించారు. సాంకేతికతను అందరికీ అందుబాటులోకి తీసుకురావడంపై భారత ప్రధాని నరేంద్ర మోదీ దృష్టి సారించారని చెప్పారు.


### ఏఐతో అవకాశాలతో పాటు సవాళ్లూ ఉన్నాయి : ఆంత్రోపిక్ సీఈఓ

ఏఐ రంగంలో భారత్ కీలక పాత్ర పోషించనుందని ఆంత్రోపిక్ సీఈఓ డారియో అమోడెయ్ అభిప్రాయపడ్డారు. గత రెండున్నరేళ్లలో ఏఐ రంగంలో భారత్ మంచి పురోగతి సాధించిందని పేర్కొన్నారు. అందుకే ఇటీవల వారంలో బెంగళూరులో తాము ఒక కార్యాలయాన్ని ప్రారంభించామని గుర్తు చేసుకున్నారు. అలాగే ఆంత్రోపిక్ ఇండియా కార్యాలయానికి భారత్‌తో సుదీర వ్యాపార అనుభవం ఉన్న ఇరినా ఘోస్‌ను ఎండీగా నియమించామని తెలిపారు. ఏఐతో అవకాశాలతో పాటు సవాళ్లూ ఉన్నాయని హెచ్చరించారు. ఆ సవాళ్లను పరిష్కరించడంలో భారత్ కీలక పాత్ర పోషించనుందని స్పష్టం చేశారు.

## క్షమాపణలు కోరి లెంప లేసుకుంటేనే వైఎస్సార్సీపీకి తిరుమల పేరెత్తే అర్హత'

మొదటి పేజి తరువాయి

మంత్రులు అచ్చెన్నాయుడు, అనగాని, కొల్లు రవీంద్ర, కొండపల్లి శ్రీనివాస్ చిట్ చాట్ నిర్వహించారు. లడ్డూలో కల్తీ జరిగిందని వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి ఇద్దరూ ఒప్పుకున్నారని, వారిద్దరితో పాటు సిట్, వివిధ ల్యాబ్స్ కూడా కల్తీని ధృవీకరించాయని అచ్చెన్నాయుడు అన్నారు. గత 3 రోజులుగా శాసన మండలిలో వైఎస్సార్సీపీ వ్యవహరిస్తున్న తీరు దుర్మార్గమని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. లడ్డూలో కల్తీ జరగలేదని ఆ పార్టీ ఎమ్మెల్సీలు సభలో అనడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీలు సభలో అబద్ధాలు చెబుతున్నారని ధ్వజమెత్తారు. మండలికి వైఎస్సార్సీపీ సభ్యులు తప్పుడు సమాచారం పంపారని దుయ్యబట్టారు. ఇందాపూర్ డెయిరీ నుంచి హెరిటేజ్ చీజ్ కొనుగోలు చేస్తే, దానికి తిరుమల లడ్డూకు సంబంధం ఏంటని? నిలదీశారు. చీజ్ ప్యాకెట్ కు నెయ్యి ప్యాకెట్ కు కూడా తేడా తెలియని స్థితిలో వైఎస్సార్సీపీ ఉందని ఎద్దేవా చేశారు. కల్తీ బురదలో కూరుకుపోయి ఎలా బయటకు రావాలో తెలియని దుస్థితిలో వైఎస్సార్సీపీ ఉందని అచ్చెన్నాయుడు మండిపడ్డారు. జగన్ మానస పుత్రిక అమూల్ : సీఎం చంద్రబాబు వెంకటేశ్వర స్వామి భక్తుడని అందరికీ తెలుసని, అలిపిరి ఘటనలో తన ప్రాణాలు నిలబెట్టింది వెంకటేశ్వర స్వామి అనే నమ్మకం



చంద్రబాబుదని మంత్రి అనగాని సత్యప్రసాద్ గుర్తు చేశారు. అలాంటి వేంకటేశ్వర స్వామికి అపకీర్తి తెచ్చే పని ఎప్పుడూ చంద్రబాబు చేయరని స్పష్టం చేశారు. జగన్ మానస పుత్రిక అమూల్ కూడా ఇందాపూర్ నుంచి కొన్ని కొనుగోళ్లు చేసిందని వెల్లడించారు. వైఎస్సార్సీపీనే ఓ కల్తీ పార్టీ : హెరిటేజ్ కు ఇందాపూర్ డైరెక్టర్లకు ఎక్కడైనా సంబంధం ఉందా? అని మంత్రి కొల్లు రవీంద్ర ప్రశ్నించారు. అలాంటి ఆధారం ఒక్కటైనా వైఎస్సార్సీపీ చూపించగలదా అని సవాల్ విసిరారు. ఇందాపూర్ నుంచి హెరిటేజ్ చీజ్ కొనుగోలు చేసిందే కానీ హెరిటేజ్ ఏనాడూ ఇందాపూర్ కు ఏదీ పంపిణీ చేయలేదని స్పష్టం చేశారు. లడ్డూలో కల్తీ లేదంటున్న వైఎస్సార్సీపీనే ఓ కల్తీ పార్టీ అని మండిపడ్డారు. హెరిటేజ్ సంస్థపై బురద చల్లుతున్నారు : వైఎస్సార్సీపీ నేతలు తమ స్వార్థ ప్రయోజనాల కోసం హెరిటేజ్ సంస్థపై బురద చల్లుతున్నారని మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. అసలు నెయ్యే లేకుండా లడ్డూ తయారు చేసి పాపం అంటగట్టుకున్న వైఎస్సార్సీపీ నేతలు దాన్ని కప్పిపుచ్చుకునేందుకు హెరిటేజ్ సంస్థపై ఆరోపణలు చేస్తూ మరో మహాపాపం మూటగట్టుకున్నారని దుయ్యబట్టారు. ఐదేళ్ల వైఎస్సార్సీపీ పాలనలో నెయ్యి కల్తీపై జగన్‌ను బొత్స సత్యనారాయణ ఏనాడైనా నిలదీశారా అని ప్రశ్నించారు. హెరిటేజ్‌పై తప్పుడు ఆరోపణలు చేస్తే చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. చర్చలో పాల్గొనకుండా మండలిలో రచ్చ : వైఎస్సార్సీపీ నేతలు బడ్జెట్ పై చర్చలో పాల్గొనకుండా మండలిలో రచ్చ చేస్తున్నారని ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవీ రెడ్డి ఆరోపించారు. ప్రజా సమస్యలు పట్టించుకోకుండా రాజకీయం కోసమే వైఎస్సార్సీపీ పాకులాడుతోందని మండిపడ్డారు. రోడ్లపై కాకుండా అసెంబ్లీకి వచ్చి ప్రజాసమస్యలు ప్రస్తావిస్తే ప్రజలు హర్షిస్తారన్నారు. గత ప్రభుత్వ తప్పులను సరిచేస్తూ సుస్థిర పాలన కోసం కూటమి ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టిందని తెలిపారు. రాయలసీమ ఉద్యాన హబ్ కు రూ.30 వేల కోట్లు కేటాయించిన ఘనత సీఎందేనన్న మాధవీరెడ్డి, వ్యవసాయ అనుబంధ యూనిట్స్ ఎన్నో సీమకు వచ్చే అవకాశం ఉందన్నారు.

## ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలులో పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు

### కామారెడ్డి డిసిసి అధ్యక్షులు ఏలే మల్లికార్జున్





**విజేత నిజాంసాగర్ :** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం జుక్కల్ మండల కేంద్రంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించరు ఈ సందర్భంగా మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆయన దేశసేవలను ఘనంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమానికి జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు , కామారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ హాజరై చత్రపతి శివాజీ మహారాజ్‌కు పూలమాలలు వేసి గౌరవం తెలిపారు. మహారాజ్ ధైర్యసాహసాలు, పరాక్రమం, దేశభక్తి నేటి తరానికి ఆదర్శమని వారు పేర్కొన్నారు అనంతరం చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన కొరకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు డిసిసి అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ పాల్గొన్నారు. ఈ వేడుకల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో మహారాజ్‌ను స్మరించుకున్నారు.

## పేద కుటుంబానికి 48,500 ఆర్థిక సహాయం చేసిన గ్రామస్తులు



**విజేత ఏదుల :** ఏదుల మండలం అనంతపురం గ్రామంలోని తైలి లక్ష్మి (40) మరణం కారణంగా ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించేందుకు గ్రామ యువకులు, పెద్దలు ముందుకు వచ్చారు. తైలి లక్ష్మికి 9 నెలల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి, కర్నూల్‌లో ఆపరేషన్ చేయించి, 10 లక్షలు ఖర్చుపెట్టి ఇంటికి తీసుకొచ్చారు. కానీ, తొమ్మిది నెలల తర్వాత ఆమె మరణించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలోని యువకులు, పెద్దలు ఆర్థిక సహాయం అందించారు. శ్రీ వీర బ్రాహ్మమ్ గారి కళ బృందం వారు 10,000, గ్రామ సర్పంచ్ సతర్ల లక్ష్మి సుల్తాన్ నాయుడు 5,000, SP రెడ్డి 2,000, కుమార రంగస్వామి 2,000, ఎద్దుల నర్సింహారెడ్డి 3,000, ఇకటామోని బాలరాజు ?5,000, పూజారి పర్వతాలు 4,500, ఆవుల హనుమంతు 10,000, సింగిరెడ్డి గోవర్ధన్ రెడ్డి 5,000 అందించారు. లక్ష్మి భర్త వెంకటస్వామి గ్రామ ప్రజలందరినీ ఆర్థిక సహాయం చేయాలని కోరుతున్నారు.



## నర్సాపూర్ లో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి



**విజేత, నర్సాపూర్ ప్రతినిధి:** డివిజన్ కేంద్రమైన నర్సాపూర్ పట్టణంలో చత్రపతి శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. పట్టణంలో శివాల యం సమీపంలో ఉన్న చత్రపతి శివాజీ విగ్రహానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్ శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్ ఎరుకల యాదగిరి, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు పాపగారి పెద్ద రమేష్ గౌడ్ , తదితరులు పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని ప్రధాన వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు.


## కార్పొరేషన్ ఎన్నికల్లో వర్గీకరణ ప్రకారం రిజర్వేషన్లు కేటాయించాలి

### జనసేన పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ నాయకులు శాఖమూరి కృష్ణవేణి

**విజేత, నర్సాపూర్ ప్రతినిధి :** రాబోయే జిహెచ్ఎంసి హైదరాబాద్, ఎం ఎం సి మల్కాజిగిరి , సి ఎం సి సైబరాబాద్ కార్పొరేషన్ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు సమన్యాయం పాటిస్తూ , 59 ఎస్సీ వర్గీకరణ ల ప్రకారం రిజర్వేషన్లు కేటాయించాలని జనసేన పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ నాయకురాలు శాఖమూరి కృష్ణవేణి కోరారు . విలేకరులతో మాట్లాడుతూ కార్పొరేషన్, కార్పోరేటర్ ఎన్నికల్లో రిజర్వేషన్ ప్రకారం తో పాటు మహిళలకు కూడా 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అప్పుడే సమన్యాయం పాటించినట్లు అవుతుందని తద్వారా అన్ని వర్గాల సంక్షేమానికి పెద్ద పీట వేసినట్లయితుందని అభిప్రాయపడ్డారు. ఎన్నికల్లో కూడా డబ్బులు ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వకుండా గెలుపు గుర్రాలకు సమచిత స్థానం కల్పించి అభివృద్ధికి బాటలు వేయాలని హోళియదాసరి కృష్ణవేణి అభిప్రాయపడ్డారు. సమావేశంలో జనసేన నాయకులు శాఖమురి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయం బ్రహ్మోత్సవాలు





**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం అంగడికిష్టాపూర్ గ్రామంలో శ్రీ ఉమామహేశ్వర ఆలయ బ్రహ్మోత్సవాల లో భాగంగా గురువారం రథోత్సవం చక్ర తీర్థం పూర్ణాహుతి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు మహా అన్నప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కొండల్ రెడ్డి,ఆలయ చైర్మన్ బల్లి శ్రీనివాస్,సీనియర్ నాయకులు గోలి నరేందర్ రోజా శ్రీనివాస్ మాట్లాడుతూ అందరికీ శ్రీ ఉమామహేశ్వర స్వామి అనుగ్రహం ఉండాలని, పురాతన ఆలయంలో స్వామివారిని దర్శించుకుంటే కోరిన కోరికలు నెరవేరుతాయి అని భక్తుల విశ్వాసమని బ్రహ్మోత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ రాబోయే రోజుల్లో ఆలయ పునర్నిర్మాణం చేయడం జరుగుతుందని ఇందుకు దాతలు ముందుకు వచ్చారని ఇంకా విరాళాలు ఇచ్చేవారు ఆలయ కమిటీ సభ్యులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పురోహితులు ఆలయ ధర్మకర్త వెంకట నరసింహ శర్మ, మాజీ సర్పంచ్ రాములు గౌడ్,సృజన్ శర్మ, తమ్మలి వీరేశం, శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి రెడ్డి,గోవర్ధన్ రెడ్డి,రాధాకృష్ణ, గుడాల అశోక్, మహిపాల్ రెడ్డి, కుమార్, యాదవరెడ్డి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ షాక్ తో కాడేద్దు మృతి

### రైతుకు రూ. 80 వేల రూపాయల నష్టం

### ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని రైతు విజ్ఞప్తి



**విజేత: జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని మెట్టుపల్లి గ్రామానికి చెందిన మంద రాజేందర్ అనే రైతు కాడేద్దు విద్యుత్ షాక్ తో గురువారం మృతి చెందింది. బాధిత రైతు, గ్రామస్తుల కథనం ప్రకారం మంద రాజేందర్ అనే రైతు తన కాడేద్దును ఎడ్ల కొట్టంలో కట్టివేశాడు. దీంతో గురువారం ఉదయం సుమారుగా 5 గంటల సమయంలో తన కొట్టంలో అమర్చిన ఫ్యాన్ విద్యుత్ వైర్లు తెగిపోవడంతో..ఆ వైర్లు కాడేద్దుకు తగిలి విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే ఆకాడేద్దు మృతి చెందినట్లు వారు తెలిపారు. విద్యుత్ షాక్ తో మృతి చెందిన కాడేద్దుతో ఆ రైతుకు రూ. 80 వేల రూపాయల నష్టం జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు. ప్రభుత్వం స్పందించి ఆర్థికంగా ఆ రైతును ఆదుకునేలా కృషి చేయాలని గ్రామ సర్పంచ్ మంద సుధాకర్ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కాడేద్దు మృతి చెందగా పశు వైద్యాధికారి డాక్టర్ గుత్తికొండ రాకేష్ శర్మ సంఘటన స్థలానికి చేరుకొని, కాడేద్దు మృతి చెందిన సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## కొడవటంచ దేవాలయం నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జీఎస్సార్...



**విజేత: జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండలం కొడవటంచ గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి శాసనసభ్యులు లిశ్రీ గండ్ర సత్యనారాయణ రావు లి హాజరయ్యారు.ఈ దేవాలయం నూతన చైర్మన్‌గా నాయినేని సంపత్ రావు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి శాలువాతో సన్మానం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, దేవాలయాలు భక్తి, ఆధ్యాత్మికతకు నిలయాలే కాకుండా సమాజానికి సాంస్కృతిక కేంద్రాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. నూతన పాలక వర్గం సభ్యులు ఐక్యంగా పనిచేసి దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.అలాగే భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించే దిశగా అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు,గ్రామ పెద్దలు, భక్తులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బహుజన చక్రవర్తి ఛత్రపతి శివాజీ మహారాజ్

### బి.ఎస్.పి పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జి బంగరిగళ్ళ మహేందర్.



**విజేత, ఇబ్రహీంపట్నం :-** బహుజన వీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ 396 వ జయంతి కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఇన్చార్జి బంగరిగళ్ళ మహేందర్ ముఖ్య అతిథిగా పాల్గొని శివాజీ చిత్రపటానికి పూల మాలలు వేసి మాట్లాడుతూ... ఛత్రపతి శివాజీ మహారాజ్ బహుజన యుద్ధవీరుడు విశ్వజనీన నాయకుడు ఆయన ఒక కులానికి మతానికో పరిమితం చేయడం ఆయన గొప్పతనాన్ని తగ్గించడమే అవుతుంది. రాజ్యాధికారం అనేది ఎవరికి పుట్టుకతో రాదు అది కష్టపడే తత్వానికి త్యాగాలకు ధైర్య సాహసాలకు బహుమానం అని శివాజీ మహారాజ్ కాంక్షించారు ముత్తాత సాహూజీ మహారాజ్ నీ స్ఫూర్తిగా తీసుకొని తన రాజ్యంలో ప్రజలందరికీ సమాన హక్కులను వాటాలను కల్పించారు. వ్యవసాయాన్ని ప్రోత్సహించారు, మహిళల స్వశక్తిని కాంక్షించారు ఆయనను స్ఫూర్తిగా తీసుకొని భారత యువత అసమానతలు లేని ఆధునిక భారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి వద్దిగల్ల బాబు, పూర్వ తుర్కయంజల్ మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు లపంగి రాజు, ప్రధాన కార్యదర్శి మల్లెల రఘు, కోశాధికారి చెక్క రంజిత్ కుమార్, కార్యదర్శి నెమలి సత్యనారాయణ కృష్ణ, స్థానికులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## చిలకల బుగ్గ రాములు కౌన్సిలర్ పదవిని రద్దుచేసి చట్టరీత్య చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ కు జనసేన అభ్యర్థి కె.సంతోష్ కుమార్ వినతి.



**విజేత, ఇబ్రహీంపట్నం :-** చట్ట విరుద్ధంగా కౌన్సిలర్ గా గెలిచిన చిలకల బుగ్గ రాములు పదవిని రద్దుచేసి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు వినతి ఇచ్చిన జనసేన నాయకులు వినతి ఇచ్చారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలో 21 వ వార్డు నుండి బిఆర్ఎస్ పార్టీకి చెందిన చిలకల బుగ్గ రాములు, మున్సిపల్ ఎన్నికల్లో 13వ తేదీన కౌన్సిలర్ గా గెలుపొందారు. తన సమీప అభ్యర్థి కె.సంతోష్ కుమార్ జనసేన అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. చిలక బుగ్గ రాములు అక్రమంగా గెలిచారని, బుగ్గ రాములు స్వగ్రామం పెద్దతుల్ల (తులెకలాన్) ఇబ్రహీంపట్నం మండలం, గత నెల రోజుల క్రితమే సర్పంచ్ ఎన్నికల్లో ఓటు వేశారని, తాను మొత్తం 3 ఓటర్ ఐడిలు కలిగి ఉన్నాడని, చట్ట విరుద్ధంగా ఉన్న ఓటర్ ఐడి తొలగించి, కౌన్సిలర్ పదవిని రద్దు చేయాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. అధికారులు చర్యలు తీసుకోకుంటే న్యాయ పోరాటం చేస్తామని జనసేన నాయకులు తెలిపారు.

## పెద్దమందడి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రెస్ మీట్



**విజేత రేవల్లి వనపర్తి ప్రతినిధి ;** వనపర్తి జిల్లా పెద్దమందడి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రెస్మీట్లో రెండురోజుల క్రితం వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేసిన సగర రాష్ట్ర అధ్యక్షుడు శేఖర్ సాగర్ అవగాహన లేకుండా మాట్లాడడం జరిగింది. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పెద్దమందడి కాంగ్రెస్ బీసీ కార్యకర్తల తరపున శేఖర్ సాగర్ పై చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.మా ఎమ్మెల్యే 140 గ్రామపంచాయతీలో 35 గ్రామపంచాయతీలకు జనరల్ స్థానాలు కేటాయించి, బీసీలకు అవకాశం ఇవ్వడం జరిగింది. అదేవిధంగా మున్సిపల్ ఎలక్షన్లో వనపర్తిలో 33 కౌన్సిలర్ సీట్లలో 15 బీసీలకు కేటాయించడం జరిగింది. పెబ్బేరు అలాగే వనపర్తి మున్సిపాలిటీలలో చైర్మన్ పదవులను పెబ్బేర్ లో జనరల్ వచ్చినా కానీ బీసీలకు కేటాయించడం జరిగింది. వనపర్తి మున్సిపాలిటీలో రెడ్డిలకు కాకుండా, కాంగ్రెస్ పార్టీకి సేవలు అందిస్తున్న ఎస్ఎల్ఎన్ రమేష్ కుటుంబానికి ఇవ్వడం జరిగింది. అవగాహన లేని శేఖర్ సాగర్ ఇలా మాట్లాడడం విడ్డూరంగా ఉంది. కనుక వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి కోరుతున్నాము.

## మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్





**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ పరిధిలోని రైతు బజార్ ను వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, అదనపు కలెక్టర్ సుదీర్ వికారాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం అనన్యతో కలిసి గురువారం రైతు బజార్ ను సందర్శించారు. రైతు బజార్ లో ఉన్నటువంటి సమస్యలను రైతుల ద్వారా తెలుసుకొని మార్కెట్ కమిటీ చేర్మెన్ శ్రీనివాస్ ముదిరాజ్ విజ్ఞప్తి మేరకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని త్వరలోనే దీనికి సంబందించిన ఉత్తర్వులను తెలంగాణ శాసనసభ సభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు.రైతులకు సేవ చేయడానికి అహర్నిశలు కృషి చేస్తామని మున్సిపల్ ఛైర్మన్ గడ్డం అనన్య వికారాబాద్ అభివృద్ధి నీ ఆకాంక్షిస్తూన్నారని అందులో మొదటగా రైతుబజార్ సమస్య తీసుకోవడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చేర్మెన్ అర్ధ.సుధాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చేర్మెన్ విశ్వనాథం సత్యనారాయణ, డీసీసీబి డైరెక్టర్ కిషన్ నాయక్, జిల్లా మార్కెటింగ్ అధికారి మార్కెట్ కమిటీ సిబ్బంది, మార్కెట్ డైరెక్టర్లు రమేష్ నాయక్, రాజు నాయక్, విజేందర్ రెడ్డి, నాగి రెడ్డి, పాపి రెడ్డి, వట్టం నర్సింలు, మిర్యానం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు





**విజేత మామడ :** చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా గురువారం రోజున మండలం కేంద్రం తో పాటు పొన్కల్,కమల్ కోట,తాంద్ర ఆయా గ్రామాల్లో శివాజీ 396 వజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ వాహిని యువత, హనుమాన్ దీక్షా సేవా సమితి,నాయకులు శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాషాయ జెండా ఆవిష్కరించారు.సంఘ పెద్దలు మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణకు శివాజీ మహారాజ్ చేసిన సేవలు ఎనలేనివని తన రాజ్యంలోని ఆడవాళ్ల అందరిని మరియు తన శత్రురాజ్య స్త్రీలను తన తోబుట్టువులుగా భావించి పసుపు, కుంకుమ, చీరలు ఇచ్చేవారని అలాంటి ధీరుడు భరతఖండంలో జన్మించడం మన అదృష్టంగా భావించాలని అన్నారు. దేశంలో అత్యధిక విగ్రహాలు కలిగిన వారిలో శివాజీ ఒకరని తెలియజేశారు. ఈ సందర్భంగా పొన్కల్ గ్రామంలో హిందువాహిని యువత ఆధ్వర్యం లో యువకులు బైక్ ర్యాలీ నిర్వహించారు.

## డోలారోహణ కార్యక్రమానికి హాజరైన వనపర్తి ఎమ్మెల్యే



**విజేత రేవల్లి వనపర్తి ప్రతినిధి ;** వనపర్తి మండలం పెద్దగూడెం గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ పోలికమ్మ, భారతీయల మనవడు నిహాన్ డోలారోహణ కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.పిల్లల జీవితాల్లో కొన్ని ముఖ్యమైన రోజులు ఉంటాయని అలాంటి రోజులను తల్లిదండ్రులు ఈ విధంగా వేడుక చేసుకోవడం ద్వారా అవి భవిష్యత్తులో మధుర జ్ఞాపకాలుగా మిగిలిపోతాయని చిన్నారి నిహాన్ డోలారోహణ కార్యక్రమాన్ని నిర్వహించిన తల్లిదండ్రులు దినేష్, సుమలతలను ఎమ్మెల్యే అభినందించారు.కార్యక్రమంలో వనపర్తి మండల మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శారద, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు శేఖర్ రెడ్డి కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

### దామరకుంట లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ

### దామరకుంట సర్పంచ్ పత్తి నర్సింలు



**విజేత గజ్వేల్ :** ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని సర్పంచ్ పత్తి నర్సింలు అన్నారు గురువారం సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం దామరకుంట గ్రామంలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇల్లు వచ్చిన కొంతం యాదమ్మ ఇల్లు నిర్మాణానికి ముగ్గుపోసే కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ పత్తి నర్సింలు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన కొనసాగుతుందని ప్రజా సంక్షేమం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలు దశలవారీగా నెరవేర్చుతూ ప్రజారంజక పరిపాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రతి ఒక్కరు అండగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి,గ్రామ ఉప సర్పంచ్ దేవి విజయ రమేష్, రాజబోయిన రమేష్ యాదవ్, శ్రీశైలం యాదవ్, ప్రభు, సంజీవ్, బాలరాజు ఆనంద్ శ్రీకాంత్.బాలచంద్రం అఖిల్ లింగం యాదగిరి రవి గౌడ్ శంకర్ యాదవ్ బాల నరసింహులు,నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అమీన్‌పూర్ డీజీఎం చంద్రశేఖర్ బదిలీ

### మూసాపేట సర్కిల్‌కు నియామకం



**అమీన్‌పూర్: అక్షర విజేత :** అమీన్‌పూర్ హెచ్ఎండబ్ల్యూఎస్ (జలమండలి) సర్కిల్ డివిజనల్ జనరల్ మేనేజర్‌గా సేవలందించిన జి.చంద్రశేఖర్ బదిలీ అయ్యారు. ఆయనను కూకట్‌పల్లి జోన్‌లోని మూసాపేట సర్కిల్ డీజీఎంగా నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. గత నాలుగు సంవత్సరాలుగా అమీన్‌పూర్ డీజీఎంగా బాధ్యతలు నిర్వహించిన చంద్రశేఖర్, ఈ ప్రాంత ప్రజల నీటి కష్టాలను తీర్చడంలో కీలక పాత్ర పోషించారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మంచినీటి సరఫరాలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆయన నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. తన బదిలీ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఈ నాలుగేళ్ల కాలంలో అమీన్‌పూర్ ప్రజలకు సేవ చేయడం సంతృప్తిని ఇచ్చిందని పేర్కొన్నారు. అమీన్‌పూర్ ప్రాంత ప్రజలకు మంచినీటి ఇబ్బందులు లేకుండా నా శక్తివంచన లేకుండా పనిచేశాను. నా విధి నిర్వహణలో నాకు పూర్తిస్థాయిలో సహకరించిన ఈ ప్రాంత ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, తోటి సిబ్బందికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. చంద్రశేఖర్ హయాంలో జరిగిన అభివృద్ధి పనుల పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ, ఆయనకు వీడ్కోలు పలికారు.

# మనవాదుల గుండెల్లో సింహ స్వప్నం



ఛత్రపతి శివాజీ మహారాజ్ 396 వ జయంతి





**విజేత మహేశ్వరం :** శ్రీశ్రీశ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ 396వ జన్మదిన మహేశ్వరం లో శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన మహేశ్వరం సర్పంచ్ మునగపాటి నవీన్.

**మాట్లాడుతూ :-** ఛత్రపతి శివాజీ మహారాజ్, ఫిబ్రవరి 19, 1630న శివనేరి కొండ కోటలో జన్మించారని, ప్రముఖ మరాఠా యోధుడు, పశ్చిమ భారతదేశంలో మరాఠా సామ్రాజ్య స్థాపించారన్నారు..వారి జ్ఞాపకార్థం గ్రామపంచాయతీ పరిధిలోని క్రౌన్ సిటీ వెంచర్ పార్కులో దాదాపు 14 వందల మొక్కలను జిహెచ్ఎంసి సహకారంతో నాటమని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రోళ్ల చంద్రయ్య, దేవాలయ చైర్మన్ అల్లె కుమార్, బహుజన బంధు కటికల శ్రీహరి, ఉప సర్పంచ్ జోరాల రమేష్, పిఎసిఎస్ డైరెక్టర్ కాడమోని ప్రభాకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లె బిక్షపతి, మాజీ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఆదిల్ అలీ, సీనియర్ నాయకులు టింగ్లికారి నాగేశ్వర్, కాట్నం పర్వతాలు, కావలి చంద్రయ్య, పెయ్యల భూషణం, వార్డు సభ్యులు మక్కాజి, మహేందర్, శ్రీశైలం, సంజీవ, సన్నీ, పరమేష్, శ్రీశైలం, వీరబాబు, క్రిష్ణ, రుకేశ్, అగమయ్యా, భిక్షపతి, లాజర్, శ్రీశైలం, సుభాష్, కృష్ణ, పాండు నాయక్, మల్లేష్, శంకర్, హరిలాల్, ఆజిబాబా, చెందు, దేవేందర్, చందు, మహేందర్, రాజు, సందీప్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.వఅస

# ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు..



**విజేత: జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలోని కోర్కిశాల గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను అరెకుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకుంది శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి, కేక్ కటింగ్ చేసి సంబరాలు ప్రారంభించారు. సాయంత్రం గ్రామ ప్రజలందరికీ మహా అన్నదానం నిర్వహించారు. శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలను చాటిచెప్పేలా గ్రామంలోని ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన ఎల్ఈడి స్క్రీన్ ద్వారా సినిమాను ప్రదర్శించారు.

**అరె కుల సంఘం సామాజిక సేవ**

ఈ సందర్భంగా అరె కుల సంక్షేమ సంఘం సభ్యులు ఒక కీలక నిర్ణయాన్ని వెల్లడించారు. గత రెండు సంవత్సరాలనుండి కులంలో ఎవరైనా, ఏ విధంగా మరణించినా వారి కుటుంబానికి సంఘం తరపున తక్షణ ఆర్థిక సహాయం 5,000 రూపాయల అందజేస్తున్నట్లు ప్రకటించారు. ప్రతి ఏటా శివాజీ జయంతిని సామాజిక బాధ్యతతో నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అల్లే విజయ-సాంబయ్య, కమిటీ అధ్యక్షులు లాండిగె రాజు, సభ్యులు సోలేంక బాపూరావు, బెంకిరె కృష్ణ, సుకినే దేవారావు, ఇంగిలె అరవింద్, అరె కుల మండల కమిటీ యూత్ అధ్యక్షులు సొలెంక చంటి, ప్రధాన కార్యదర్శి లాండిగే శ్రీధర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొని కార్య క్రమాన్ని విజయవంతం చేశారు.

# వ్యవసాయ అభివృద్ధికి సమగ్ర కార్యాచరణ చేపట్టాలి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ..





**విజేత: జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** జయ శంకర్ భూపాలపల్లి శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో వ్యవసాయ అధికారులతో వ్యవసాయ యాంత్రీకరణ, భూసార పరీక్షలు, జాతీయ ఆహార భద్రత, పోషకాహార మిషన్, రైతు నేస్తం, డిజిటల్ వ్యవసాయ మిషన్, కేంద్ర ప్రభుత్వ పథకాలకు రైతుల నమోదు, సహజ వ్యవసాయంపై జాతీయ మిషన్, పిఎం కిసాన్, ఎరువుల విక్రయాలపై యాప్ పై అవగహన, రైతు బీమా తదితర వ్యవసాయ అంశాలపై గురువారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వ పథకాల లబ్ధి నూరు శాతం అందేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా చిన్న, చిట్టచివరి రైతులు ప్రభుత్వ సంక్షేమ పథకాల నుండి దూరం కాకుండా గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా కార్మిక వ్యయాలు తగ్గించి దిగుబడులు పెంచే విధంగా రైతులను ప్రోత్సహించాలని, భూసార పరీక్షల ద్వారా సరైన ఎరువుల వినియోగంపై రైతులకు అవగహన కల్పించాలని తెలిపారు. జాతీయ ఆహార భద్రత పోషకాహార మిషన్ కింద పంటల ఉత్పాదకత పెంపు చర్యలు వేగవంతం చేయాలని సూచించారు. డిజిటల్ వ్యవసాయ మిషన్, పిఎం కిసాన్ వంటి కేంద్ర ప్రభుత్వ పథకాలలో అర్హులైన ప్రతి రైతు నమోదు పూర్తిచేయాలని, నమోదు చేసుకున్న రైతులకు రైతు బీమా పథకం ద్వారా ఆర్థిక సహాయం అందించాలని ఆదేశించారు. రైతు నమోదు చాలా తక్కువగా ఉందని వారంలో పూర్తి చేయాలని స్పష్టంచేశారు. సహజ వ్యవసాయంపై జాతీయ మిషన్ కింద రసాయన రహిత సాగుకు రైతులను ప్రోత్సహించాలని పేర్కొన్నారు. యూరియా కొరకు రైతులు యాప్ ద్వారా నమోదుకు రైతు వేడుకల్లో అవగహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఎరువుల నాణ్యత నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని, నకిలీ విత్తనాలు, ఎరువులపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. వ్యవసాయ రంగం జిల్లా ఆర్థికాభివృద్ధికి కీలకమని, అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి బాబు రావు, సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ పాల్, రమేష్, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ జిల్లా జైలులో ఉన్న బాల్క సుమన్ ను పరామర్శించిన ఎమ్మెల్యేలు హరీష్ రావు కోవ లక్ష్మి





**విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** ఆదిలాబాద్ జిల్లా జైలులో రిమాండ్‌లో ఉన్న చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ గురువారం రోజు మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు మరియు ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి ములాఖత్ ద్వారా పరామర్శించారు

**ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ**

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయడం ప్రభుత్వ కక్ష సాధింపు చర్యేనని మండిపడ్డారు ఎన్ని ఇబ్బందులు పెట్టినా బాల్క సుమన్ పార్టీ పూర్తి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు

**ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ**

ప్రజా సమస్యలపై గొంతు ఎత్తుతున్న విపక్ష నేతలను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఎన్ని కుట్రలు చేసినా గులాబీ సైన్యం వెనక్కి తగ్గదని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మాజీ ఎమ్మెల్యేలు జోగు రామన్న దుర్గం చిన్నయ్య జీవన్ రెడ్డి దివాకర్ రావు మరియు భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు జైలు పరిసర ప్రాంతాలు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో హోరెత్తాయి

# ప్రభుత్వ ఆరోగ్య పథకాలలో గ్రామీణ వైద్యులకు అవకాశం కల్పించాలి

ప్రభుత్వం ఆర్ఎంపీలకు శిక్షణ ఇచ్చి,గుర్తింపునివ్వాలి

హాజరైన మహిళా గ్రామీణ వైద్యులు

గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా

అధ్యక్షులు పిట్టల





**విజేత ఖమ్మం :** నిత్యం గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు అందుబాటులో ఉండి ప్రాథమిక వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులకు ప్రభుత్వ ఆరోగ్య సేవా కార్యక్రమాలలో అవకాశం కల్పించాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు ప్రభుత్వానికి సూచించారు. గురువారం ఖమ్మం పట్టణంలోని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో మహిళ గ్రామీణ వైద్యులకు ప్రత్యేక సమావేశం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు గ్రామీణ వైద్యులకు గుర్తింపునిస్తామని మ్యానుఫ్యాస్టోలో పెట్టి ఇప్పటికే మూడో సంవత్సరం నడుస్తోందని ఆర్ఎంపీలకు గుర్తింపు నిచ్చే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. అలాగే ఆర్ఎంపీ,పి.ఎం.పిలకు ప్రభుత్వ వైద్య పథకాలలో భాగస్వామ్యం కల్పిస్తే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయన్నారు. పారామెడికల్ బోర్డు ద్వారా శిక్షణ ఇవ్వడంతో పాటు బడ్జెట్లో నిధులు కేటాయించి సర్టిఫికెట్లు అందజేయాలని డిమాండ్ చేశారు. ఆర్ఎంపీల శిక్షణ విషయంలో ప్రభుత్వం చొరవ చూపి వారికి పూర్తిస్థాయి బడ్జెట్ కేటాయించి శిక్షణ పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతారపు వెంకటాచారి మాట్లాడుతూ ఆర్ఎంపీలు ప్రాథమిక వైద్యం మాత్రమే చేయాలని ఎలాంటి సీరియస్ కేసులకు వైద్యం చేయరాదని సూచించారు. ఏదైనా సీరియస్ కేసు వస్తే వెంటనే సంబంధిత క్వాలిఫైడ్ డాక్టర్ దగ్గరకు తరలించి రోగిని కాపాడే ప్రయత్నం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతారపు వెంకటాచారి,ఉపాధ్యక్షులు నారపోగు సుదర్శన్, శ్రీనివాసాచారి, మధుప్రియ, జయమ్మ,శ్రీదేవి బేగం,ఉష, సుశీల,కల్పన, మణి తదితరులు పాల్గొన్నారు.

# బౌరంపేటలో శంబిపూర్ లో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు





**అక్షర విజేత, దుండిగల్ :-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని బౌరంపేట ఇందిరమ్మ కాలనీ మరియు శంబిపూర్ గ్రామాలలో మహారాష్ట్ర గొప్ప యోధుడు, మరాఠా సామ్రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దుండిగల్ సర్కిల్ బీజేపీ అధ్యక్షుడు పీసరి కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శంబిపూర్ గ్రామంలో అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. బీజేపీ నాయకులు క్యాసారం శ్రీనివాస్ యాదవ్, పీసరి కృష్ణారెడ్డి తదితరులు శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, శివాజీ మహారాజ్ చిన్ననాటి గురువు ఆయన తల్లి జైజబాయి అని, ఆమె ఇచ్చిన సంస్కారం, ధైర్యం, దేశభక్తి శివాజీని మహోన్నత నాయకుడిగా తీర్చిదిద్దాయని పేర్కొన్నారు. ఆ కాలంలో ఆరంగజీబ్ పాలనలో ఎదురైన సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొని, గెరిల్లా యుద్ధ తంత్రాలతో హైందవీ సామ్రాజ్యాన్ని స్థాపించిన మహానేత శివాజీ అని కొనియాడారు. ప్రతి యువకుడు శివాజీ మహారాజ్‌ను స్ఫూర్తిగా తీసుకుని సమాజ సేవలో ముందుండాలని, దేశభక్తి భావంతో జీవించాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమం దేశభక్తి నినాదాలతో ముగిసింది..ఈ కార్యక్రమంలో బౌరంపేట్ మాజీ ఎంపీటీసీ ఎస్. జంగారెడ్డి, బీజేపీ నాయకులు గోనె మల్లారెడ్డి, దమ్మగారి ప్రభాకర్ రెడ్డి, మురళి యాదవ్, ఆకుల యశ్వంత్, మేద్చులం అతిస్ బాబు,తలారి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# సీసీఐ ద్వార పత్తి కొనుగోలు చేసే రోజులను మార్చ్ 20 తేదీ వరకు పెంచాలి అంటూ రెబ్బెన తహసీల్దార్ సూర్యప్రకాష్ కు వినతిపత్రం అందజేసిన రైతులు,నాయకులు...



**విజేత ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో చీఫ్ :**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలంలోని సీసీఐ ద్వార పత్తి కొనుగోలు చేసే రోజులను మార్చి 20 తేదీ వరకు పెంచాలి అంటూ రెబ్బెన తహసీల్దార్ సూర్యప్రకాష్ కు మండల రైతులు వినతిపత్రం అందజేశారు. మాజీ జడ్పీటీసీ సభ్యులు దుర్గం సోమయ్య మాట్లాడుతూ ఈ నెల 20 తేదీ వరకు సిసిఐ కేంద్రాల పత్తి కొనుగోలు సమయం పూర్తీ అవుతుంది దీనిని మార్చి 20 తేదీ వరకు పొడిగించాలని కోరారు. రెబ్బెన మండలంలో 90 % రైతులు పత్తి పండిస్తారు.కావున సమయం పొడగించాలని రైతులు,నాయకులు కోరారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు దుర్గం సోమయ్య,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గం దేవాజీ, మాజీ సర్పంచ్లు పెద్దలు లెండుగురే గంటుమేర,చెన్న సోమశేఖర్,గంగాపూర్ ఆలయ కమిటీ చైర్మన్ లెండుగురే జయరాం,మొర్లే తులసిరామ్, వార్డు సభ్యులు వడై కాంతరావు,కాంగ్రెస్ యువ నేత సోనాలే సంతోష్ బాబు,రత్నం ఆనంద్ రావు,రైతులు లెండుగురే దేవయ్య,లెండుగురే ఆనంద్ రావు,లెండుగురే ధర్మయ్య పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే సాయన్న గారి 3వ వర్ధంతి కార్యక్రమం



**విజేత, హైదరాబాద్ బ్యూరో :** రసూల్‌పురా వార్డు--2లోని సిల్వర్ కంపౌండ్ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల వద్ద మాజీ ఎమ్మెల్యే సాయన్న 3వ వర్ధంతి కార్యక్రమం బోయినపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టి.ఎన్ శ్రీనివాస్ నిర్వహించారు. సాయన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానికులకు పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కుమార్ ముదిరాజ్, మాజీ మార్కెట్ డైరెక్టర్ దేవల్లపల్లి శ్రీనివాస్, జీఎస్ ధన్‌రాజ్, పొన్నాల బాబు, నర్సింహ, షామ్‌రెడ్డి, కుమార్ గౌడ్, రాజేష్, మహేష్, నర్సింహ, వాహబ్, చంద్రకాంత్ భాయ్, యూసుఫ్, స్వామి, షామ్ నయీ తదితరులు మరియు బస్తీ సభ్యులు పాల్గొన్నారు.

# రెబ్బెనలో ఓటరు అనుసంధానం ప్రక్రియ కొనసాగింపు



**విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమరంభీం జిల్లా ఆసిఫాబాద్లోని రెబ్బెన మండలంలో ఓటరు అనుసంధానం ఎలక్టోరల్ మ్యాపింగ్ ప్రక్రియ కొనసాగుతోంది గత నెల నుంచి బూత్ లెవల్ అధికారులు బీఎల్ ఓలు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నప్పటికీ కొన్ని ప్రాంతాల్లో వివరాల సేకరణ ఇంకా పూర్తి కాలేదు. తమ కుటుంబ సభ్యులు వేరే ప్రాంతాల్లో నివసిస్తూ ఓటరు గుర్తింపు కార్డు కలిగి ఉంటే వారి వివరాలను సంబంధిత బీఎల్ఎలకు అందించాలని ఓటర్లకు సూచించారు అవసరమైతే తల్లిదండ్రుల ఓటరు కార్డు ప్రతులను కూడా సమర్పగించాలని కోరారు ఈ ప్రక్రియలో ప్రజాప్రతినిధులు ఓటర్లు సహకరించాలని తహసీల్దార్ గురువారం విజ్ఞప్తి చేశారు

# కోటగుళ్లలో డాక్టర్ నవీన్ కుమార్ దంపతుల పూజలు





**విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో గురువారం జగిత్యాల జిల్లా మెడికల్ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ సుమతి దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం గోశాల గోమాతలకు పండ్లను అందజేసి గోశాలలో పనిచేస్తున్న గణేష్ కు రూ.24 వేల వేతనాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ దంపతులను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

# ఆర్టీసీ డ్రైవర్ శ్రీశైలంపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



**విజేత, ఇబ్రహీంపట్నం :-** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం డిపో సంబంధించిన ఆర్టీసీ డ్రైవర్ శ్రీశైలంపై బుధవారం సాయంత్రం జరిగిన దాడిని డిపో కార్మికులు ఖండించారు. బుధవారం సాయంత్రం మాల్ నుంచి ప్రయాణికులతో బస్ స్టేషన్ లోకి వస్తున్న సందర్భంలో రోడ్డు పక్కన ద్విచక్ర వాహనాలపై వెళ్తున్న ఇద్దరు యువకులు తాగిన మైకంలో కావాలని వచ్చి రాళ్లు, కర్రలతో దాడి చేసి తీవ్రంగా శ్రీశైలంను తీవ్రంగా గాయపరిచారు. ఈ విషయంపై వెంటనే డిపో మేనేజర్, యాజమాన్యం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. దాడికి పాల్పడిన యువకులపై కట్టారు కఠిన చర్యలు తీసుకోవాలని యాజమాన్యం చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం, ఆర్టీసీ ఎండి స్పందించి భవిష్యత్తులో ఆర్టీసీ కార్మికులపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా చెప్పారు.

## ఆసిఫాబాద్ లో శివాజీ విగ్రహావిష్కరణ ఆత్రం సుగుణ కొనియాడారు



**విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమరంభీం జిల్లా ఆసిఫాబాద్ మండలం బెల్గం గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శివాజీ విగ్రహాన్ని డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ ఆవిష్కరించారు అనంతరం జరిగిన సమావేశంలో ఆత్రం సుగుణ మాట్లాడుతూ శివాజీ మహారాజ్ దేశభక్తి ధైర్యసాహసాలకు ప్రతీక అని ఆయన చూపిన మార్గం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని సమాజ అభ్యున్నతి స్వాభిమానం కోసం శివాజీ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు యువత పాల్గొన్నారు

## ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ



**విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల కేంద్రంలోని శివాజీ చౌక్ వద్ద ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గ్రామ పెద్దలు, యువకులు, యూత్ సభ్యులు కలిసి శివాజీ మహారాజ్ దేశభక్తి, పరాక్రమం, ప్రజాహితం కోసం చేసిన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో యువత దేశభక్తి నినాదాలతో శివాజీ చౌక్ పరిసరాలను మార్మోగించారు. గ్రామాభివృద్ధి, యువతలో ధైర్యసాహసాలు, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవడంలో శివాజీ మహారాజ్ ఆదర్శంగా నిలుస్తారని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. అనంతరం మిఠాయిల పంపిణీ చేసి, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో గ్రామ పెద్దలు, యువజన సంఘాల సభ్యులు, మహిళలు మరియు గ్రామ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శ్రీవన దుర్గ దేవి దేవాలయ వార్షికోత్సవ గోడ పత్రిక ఆవిష్కరణ



**విజేత, ఇబ్రహీంపట్నం:-** రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి సంగీత, పరిపాలన అధికారి, సునీల్ నాతని లు కలిసి శ్రీవన దుర్గ దేవి అమ్మవారి దేవాలయ 3వ వార్షికోత్సవ గోడ పత్రిక గురువారం కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరణ చేశారు. ఈ వార్షికోత్సవానికి జిల్లా కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి, జిల్లా పరిపాలన అధికారిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కోశాధికారి, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## సృజనాత్మకతను పెంపొందించేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదం

కలెక్టర్ ఇలా త్రిపాఠి





**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికితీస్తూ, వారిలో స ృ జ నా త్మ క త న ం పెంపొందించేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. జిల్లా కేంద్రంలోని నవ్యభారతి గ్లోబల్ స్కూల్ లో యంగ్ ఇన్నోవేటర్స్ ఇన్ యాక్షన్ పేరుతో గురువారం "ఆవిష్కార్" కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి ముఖ్య అతిథిగా విచ్చేసి, విద్యార్థిని విద్యార్థులు రూపొందించిన వైజ్ఞానిక ప్రదర్శనల నమూనాలను ఎంతో ఆసక్తితో తిలకించారు. లాభదాయకమైన కూరగాయల పంటల సాగు, సోలార్ వినియోగం, పర్యావరణ పరిరక్షణకు ఉపకరించే సాధనాలు, కాలుష్య నియంత్రణ, ట్రాఫిక్ నిబంధనలు, ఆరోగ్యకరమైన ఆహారం, సన్ డయల్, అంతరిక్ష పరిశోధన నమూనాలు తదితర అంశాలపై సరికొత్త ఆలోచనలతో సృజనాత్మకతను జోడిస్తూ ప్రదర్శనలు రూపొందించిన విద్యార్థిని, విద్యార్థులను అభినందించారు. ఒక్కో ఎగ్జిబిట్ ను సందర్శిస్తూ, వాటి వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేవలం తరగతి గది, పుస్తకాలకే పరిమితం కాకుండా అనేక అంశాలలో విద్యార్థులు సైన్స్ ఫేర్ లో పాల్గొని తమ ప్రతిభను చాటడం ఎంతో గొప్ప విషయమని, ఈ దిశగా విద్యార్థులను పాఠశాల యాజమాన్యం ప్రోత్సహించడం అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో విద్యార్థులు మరిన్ని కొత్తకొత్త ప్రయోగాలు చేసేలా తోడ్పాటును అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సంతోష్, శ్రీదేవి, ప్రిన్సిపాల్ ఆంథోని, లత, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు







### కేక్ కట్ చేసిన మద్దినేని స్వర్ణకుమారి, తుంబూరు దయాకర్ రెడ్డి, తుమ్మల యుగేందర్ తదితరులు

### వందమంది ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాల పంపిణీ

**విజేత ఖమ్మం :** పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి జన్మదినోత్సవ వేడుకలను గురువారం ఖమ్మంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ ఏర్పాటు చేసిన భారీ కేక్ ను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి, మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తుమ్మల యుగేందర్, ఎదులాపురం మున్సిపల్ చైర్పర్సన్ పీ. అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ తదితరులు కట్ చేశారు.

**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ**

మాటల్లో నిబద్ధత, చేతల్లో పారదర్శకత కలిగిన గొప్ప నాయకుడు రఘురాం రెడ్డి అని అన్నారు. ఎంపీ పదవిని ఒక బాధ్యతగా భావించి తన సమర్థ నాయకత్వంతో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో చెరగని ముద్ర వేసుకుంటున్నారని తెలిపారు. ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వివిధ అడ్డాలకు చెందిన 100 మంది ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, మాజీ మార్కెట్ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్, మాజీ డిసిసి అధ్యక్షులు పువాళ్ల దుర్గాప్రసాద్, కాంగ్రెస్ నగర అధ్యక్షులు దీపక్ చౌదరి, ప్రముఖ న్యాయవాది స్వామి రమేష్ కుమార్, టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ఇమామ్ భాయ్, రంజిత్ నాయక్, స్ఫూర్తి ఓం రాధాకృష్ణ, ఓబిసి సెల్ వైస్ చైర్ పర్సన్ హారికా నాయుడు, నాయకులు లింగాల రవికుమార్, వడ్డేబోయిన నరసింహారావు, చల్లా రామకృష్ణారెడ్డి, శ్రీకళా రెడ్డి, మొగిలిచర్ల సైదులు, చింతమల్ల గురుమూర్తి, కరాటే వేణు, విప్లవ్ కుమార్, పలువురు కార్పొరేటర్లు, సర్పంచ్ లు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆశ్రమాల్లో వంతులవారి తంతు... నిబంధనలకు తూట్లు..!



### గిరిజన సంక్షేమ వసతి గృహాల వార్డెన్ల నియామకాలపై వెల్లువెత్తుతున్న విమర్శలు

### పైరవీలతో పెద్ద ఎత్తున పైసలు చేతులు మారాయంటూ ఆరోపణలు

అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రతినిధి - సురకత్తి లక్ష్మణ్ బాబు

**(శుభోదయం న్యూస్):** అల్లూరి జిల్లాలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలల వసతి గృహాల నిర్వహణకు సంబంధించి సంక్షేమ అధికారి(వార్డెన్) పోస్టుల నియామకాల్లో నిబంధనలు ఉల్లంఘించారని విమర్శలు వినిపిస్తున్నాయి. కాసుల కురిపించే ఈ పోస్టులకు డిమాండ్ ఉండడంతో ఇదే అదునుగా పైరవీలతో పెద్ద ఎత్తున పైసలు చేతులు మారాయని ఆరోపణలు వస్తున్నాయి. ఇందుకు సంబంధించి ఆదివాసి జేఏసీ, పలు గిరిజన సంఘాలు ఫిర్యాదులతో జిల్లాలో ఈ నియామకాల అంశం చర్చనియంశంగా మారింది. ఉమ్మడి అల్లూరి, పోలవరం జిల్లాలో 210 గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాలలు ఉన్నాయి. వీటి పరిధిలో 60 వేల మంది వరకు గిరిజన బాలబాలికలు విద్యను అభ్యసిస్తున్నారు. వీరంతా ఆదివాసి గిరిజన బాలబాలికల కావడంతో వారికి ఆయా పాస్ పాఠశాలల్లో వసతిగృహాలను ఏర్పాటు చేసి వసతి కల్పిస్తున్నారు. ఈ వసతి గృహాల నిర్వహణ కు సంబంధించి ప్రత్యేకంగా గిరిజన సంక్షేమ శాఖ వార్డెన్ల నియామకం చేపడుతుంది. అయితే పూర్తిస్థాయి వార్డెన్లు లేని పాఠశాలల్లో ఏడాదికి ఒకరు బాధ్యతలు నిర్వహించేలా అక్కడ అర్హులైన ఉపాధ్యాయులకు వీటి నిర్వహణ బాధ్యతలను అప్పగిస్తారు. ఇలా ప్రతి ఏడాదికి ఒకరికి వంతుల వారి తంతులా వ్యవహారం నడుస్తోంది. పాడేరు ఐటిడిఏ పిఓ గా గోపాలకృష్ణ పనిచేసిన సమయంలో మూడు నెలలకు ఒకరిని నియమించారు. వారిలో కొందరు నిర్వహణలో నిర్లక్ష్యం చేయడంతో ఇబ్బందులు ఎదురయ్యాయి. ఆ పీఓ బదిలీ అయిన తర్వాత మళ్ళీ ఏడాదికి ఒకరుగా వంతులవారి తంతు ని కొనసాగిస్తున్నారు. ఈ ఏడాది కూడా గిరిజన సంక్షేమ శాఖ ఆదేశాలతో ఈనెల 12 న పాడేరు, అరకు డివిజన్ల పరిధిలోని 50 పాఠశాలలకు కొత్త వార్డెన్ల నియామకం చేపట్టారు. ఈ నియామకాలు పూర్తి నిబంధనలకు విరుద్ధంగా జరిగాయని ఆదివాసి జేఏసీ జిల్లా చైర్మన్ రామారావుదొర ఆరోపించారు. ఏ మాత్రం అనుభవం లేని వారిని, గిరిజనేతరులను, బాలికల వసతి గృహాలకు యువకులను నియమించారని ఆరోపిస్తూ ఆయన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కు ఫిర్యాదు చేశారు. పలు గిరిజన సంఘాల నాయకులు సైతం ఈ నియామకాలు సరిగ్గా లేవని ఆరోపిస్తున్నాయి. కొందరు పైరవీలు చేసుకుని పోస్టులు సంపాదిస్తే మరికొందరు కాసులు ఏరగా చూపి దక్కించుకున్నారని చెబుతున్నారు. ఈ నియామకాలను రద్దు చెయ్యాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే ఇదే విషయం పై గిరిజన సంక్షేమ శాఖ పాడేరు ఉప సంచాలకురాలు పరిమళ ను వివరణ కోరగా నిబంధనలకు అనుగుణంగానే నియామకాలు చేపట్టినట్లు తెలిపారు.

## రాష్ట్రస్థాయి క్రీడల్లో నిజామాబాద్ జిల్లా "భవిత" విద్యార్థుల ప్రతిభ

చిన్నారులను అభినందించిన కలెక్టర్



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఇటీవల హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర స్థాయి ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల క్రీడా పోటీల్లో నిజామాబాద్ జిల్లాలోని భవిత కేంద్రాలకు చెందిన చిన్నారులు ప్రతిభ చాటారు. గురువారం వారు కలెక్టరేట్ లో జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠిని ఆమె ఛాంబర్ లో కలిసి, రాష్ట్ర స్థాయి పోటీలలో సాధించిన మెడల్స్, బహుమతులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చిన్నారులను పేరుపేరున అభినందిస్తూ, వారితో ఫోటో సెషన్ లో పాల్గొన్నారు. భవిత కేంద్రాల విద్యార్థులను రాష్ట్ర స్థాయి పోటీలకు తీర్చిదిద్దిన ఐ.ఆర్.పీలు, ఇతర అధికారులను కూడా అభినందించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల కోసం ఉద్దేశించిన భవిత కేంద్రాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. సాధారణ విద్యార్థులకు సమానంగా భవిత కేంద్రాలలో ప్రతి విద్యార్థికి సమాన అవకాశాలు, ప్రోత్సాహం అందించబడతాయని అన్నారు. విద్యార్థులను అభినందించిన వారిలో డీఈఓ అశోక్ తదితరులు ఉన్నారు.

## సీఎం కప్ వాలీబాల్లో రాష్ట్ర స్థాయికి నిర్మల హృదయ విద్యార్థిని ఎంపిక




**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన సీఎం కప్ టోర్నమెంట్ లో అండర్ 18 వాలీబాల్ విభాగంలో నిజామాబాద్ అర్బన్ నుండి నిర్మల హృదయ పాఠశాల విద్యార్థిని సత్యవేద ఎంపికైంది. వీరు హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియంలో ఈ నెల 19 నుంచి 22 వరకు జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారు. ఈ సందర్భంగా విద్యార్థిని సత్యదేవకు పాఠశాలప్రధాన ఉపాధ్యాయురాలు సిస్టర్ సరిత, కరస్పాండెంట్ సిస్టర్ నిర్మల అభినందనలు తెలిపారు. అనంతరం పాఠశాల పీఈటీ, కోచ్ లను సిస్టర్ లు అభినందించారు.

## శివాలయంలో ప్రత్యేక అభిషేకం -- ఆడే గజేందర్.





**విజేత, బోథ్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలోని లింగాట్ల గ్రామ పంచాయతీ పరిధిలో గోండుగూడ గ్రామ శివాలయంలో నిర్వహించిన ప్రత్యేక అభిషేక కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ పాల్గొన్నారు. గ్రామస్తులతో కలిసి స్వామివారికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుభిక్షం కలగాలని ప్రార్థించారు. అనంతరం గ్రామ అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో లింగాట్ల సర్పంచ్ మల్లేష్ పటేల్, తిత్రే నారాయణ్ సింగ్, ప్రేమ్ సింగ్, కమల్ సింగ్, ఆత్రం నాగేష్, సాబ్లే కైలాష్ తదితర నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజ్యా తాండాలో మల్లారెడ్డి హాస్పిటల్ ఉచిత హెల్త్ క్యాంప్



**విజేత,పాపన్నపేట :** పాపన్నపేట మండలం రాజ్యాతాండలో గ్రామ పంచాయతి పరిధి లో హైదరాబాద్ మల్లారెడ్డి హాస్పిటల్ వైద్య బృందం గురువారం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. షుగర్, బిపీ, సాధారణ వైద్య చికిత్సలు చేసి రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో 186 మందికి చికిత్స లు చేశారు. ఈ శిబిరంలో గ్రామ సర్పంచ్ గణేష్ నాయక్, ఉపసర్పంచ్ ధర్మ, వార్డు సభ్యులు ఆర్ శంకర్, శారద,సక్రి,జీవన్,సికిందర్, జీరి, సావిత్రి, గ్రామ పంచాయతీ కార్యదర్శి దుర్గాభవాని మల్లారెడ్డి హాస్పిటల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మాసాయిపేట మండల నూతన విద్యాధికారిగా ఆర్ మధుసూదన్ రావు ఇన్చార్జి బాధ్యతలు స్వీకరణ



**విజేత, మాసాయిపేట్ :** మెదక్ జిల్లా మాసాయిపేట మండల నూతన విద్యాధి కారిగా ఆర్ మధుసూదన్ రావు నేడు ఇంచార్జ్జి బాధ్యతలు స్వీకరించారు. ఈ నూతన ఎంఈఓ మాట్లాడుతూ మండలంలో విద్యాభివృద్ధి కోసం కృషి చేస్తానని మాసాయిపేట మండలం జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో ఉంచేందుకు కృషి చేస్తానని తెలిపారు. సందర్భంగా కార్యక్రమానికి మాసాయిపేట సర్పంచ్ వీరన్న గారి కృష్ణారెడ్డి మండల అభివృద్ధి అధికారి విఘ్నేశ్వర్ , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, ప్రాథమిక పాఠశాల సిబ్బంది హాజరై మధుసూదన్ రావు కి అభినందనలు తెలియ చేశారు.

## స్కూల్ విద్యార్థులకు షూస్ డొనేట్ చేసిన తోట అర్చన

విద్యార్థినికి తానే స్వయంగా షూ తొడిగించి లేస్ కట్టిన ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు





**విజేత నిజాంసాగర్ :** కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలం కౌలాస్ గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో నిర్వహించిన విద్యార్థులకు షూస్ పంపిణీ కార్యక్రమంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సతీమణి తోట అర్చన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి, పేద విద్యార్థులకు అవసరమైన షూస్‌ను పంపిణీ చేశారు ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు తానే స్వయంగా విద్యార్థినికి షూ తొడిగించి లేస్ కట్టి అందరి హృదయాలను గెలుచుకొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తే దేశ భవిష్యత్తు అని, చిన్నపిల్లల అవసరాలను గుర్తించి వారికి సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు ప్రభుత్వం విద్యతో పాటు పిల్లల మౌలిక అవసరాలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని తెలిపారు.. పిల్లల ముఖాల్లో చిరునవ్వులు చూసి స్థానికులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు ఇలాంటి సేవా కార్యక్రమాలు మున్ముందు కూడా కొనసాగిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు

# లక్ష్య సాధనకు అంకిత భావంతో కృషి చేయాలి





కలెక్టర్ ఇలా త్రిపాఠి

**విజేత, నిజామాబాద్ ప్రతినిధి** : తమకు ఇష్టమైన రంగంలో లక్ష్యాన్ని నిర్దేశించుకుని అంకిత భావంతో కృషి చేస్తే తప్పక విజయం సాధించవచ్చని కలెక్టర్ ఇలా త్రిపాఠి విద్యార్థినులను ఉద్బోధించారు. విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని, చక్కగా చదువుకుని ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. గురువారం ఆర్మూర్ మండలం మునిపల్లిలో గల మహాత్మ జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్/డిగ్రీ కళాశాల వార్షికోత్సవానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. జ్యోతి ప్రజ్వలన చేసి వార్షికోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పరీక్షలు సమీపించిన దృష్ట్యా కష్టపడి చదవాలని సూచించారు. తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకూడదని, ఎన్ని అడ్డంకులు, అవరోధాలు ఎదురైనా ఆత్మవిశ్వాసంతో ధైర్యంగా ముందుకు సాగాలని అన్నారు. ప్రతిభను ఎప్పటికప్పుడు మెరుగుపర్చుకుంటే ఉన్నత అవకాశాలు తలుపు తడతాయని అన్నారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించడం జరుగుతోందని, ప్రైవేట్, కార్పొరేట్ విద్యార్థులతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పోటీ పడుతున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కళాశాలను వీడిన కూడా తోటి విద్యార్థులను, గురువులను ఎన్నటికీ మర్చిపోకూడదని అన్నారు. క్రమశిక్షణ, నైతిక విలువలు పాటిస్తూ ఉన్నత స్థాయిలో రాణించడం ద్వారా అందరికీ స్ఫూర్తిగా నిలవాలని మార్గనిర్దేశం చేశారు. ఇంటర్మీడియట్ అనంతరం ఉన్నత విద్య కోసం మంచి ఆలోచనలతో కోర్సులను ఎంపిక చేసుకోవాలని, లక్ష్యాన్ని ఎంచుకుని ఆ దిశగా ముందుకు సాగాలని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ మార్కులు సాధించిన వారికి, వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు కలెక్టర్ బహుమతులు ప్రదానం చేశారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని బాలికలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆర్.సీ.ఓ సత్యనాథ్ రెడ్డి, తహసీల్దార్ కిరణ్మయి, కళాశాల ప్రిన్సిపల్ అనూష, అర్చన, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# సైబీరియా అతిథుల సంరక్షణ మనందరి బాధ్యత



జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, ఐ ఎఫ్ ఎస్.





**విజేత ఖమ్మం** : సైబీరియా నుండి వేల మైళ్ల దూరం ప్రయాణించి చింతపల్లి గ్రామానికి వలస వచ్చిన అరుదైన పెయింటెడ్ స్టార్క్ (ఎర్రకాళ్ల కొంగల) సంరక్షణపై అటవీ శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. ఈ మేరకు జిల్లా అటవీ అధికారి (డి ఎఫ్ ఓ ) సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, , ఎఫ్‌డీఓ కృష్ణ ప్రసాద్ మరియు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాసరావులతో కలిసి చింతపల్లి గ్రామంలో క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు.

**క్షేత్రస్థాయి పరిశీలన:**

అధికారులు బైనాక్యులర్ల సహాయంతో పక్షుల ఆవాసాలను, గూళ్లు కట్టుకున్న తీరును మరియు ఆహార లభ్యతను నిశితంగా పరిశీలించారు. పక్షులు సురక్షితమైన వాతావరణంలో ఉన్నందుకు వారు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు గ్రామస్తులతో కలిసి పక్షుల వలస చరిత్ర, ప్రకృతి సమతుల్యతలో వాటి పాత్రపై చర్చించారు.

**గ్రామస్తులకు ముఖ్య సూచనలు:**

ఈ సందర్భంగా డీఎఫ్ఓ మాట్లాడుతూ, పక్షుల రక్షణకు సంబంధించి గ్రామస్తులు ఈ క్రింది నియమాలను పాటించాలని కోరారు:చెట్లనరికివేతనిషేధం,పక్షులు నివసించే చెట్లను నరకడం లేదా కొమ్మలు విరగ్గొట్టడం చట్టరీత్యా నేరం. శబ్ద కాలుష్యం వద్దు: పక్షులను భయపెట్టేలా రాళ్లు వేయడం, పెద్దగా అరవడం లేదా బాణసంచా కాల్చడం చేయకూడదు.దూరం పాటించండి, గూళ్ల వద్ద సెల్ఫీలు దిగడం, పక్షులకు అతి సమీపంలోకి వెళ్లడం వంటివి చేయకూడదు. గాయపడిన పక్షులు లేదా నేల రాలిన గుడ్లు కనిపిస్తే వెంటనే అటవీ అధికారులకు తెలియజేయండి. చెరువు అభివృద్ధి మరియు భవిష్యత్ ప్రణాళిక---చింతపల్లి చెరువు అభివృద్ధికి అటవీ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని డీఎఫ్ఓ తెలిపారు. ముఖ్యంగా చెరువు సమీపంలో ఉన్న సీఏ (సి ఏ ) ల్యాండ్‌ను రాబోయే రోజుల్లో ఈ కొంగలకు మరింత అనువైన సహజ ఆవాస ప్రాంతంగా (నేచరల్ హాబిటేట్ ) మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గ్రామస్తులు పాటించవలసిన జాగ్రత్తలు:కోతుల సమస్యను తగ్గించడంలో ప్రజల భాగస్వామ్యం కూడా కీలకమైనది: ఆహారం వేయకండి- రోడ్లపై లేదా ఇంటి ముందు కోతులకు ఆహారం వేయడం వల్ల అవి మనుషులపై ఆధారపడటం అలవాటు చేసుకుంటాయి. ఇది వాటిని మరింత దూకుడుగా మారుస్తుంది. తిని పారేసిన ఆహార పదార్థాలను రోడ్లపై వేయకుండా, మూత ఉన్న డబ్బాల్లో ఉంచాలి. కోతులు రాకుండా గ్రిల్స్ వంటివి ఏర్పాటు చేసుకోవడం. ఈ సందర్భంగా డి ఎఫ్ ఓ మాట్లాడుతూ, పక్షుల ఆవాసాలకు ఎలాంటి ఆటంకం కలిగించకుండా గ్రామస్తులు సహకరించాలని కోరారు. అలాగే, స్థానిక సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ కోరిన విధంగా గ్రామంలోని కోతుల సమస్య పరిష్కారానికి అటవీ శాఖ తరపున ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, తక్షణ చర్యలు తీసుకుంటామని డీఎఫ్ఓ హామీ ఇచ్చారు. "మన గ్రామాన్ని నమ్ముకుని వేల మైళ్ల దూరం నుండి వచ్చిన ఈ పెయింటెడ్ స్టార్క్ (ఎర్రకాళ్ల కొంగల) అతిథులను కంటికి రెప్పలా కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత."

# పాపన్నపేట ఉన్నత పాఠశాలలో ఇంటర్నల్ మార్కుల పరిశీలన



**విజేత,పాపన్నపేట** : పాపన్నపేట ఉన్నత పాఠశాలలో పదోతరగతి ఇంటర్నల్ మార్కులను టీం లీడర్ చీకోడ్- లింగాయ పల్లి పాఠశాల పిజిహెచ్ఎం విజయలక్ష్మి ఆధ్వర్యంలో పరిశీలించారు. పరిశీలనలో భాగంగా నాగసానిపల్లి, కొత్తపల్లి ఉన్నత పాఠశాలలను పరిశీలించినట్లు ఆమె వెల్లడించారు , ఈ టీంలో సభ్యులుగా తాళ్ల శ్రీనివాస్, గోపాల్, కుమార్ గౌడ్ తదితరులున్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన ఫాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ



**విజేత, చేవెళ్ల** : చేవెళ్ల నియోజకవర్గ ఫాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ (1862/2016 రిజిస్ట్రేషన్ )చేవెళ్ల నియోజకవర్గ కమిటీ అధ్యక్షులు టి.నర్సింలు ఆసాపు, కార్యదర్శి డి.రాజేందర్ లు గురువారం కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే కాలే యాదయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం చేవెళ్ల మండలం గొల్లపల్లి గ్రామంలో నూతన కమిటీ సభ్యులకు గొల్లపల్లి చర్చిలో పాత కమిటీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. పాత కమిటీ సభ్యులు నూతన కమిటీ సభ్యులు అందరూ కలిసి గౌరవంగా నూతన కమిటీని శాలువాలతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే యాదయ్యను మర్యాదపూర్వకంగా కలిసి సంఘానికి అన్నివిధాలా సహాయసహకారాలు అందించాలని, నియోజకవర్గ క్రైస్తవుల సమస్యల పరిష్కారానికి కృషి చెయ్యాలని కోరటం జరిగిందని, అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని కార్యదర్శి డి. రాజేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎం అనంతరావు జేమ్స్ ,సహాయ కార్యదర్శి జి.ప్రేమానందం కోశాధికారి వై మల్లేష్ ఇస్సాకు, సలహాదారులు,ఎన్ కృష్ణ పి. యాదయ్య, పి సంజీవ పి.అబ్రహం ఎమ్ ఎమ్ సామ్యూల్ ,ఎస్ లింగం, వి.దానియేలు,ఎస్ సంజీవరావు డి జయకర్, వై రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలు



**విజేత రేవల్లి వనపర్తి ప్రతినిధి ;** వనపర్తి జిల్లా రేవల్లి మండలంలోని పలు గ్రామాలలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలు జరిగాయి. తలుపునూరు గ్రామంలో శ్రీ వెంకటేశ్వర దేవాలయం నుండి వీర శివాజీ యూత్ ఆధ్వర్యంలో యువకులు, గ్రామస్తులు ర్యాలీ నిర్వహించారు. త్వరలోనే తలుపునూరు గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన చేస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. గ్రామంలోని యువకులు, గ్రామస్తులు ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన చొప్పదండి నూతన పాలకవర్గం



**విజేత చొప్పదండి** : చొప్పదండి మున్సిపాలిటీ లో నూతనంగా ఎన్నికైన పాలకవర్గం సభ్యులు గురువారం మున్సిపల్ కార్యాలయం లొ పదవి బాధ్యత లు స్వీకరించారు మున్సిపల్ కమీషనర్ మనోహర్ ఆధ్వర్యంలో చైర్ పర్సన్ గా ఒకటో వార్డు సభ్యురాలు వడ్లూరి సరిత వైస్ చైర్ పర్సన్ గా పెరుమాండ్లమానస నూతన కౌన్సిలర్లు పదవి బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు సన్మానంలో చైర్ పర్సన్ సరిత వైస్ చైర్మన్ మానస పాలకవర్గ సభ్యులు అధికారులతో పాటు మండల నియోజకవర్గ పాత్రికేయులను కూడా ఘనంగా సన్మానించారు

# చేవెళ్లలో ఇద్దరు మహిళలు అదృశ్యం

### పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు నమోదు



**విజేత చేవెళ్ల** : ఇద్దరు మహిళలు, ఇద్దరు చిన్నారులు అదృశ్యమైన ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. చేవెళ్ల మున్సిపల్ పట్టణానికి చెందిన ఆలంపల్లి కవిత భర్త ఆలంపల్లి సత్యనారాయణ (30) ఆలంపల్లి స్వాతి భర్త ఆలంపల్లి ప్రశాంత్ లు తన పిల్లలు నాని (6)కుట్టి (3)లతో ఈనెల 14న సాయంత్రం ఇంటిసభ్యులకు చెప్పకుండా పిల్లలను తీసుకుని వెళ్లిపోయారు. తిరిగి ఇంటికి రాకపోవటంతో కుటుంబసభ్యులు బంధువుల వద్ద ఆరాతీశారు. అయినా ఆచూకి లేకపోవటంతో ఈ నెల17న కనిపించడం లేదంటూ చేవెళ్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. కుటుంబసభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కవిత భర్త ఫిర్యాదు వివరాల ప్రకారం చేవెళ్ల పట్టణకేంద్రంలో పండ్లు, పూల వ్యాపారం నిర్వహిస్తున్న కవిత ఈ నెల 14వ తేదీ సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో తన భార్య కవిత, తన తమ్ముడు ప్రశాంత్ భార్య స్వాతి తన ఇద్దరు పిల్లలను తీసుకుని అదృశ్యమయ్యారని తెలిపారు. ఆ తర్వాత ఆమె మొబైల్ ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో పాటు, బంధువులు, స్నేహితులు, పరిచయస్తుల వద్ద అన్ని చోట్ల వెతికినా ఆచూకీ లభించలేదని కవిత భర్త సత్యనారాయణ పేర్కొన్నారు. సత్యనారాయణ ఫిర్యాదు మేరకు చిలకలగూడ పోలీసులు మహిళ మిస్సింగ్‌గా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# రామానుజవరం--కొత్త మల్లేపల్లి వంతెన పనులను పరిశీలించిన ఎమ్మెల్యే పాయం



**విజేత, పినపాక** : పినపాక నియోజకవర్గం మణుగూరు మండలంలోని రామానుజవరం నుండి కొత్త మల్లేపల్లి గ్రామానికి వెళ్లే మార్గమధ్యంలో వాగుపై సుమారు ?2 కోట్ల వ్యయంతో నిర్మాణంలో ఉన్న వంతెన పనులను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా వంతెన నిర్మాణ పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించిన ఆయన, పనులు నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నిర్మాణంలో ఎటువంటి లోపాలు లేకుండా, వంతెన బలంగా మరియు దీర్ఘకాలం నిలిచేలా నిర్మించాలని సూచించారు. వచ్చే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందుగానే పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల మధ్య రాకపోకలకు ఈ వంతెన కీలకమని పేర్కొంటూ, నిర్ణీత గడువులో పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు పనులను వేగవంతం చేసి గడువులోపు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, గుండగాని నాగేశ్వరావు, తమ్మిశెట్టి సాంబశివరావు, సాదిని సీతయ్య, కృష్ణరావు, కేతినేని రాజేష్, రాసాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్సి వెంటనే ప్రకటించాలి

### తపస్ జిల్లా కోశాధికారి మంగ నర్సింలు డిమాండ్



**విజేత,పాపన్నపేట** : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే పీఆర్సీ ప్రకటించాలని తపస్ జిల్లా కోశాధికారి మంగ నర్సింలు డిమాండ్ చేశారు, ఈ మేరకు ఆయన పాపన్నపేటలో విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే పిఆర్సి ఇస్తామని ప్రకటించారని, ఇప్పటికీ కనీస స్పందన లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, వీటితోపాటు ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన ఐదు డీఏలను సైతం విడుదల చేయాలని ఆయన కోరారు, ఈ విషయమై సీఎం తక్షణమే స్పందించి ప్రకటన చేయాలని ఆయన కోరారు చేశారు . సీఎం స్పందించకపోతే సంఘం పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు.

# ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదినం సందర్భంగా 1000 చీరల పంపిణీ





**విజేత, హైదరాబాద్ బ్యూరో:** అస్మత్‌పేట్ ఎస్సీ బస్తిలో కొత్తగా ఏర్పడిన 264వ డివిజన్‌లో మాధవరం కృష్ణారావు జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా కార్యక్రమం నిర్వహించారు. ఓల్డ్ బోయిన్పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు జరిపారు. అనంతరం బీద మహిళలు, వృద్ధులు, ఒంటరి మహిళలకు 1000కు పైగా చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఇర్ఫాన్ బాయ్, కార్యదర్శి హరినాథ్, కర్రె జంగయ్య, బుర్రి యాదగిరి, మట్టి శ్రీనివాస్, లలిత గౌడ్ తదితరులు పాల్గొన్నారు. డివిజన్ సీనియర్ మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

### మహమ్మద్ నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి



**విజేత నిజాంసాగర్** : కామారెడ్డి జిల్లా మహమ్మద్ నగర్ మండల్ గ్రామాల్లో తుంకిపల్లి కోన తండా విస్తీర్ణ పనులు వేగవంతం చేయాలని హైదరాబాద్ బోధన్ ప్రధాన రహదారి విస్తరణ పనుల్లో భాగంగా పట్టణాలు, గిరిజన తండాల్లో, గ్రామాల్లో త్రాగు నీటితోపాటు కనీస అవసరాల సమస్యలను తీర్చాలని నేషనల్ హైవే అథారిటీ అధికారులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి ఆదేశించారు మహమ్మద్ నగర్ మండలంలోని తుంకి పల్లి తండా, కొణతాండ, వద్ద రోడ్డు విస్తరణ పనులను అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో మండల సర్పంచులు కుమ్మరి రాములు, రమేష్ యాదవ్, గజ్జల జీవన్, మాజీ సర్పంచ్ సవాయి సింగ్ , ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సుమలత, నేషనల్ హైవే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మల యుగేందర్‌ను కలిసి హర్యాతండాఉపసర్పంచ్--బానోత్ శ్రీను---

### పేదల గృహాలు, డొంక రోడ్లపై కీలక చర్చ!



**విజేత ఖమ్మం** - రఘునాధపాలెం మండలం హర్యాతండా గ్రామ ఉపసర్పంచ్ బానోతు శ్రీను మూడో వార్డు నెంబర్ వాకుడోతు శివలాల్, తుమ్మల యుగేందర్ ని మర్యాదపూర్వకంగా కలిసి గ్రామంలోని నిరుపేద కుటుంబాలకు గృహాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో డొంక రహదారి నిర్మాణం, ప్రాథమిక సౌకర్యాల అభివృద్ధి మరియు ఇతర అవసరాలపై కూడా సవివరంగా చర్చించారు. సమస్యలను శ్రద్ధగా విన్న తుమ్మల యుగేందర్ , అర్హులైన ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధి దిశగా ప్రజాప్రతినిధులు చూపుతున్న చొరవ అభినందనీయం. నిరుపేదలకు సొంత ఇల్లు కల సాకారం కావాలని, గ్రామానికి మెరుగైన రహదారులు ఏర్పడి అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం.

# ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**విజేత దేవరకద్ర** : దేవరకద్ర నియోజకవర్గంలోని దేవరకద్ర, కౌకుంట్ల మండల కేంద్రంతో పాటు వివిధ అన్ని గ్రామాలలో గురువారం చత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. మరి కొన్ని గ్రామాలలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ప్రతి ఒక్కరు కూడా ఆయన అడుగుజాడలో నడవాలని ఆయా గ్రామాల నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ సర్పంచులుఆయా గ్రామాల నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నీటి పంపిణీలో ఇబ్బందులు లేకుండా చూస్తాం



**విజేత : చిగురుమామిడి :** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి గ్రామంలో వచ్చే వేసవికాలం దృష్ట్యా నీటి ఎద్దడి నివారణకు ముందస్తు ప్రణాళికలు రూపొందించడానికి గ్రామ సర్పంచ్ ఆకవరం భవాని శివప్రసాద్ ఆధ్వర్యంలో ఎంపీఓ ఎండి ఖాజా మొయినుద్దీన్ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ జ్ఞానేశ్వరి లు గ్రామంలో పర్యటించారు.ఇందులో భాగంగా ఎస్సీ కాలనీ బొల్లోనిపల్లి,రాజన్నపల్లి లో సందర్శించి ట్యాంకుల రిపేరులు,గేట్ వాల్స్ రిపేర్స్,నూతన పైపులైన్లు వేసి,చేతి పంపు మెటీరియల్స్ కొనుగోలు చేసి,నీటిని సరఫరా చేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ కాశ బోయిన విజయలక్ష్మి,వార్డు సభ్యులు,పెనుకుల శ్రీనివాస్,రాకం అంజమ్మ నాగెల్లి హరీష్,పోతరవేణి అనిల్,పోతర్ల శివాంజనేయులు,చెరుకు సమ్మయ్య,పంచాయతీ కార్యదర్శి కాల్వ రమేష్ పాల్గొన్నారు .

## సీసీఐ ద్వార పత్తి కొనుగోలు చేసే రోజులను మార్చ్ 20 తేదీ వరకు పెంచాలి అంటూ రెబ్బెన తహసీల్దార్ సూర్యప్రకాష్ కు వినతిపత్రం అందజేసిన రైతులు నాయకులు



**విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కుమురంభీమ్ జిల్లా రెబ్బెన సీసీఐ ద్వార పత్తి కొనుగోలు చేసే రోజులను మార్చి 20 తేదీ వరకు పెంచాలి అంటూ రెబ్బెన తహసీల్దార్ సూర్యప్రకాష్ కు మండల రైతులు వినతిపత్రం అందజేశారు మాజీ జడ్పీటీసీ సభ్యులు దుర్గం సోమయ్య మాట్లాడుతూ ఈ నెల 20 తేదీ వరకు సిసిఐ కేంద్రాల పత్తి కొనుగోలు సమయం పూర్తీ అవుతుంది దీనిని మార్చి 20 తేదీ వరకు పొడిగించాలని కోరారు రెబ్బెన మండలంలో 90 % రైతులు పత్తి పండిస్తారు కావున సమయం పొడగించాలని రైతులు నాయకులు కోరారు కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు దుర్గం సోమయ్య,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గం దేవాజీ మాజీ సర్పంచ్లు పెద్దలు లెండుగురే గంటుమేర చెన్న సోమశేఖర్ గంగాపూర్ ఆలయ కమిటీ చైర్మన్ లెండుగురే జయరాం మొర్లే తులసిరామ్ వార్డు సభ్యులు వడై కాంతరావు కాంగ్రెస్ యువ నేత సోనాలే సంతోష్ బాబు రత్నం ఆనంద్ రావు,రైతులు లెండుగురే దేవయ్య లెండుగురే ఆనంద్ రావు లెండుగురే ధర్మయ్య పాల్గొన్నారు

## మహేశ్వరంలో ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి

### బహుజన పాలకుడు చత్రపతి శివాజీ మహారాజ్ 396 వ జయంతి వాడవాడ జరుపుకుందాం



**విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండల కేంద్రంలో చత్రపతి శివాజీ మహారాజ్ 396 జయంతి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం సమన్వయకర్త ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణగంటి సుభాష్.గ్రామ శాఖ అధ్యక్షులు బంగారుగళ్ల లాజర్, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్. ఉప సర్పంచ్ జోరల రమేష్, గ్రామపంచాయతీ సభ్యులు టి. బేబి మక్కా జి. పోల్కం మహేందర్. ఆవుల కాడి శ్రీశైలం. స్వర్ణ గంటి సంజీవ. కడమోని ప్రభాకర్. ఒత్తుల శాలిని సన్నీ కుమార్. కాకి పరమేష్ ముదిరాజ్. దిద్దల శ్రీశైలం ముదిరాజ్. సున్నం స్వప్న కృష్ణ . మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి. శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్. పేయ్యాల దేవేందర్. ఒగ్గు శంకర్. ముదిరాజ్ మహా సభ తెలంగాణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కర్రోల్ల చంద్రయ్య ముదిరాజ్. మహేశ్వరం మండల్ మాజీ కో ఆప్షన్ నెంబర్ సయ్యద్ ఆదిల్ అలీ. మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా. మహేశ్వరం గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దానప్ప గారి ఆగమయ్య. మహేశ్వరం మాజీ సర్పంచ్ స్వర్ణ గంటి ఆనందం. మహేశ్వరం గ్రామ పెద్దలుటి.నాగేశ్వర్. బహుజన నాయకుడు కటికల శ్రీహరి ముదిరాజ్. పేయ్యల భూషణ్. పుట్ల,చందు.మోతే కృష్ణ. కాట్నం పర్వతాలు.కటికల శంకర్. పాండు నాయక్. పోల్కం మహేందర్. కాకి మల్లేష్ ముదిరాజ్. శశివర్ధన్ రెడ్డి. టి రవి. దేవేందర్ నాయక్. టి. నరేందర్. తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా జరుపుకున్నారు,



## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు





**విజేత తాండూరు :** బషీరాబాద్ మండల కేంద్రంలో గురువారం ఘనంగా396వ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రైల్వే స్టేషన్ వెనకాల స్టేషన్ హనుమాన్ మందిర్ నుండి ప్రధాన వీధులుగా గుండా అంబేద్కర్ చౌక్, పోస్ట్ ఆఫీస్, కృష్ణ మందిర్, మార్కెట్ నుండి హనుమాన్ మందిర్ వరకు చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటంతో భారీ ర్యాలీ నిర్వహించారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంలో వక్తలు యువకులు మాట్లాడుతూ హిందూ సామ్రాజ్యాన్ని విస్తరించిన మరాఠయోధుడు అతని అడుగుజాడలో మనం నడుచుకోవాలని సమాజంలో సమానత్వాన్ని మనుషులంతా సమానం అని దేశం పట్ల తనకున్న ప్రేమ ధీరత్వాన్ని దాటిన మహనీయుడు చత్రపతి శివాజీ మహారాజ్ యువత కూడా వారి అడుగుజాడల్లో నడవాలని వారన్నారు. శివాజీ జయంతి వేడుకల సందర్భంగా అయ్యప్ప దేవాలయం దగ్గర అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో దీపక్ టైలర్, సిద్దు మదినే, విష్ణు టైలర్ హరిదాస్ మహేష్ కుమార్ నరసింహులు రఘు, సాయిలు గౌడ్ అజయ్ ప్రసాద్, పవన్ టాకూర్, దత్తాత్రేయ హరిసేట్ అనూప్, సునీల్ ప్రసాద్, శేఖర్ సార్, రవి ప్రసాద్, నిరంజన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పాపన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం





**విజేత,పాపన్నపేట :** పాపన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థులు ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పలికారు. వీడ్కోలు సమావేశాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ నర్సింలు మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో విద్యార్థి దశలో ఉన్నప్పుడు తరగతులు మారే కొద్ది విడిపోవడం సహజం అన్నారు. కానీ బాధపడకుండా కష్టపడుతూ పై చదువులు చదివి ఉన్నత స్థాయిలో ఎదిగినప్పుడే మనము చదువుకున్న కళాశాలకు, జన్మనిచ్చిన తల్లిదండ్రులు- అధ్యాపకులకు నిజమైన ఆనందం అన్నారు. కార్యక్రమంలో విద్యార్థుల ఆటలు- పాటలు- నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు వ్యాయామానికి సమయం కేటాయించుకోవాలి

### సర్పంచ్ బోయిన్ రమేష్



**విజేత:చిగురుమామిడి :** విద్యార్థులు వ్యాయామం చేయడానికి సమయం కేటాయించుకోవాలని సర్పంచ్ బోయిన్ రమేష్ అన్నారు చిగురుమామిడి మండలం లోని ముదిమాణిక్యం గ్రామంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విద్యార్థుల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకుని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల లో ఏర్పాటు చేస్తున్న ఓపెన్ జిమ్ కు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు విద్యార్థులు అందరూ వ్యాయామం చేసి ఆయురారోగ్యాలతో ఉండి చదువుకొని ప్రజ్ఞవంతులు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సుమలత, మ్యాథ్స్ టీచర్ ముని ప్రసాద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి.కుతుబుద్దిన్,వార్డు సభ్యులు పచ్చిమట్ల శ్రీనివాస్,పోతరాజు మునీందర్,పచ్చిమట్ల జగన్,వేల్పుల శ్రీకాంత్, ఫీల్డ్ అసిస్టెంట్ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## కొడపాకలో ఘనంగా ధన్వంతరి జయంతి వేడుకలు





**విజేత,పాపన్నపేట :** పాపన్నపేట మండలం కోడుపాక గ్రామంలో శ్రీ ధన్వంతరి జయంతి ఉత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ధన్వంతరి పరివార్ నాయి బ్రాహ్మణులు భారీ ర్యాలీ నిర్వహించి జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు మంగలి హనుమంతు, ఉపాధ్యక్షుడు మంగలి ఆగమయ్య, మండల ఉపాధ్యక్షుడు మంగలి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మంగలి శ్రవణ్ కుమార్, సభ్యులు మంగలి బిక్షపతి, లింగం, నాగరాజు, అశోక్, దుర్గయ్య, రాజు, భూషణం, శంకర్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఊరూరా ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలు





**విజేత తాండూరు :** బషీరాబాద్ మండలంలో ఊరూరా ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి ఉత్సవాలు కొర్విచెడ్, ఎక్మాయి, గోటిగా, నీళ్లపల్లి, జీవన్గి, దామర్ చెడ్ వివిధ గ్రామాల తండాలలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఆయన దేశభక్తి పరాక్రమం పరిపాలన దక్షతను స్మరించుకున్నారు. ఈ సందర్భంలో వక్తలు మాట్లాడుతూ యువత శివాజీ మహారాజ్ ఆశలను ఆదర్శంగా తీసుకొని సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. వివిధ గ్రామాలలో అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు గ్రామ సర్పంచులు వివిధ సంఘాల నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బహదూర్‌పల్లిలో జమ్ జిమ్ కేఫ్ స్పెషల్ హలీం ప్రారంభం



**అక్షర విజేత, దుండిగల్ :-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని బహదూర్‌పల్లిలో, ఎస్‌వీ హాస్పిటల్ సమీపంలో ఏర్పాటు చేసిన జమ్ జిమ్ కేఫ్ స్పెషల్ హలీం ను బీఆర్ఎస్ నాయకులు, 13వ వార్డు మాజీ కౌన్సిలర్ ఎల్లాగారి సత్యనారాయణ ఘనంగా ప్రారంభించారు.ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన, రంజాన్ పండుగ మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఉపవాస దీక్షలతో సాగించే రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదని తెలిపారు. ఈ పవిత్ర మాసంలో ముస్లిం సోదరులు ప్రత్యేకంగా తయారు చేసే హలీం ఎంతో రుచికరంగా, పరంపరాగతంగా ఉంటుందని అన్నారు. ఇటువంటి ప్రత్యేక వంటకాలను అందుబాటులోకి తీసుకువస్తూ జమ్ జిమ్ కేఫ్ ప్రారంభించడం అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎస్ కే సద్దాం, షేక్ యుసుఫ్, షేక్ దస్తగిరి, షేక్ జాంగిర్, షేక్ బాబు, మహమ్మద్ వాసిం, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శివగంగ ఆలయం పేరు మీద 5 లక్షలు ఫిక్స్ డిపాజిట్ చేసిన ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్ తెలిపారు





**విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండల్ కేంద్రంలోని గత ఐదు రోజుల గా శ్రీ శివ గంగ రాజరాజేశ్వర బ్రహ్మోత్సవాలు ఘనంగా జరిగాయి, ఈ కార్యక్రమంలో స్వామివారి మొక్కలు చెల్లించుకున్న, హుండీ లెక్కింపు కార్యక్రమంలో శివగంగ రాజరాజేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో హుండీ ఆదాయం 323760 రూపాయలు వచ్చినట్లు ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్ తెలిపారు. ఆలయ ప్రాంగణంలో బ్రహ్మోత్సవాల హుండీ లెక్కించారు,ఈ సందర్భంగా చైర్మన్ అల్లే కుమార్ మాట్లాడుతూ, శివరాత్రి బ్రహ్మోత్సవాలు చాలా ఘనంగా జరిగాయి, బ్రహ్మోత్సవాలకు వివిధ గ్రామాల నుండి ప్రతి ఒక్కరు స్వామివారి, ఆశీర్వాదం తీసుకున్నందుకు, ప్రతి ఒక్కరికి ధన్యవాదములు, శివరాత్రి ఉత్సవాల్లో అన్ని ఖర్చులు పోను 5 లక్షలు బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ చేస్తున్నట్లు తెలిపారు, ఈ దాతల సహకారం తో ఆలయాని మరింత అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మునగాపాటి నవీన్,మాజీ ఎంపీటీసీ పోతర్ల సుదర్శన్ యాదవ్,సిరిగిరిపురం మాజీ సర్పంచ్ కాసుల సురేష్, నాయకులు కాకి పరమేష్, టీ నాగేశ్వర్, టీ ప్రకాష్,గ్రామ పెద్దలు,మాజీ ఆలయ కమిటీ చైర్మన్లు,మాజీ సర్పంచులు, డైరెక్టర్లు కూన యాదయ్య,కాకి ఈశ్వర్, స్వర్ణగంటి ఆనందం,బొబ్బిలి పూర్ణ చంద్రారెడ్డి, సూర్యనారాయణ రెడ్డి,దోమ శ్రీనివాస్ రెడ్డి, వి శ్రవణ్,సుధీర్ గౌడ్, పోతర్ల సుదర్శన్ యాదవ్,అల్లే బిక్షపతి,ఏకలవ్య,వీరి బాబు, ఎం రాకేష్,ఒగ్గు శంకర్, జి నరేష్,ఈ వో మురళీకృష్ణ, టీ నాగేశ్వర్ రావు, ఎం రమేష్, పోతర్ల తిరుపతయ్య,కర్రోళ్ల రాములు, ఎస్ సంజీవ, జి రాజ్ కుమార్ రావు,లక్ష్మయ్య,మైసయ్య,విజయ్,కృష్ణ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మనపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెడికల్ క్యాంప్




**విజేత : చిగురుమామిడి :** చిగురుమామిడి మండలం లోని బొమ్మనపల్లి జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో గురువారం రాష్ట్రీయ బాల స్వస్త్య కార్యక్రమం ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు.ఈ సందర్భంగా కరీంనగర్ ప్రభుత్వ మెడికల్ కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా రాజిరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.విద్యార్థుల దంత సమస్యలు పరిశీలించి విద్యార్థులకు తగు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి లక్ష్మణరావు బొమ్మనపల్లి గ్రామ ఏఎన్ఎం ధనలక్ష్మి ఆశా వర్కర్ సుగుణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ వేడుకలు

### పెద్ద శంకరంపేటలో భారీ బైక్ ర్యాలీ





**విజేత, పెద్ద శంకరంపేట్ :** హిందూ సామ్రాట్ చత్రపతి శివాజీ 396 వ జయంతి సందర్భంగా పెద్ద శంకరంపేట కేంద్రంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున బైక్ ర్యాలీ చేపట్టి పురవీధుల గుండా దేశభక్తి నినాదాలతో మార్మోగింది. ఈ ర్యాలీలో పెద్ద శంకరంపేట ప్రాంతానికి చెందిన హిందూ కుల సంఘాల ప్రతినిధులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శివాజీ మహారాజ్ ఆశయాలను స్మరించుకుంటూ ఉత్సాహంగా ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా, కీర్తిశేషులు అసూరి శేషాచారి దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు స్వంత వ్యయంతో పెద్ద శంకరంపేట చెరువు కట్ట సమీపంలో హిందూ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపనకు పూనుకున్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా ధ్వజారోహణ చేసి, అనంతరం భూమి పూజ కార్యక్రమాన్ని వేద బ్రాహ్మణ మంత్రోచ్చారణల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వి హె చ్ పి బాధ్యులు రామ్ రెడ్డి పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పెద్ద సంఖ్యలో హిందూ బంధువులు , గ్రామ పెద్దలు, .పాల్గొన్నారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ

**శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన బసవలింగ అవధూత మహారాజ్**



**విజేత, పెద్ద శంకరంపేట్:** ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి సందర్భంగా పెద్ద శంకరంపేట మండలం మద్నెట్‌పల్లి గ్రామంలో హిందూ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని బసవలింగ అవధూత మహారాజ్ ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముందు బసవలింగ అవధూతను బైక్ ర్యాలీ రూపంలో గ్రామ వీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లగా, ప్రజలు భారీగా పాల్గొని ఉత్సాహంగా నినాదాలు చేశారు.మొదటగా శివాజీ మహారాజ్ చిత్రపటానికి పుష్పార్చనలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో పలువురు నాయకులు మాట్లాడుతూ శివాజీ మహారాజ్ దేశభక్తి, ధైర్యసాహసాలు, పరిపాలనా నైపుణ్యం యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. ఆయన చూపిన ధర్మపాలన, స్వాభిమానం, సంస్కృతి పరిరక్షణను ప్రతి ఒక్కరూ అనుసరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, వివిధ సంఘాల ప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.విగ్రహ ఆవిష్కరణ అనంతరం గ్రామంలో శోభాయాత్ర నిర్వహించగా దేశభక్తి నినాదాలతో గ్రామం మార్మోగింది. ప్రతి సంవత్సరం శివాజీ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

# సీర్స గ్రామంలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**విజేత చెన్నూరు :** కోటపల్లి మండలంలోని సిర్సా గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని గ్రామ యువత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం సిర్సా గ్రామ ఉపసర్పంచ్ పెద్దింటి పున్నం చంద్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు తన ప్రాణాలను అర్పించిన మహావీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని కొనియాడారు. ధర్మరక్షణ కోసం పోరాడిన ఆయన జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన యువత పెద్ద సంఖ్యలో పాల్గొని జయంతి వేడుకలను విజయవంతం చేశారు.

# శాలువ సన్మానం వద్దు.!

**విద్యార్థులకు పెన్ను పుస్తకం ముద్దు..!!**

**వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి**



**విజేత రేవల్లి వనపర్తి ప్రతినిధి ;** వివిధ పనుల నిమిత్తం ఎమ్మెల్యే ని కలిసేందుకు వచ్చే వారందరికీ ప్రత్యేక విజ్ఞప్తి.ఎమ్మెల్యే ని కలిసే సమయంలో అభిమానంతో శాలువాలతో సత్కరించుకోవాలని మీకున్న అభిమానానికి కృతజ్ఞతలు కానీ.శాలువాలకు అయ్యే ఖర్చుతో విద్యార్థులకు ఉపయోగపడే పెన్నులు, నోటు పుస్తకాలు, ప్యాడ్లు, డిక్షనరీలు, విద్యార్థులకు ఉపయోగపడే ఇతరత్రా వాటిని తీసుకురావాలని ప్రత్యేక విజ్ఞప్తి.శాలువాకయ్యే ఖర్చులో ఒక విద్యార్థికి మీ తరపున నోట్ పుస్తకాలను అందించిన వారు అవుతారని ఈ విన్నపాన్ని ప్రతి ఒక్కరు ఆచరించవలసిందిగా కోరుతున్నాము.

# రైతులకు సరిపడా యూరియ అందుబాటులో ఉంచాలి



**విజేత: తుర్కపల్లి :** తుర్కపల్లి మండల కేంద్రంలో ప్రధాన చౌరస్తాలో టిఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపు నరేందర్ రెడ్డి మాట్లాడుతూ యాప్ ద్వారా రైతులకు చాలా ఇబ్బందులు పడుతున్నారని ,వెంటనే యాప్ ను తీసివేసి పాత పద్ధతిలోనే యూరియాను ఇవ్వాలని అన్నారు. రైతుల ఖాతాలో రైతుబంధు వెంటనే జమ చేయాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బబ్బూరి రవీంద్రనాథ్ గౌడ్ సెక్రటరీ జనరల్ షాగర్ల పరమేష్ యాదవ్ ,సర్పంచులు సీతరాజు పుట్ట సాయిలు, బద్దు నాయక్ , మాజీ ఎంపీటీసీ గిద్దె కరుణాకర్ మాజీ సర్పంచ్ హరినాయక్ ఇమ్మడి మల్లప్ప, గుంటి శ్రీశైలం, నాయకులు రాజేష్ నాయక్, భాస్కర్ ,మహేష్, ఐలేష్, బిక్షపతి ,యాదగిరి ,కనకయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా ఎస్.పి సునీతా రెడ్డి తో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మర్యాదపూర్వక భేటీ

**శ్రీధర్ రెడ్డి హత్యకేసుతో పాటు పలు అంశాలలో న్యాయం చేయాలని విజ్ఞప్తి.**

**సానుకూలంగా స్పందించిన ఎస్.పి**



**విజేత రేవల్లి వనపర్తి ప్రతినిధి :** మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జిల్లా ఎస్.పి సునీతా రెడ్డి ని మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా, చిన్నంబావి మండలం లక్ష్మీపల్లి బి.ఆర్.ఎస్ నాయకులు శ్రీధర్ రెడ్డి హత్య కేసులో విచారణ వేగవంతం చేసి కుటుంబానికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, పార్టీ నాయకులపై అక్రమ కేసులు నమోదు చేయవద్దని కోశారు. ఎస్.పి సానుకూలంగా స్పందించి, నిష్పక్షపాతంగా, చట్టబద్ధంగా వ్యవహరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, కర్రీస్వామి, శివరామ్ రెడ్డి, దొడ్ల రాములు, ఎద్దుల సాయి కుమార్, జాత్రు నాయక్, పానుగంటి విజయ్ మోహన్, ఎం.రమేష్, టి.కురుమయ్య, అబ్దుల్ మహమూద్, సయ్యద్ జమీల్, చిట్యాల రాము తదితరులు పాల్గొన్నారు.

# కొలువుల కుంపటి ఉద్యోగుల ఉసురు తీసేలా అమెరికా అధ్యక్షుడి పోకడ





| సుంకాలతో ఇబ్బందులు | ప్రభావిత రంగాలు | ఉపశమనం ఎలా? |
|---|---|---|
| భారంగా ఎగుమతుల ఖర్చులు | రత్నాలు, ఆభరణాలు | తయారీకి ప్రభుత్వ ప్రోత్సాహకాలు |
| పడిపోనున్న మార్కెట్ వాటా | ఫార్మా ఇండస్ట్రీ | పరిశ్రమలకు పన్ను మినహాయింపులు |
| తయారీ రంగం కుదేలు | ఉక్కు, అల్యూమినియం | సులభంగా రుణ లభ్యత |
| ఉద్యోగుల తొలగింపులు | టెక్స్‌టైల్స్ పరిశ్రమ | విదేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు |
| ఆర్థిక వ్యవస్థలో మందగమనం | ఎలక్ట్రానిక్స్ | వినియోగదారుల కొనుగోలు శక్తి బలోపేతం |

## అన్ని రంగాలకూ ట్రంప్ సుంకాల సెగ ఆందోళనలో ఉద్యోగుల భవిష్యత్తు

అమెరికా అధ్యక్షుడి పోకడ.. ఆయా దేశాల్లో పెద్ద ఎత్తునే ఉద్యోగుల ఉసురు తీసేలా ఉన్నది. ఆ జాబితాలో భారత్ కూడా కనిపిస్తుండటం ఆందోళన కలిగిస్తున్న అంశం. అవును.. ఇప్పటికే ద్రవ్యోల్బణం, తయారీసహా కీలక రంగాల్లో నిస్తేజం, జీడీపీ వృద్ధిరేటు మందగమనం, అధిక వడ్డీరేట్ల వంటి సమస్యలతో సతమతమవుతున్న దేశీయ వ్యాపార, పారిశ్రామిక రంగాన్ని ఇప్పుడు అగ్రరాజ్యాధినేత డొనాల్డ్ ట్రంప్ సుంకాల హెచ్చరికలు భయపెడుతున్నాయి. ఏప్రిల్ 2 నుంచి భారత్‌పై సుంకాలుంటాయంటున్న ట్రంప్ ప్రకటనలు నిజమైతే.. ఇండస్ట్రీ కుదేలవడం ఖాయమేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతుండటం గమనార్హం. ముఖ్యంగా భారతీయ తయారీ, ఎగుమతుల రంగాలకు గట్టి ఎదురుదెబ్బేనంటున్నారు.

### ఇదీ సంగతి..

'ఈ ఇంటికి ఆ ఇల్లు ఎంత దూరమో.. ఆ ఇంటికి ఈ ఇల్లూ అంతే దూరం' అంటున్నారు యూఎస్ బాస్ ట్రంప్. దీంతో ఆయా రంగాల్లో ఇప్పుడు అమెరికా వస్తూత్పత్తులపై భారత్ విధిస్తున్న సుంకాలకు తగ్గట్టుగా భారతీయ వస్తూత్పత్తులపై అమెరికా సుంకాలను వేయనున్నది. భారతీయ రత్నాలు, ఆభరణాల పరిశ్రమ విషయానికే వస్తే.. ట్రంప్ సుంకాల ప్రభావం దీనిపై భారీగానే ఉండే వీలున్నది. ప్రస్తుతం భారతీయ నగలకు అమెరికాలో మంచి డిమాండ్ ఉన్నది. దీంతో అక్కడికి మన ఎగుమతులు భారీగానే జరుగుతున్నాయి. అయితే సుంకాలు పెంచితే వీటి ధరలు అమాంతం పెరిగిపోతాయి. దాంతో వ్యాపారాలకు దెబ్బే. అమెరికా నుంచి భారత్‌కు వస్తున్న జ్యుయెల్లరీపై వాటి విలువలో కేంద్ర ప్రభుత్వం 20 శాతాన్ని సుంకాలుగా వసూలు చేస్తున్నది. కానీ భారత్ నుంచి అమెరికాకు చేరుతున్న నగలపై అక్కడ పడుతున్నది గరిష్ఠంగా 5.5-7 శాతమే. ఇక సానబెట్టిన వజ్రాలపై ఇక్కడ 5 శాతం సుంకం పడితే.. అమెరికాలో ఏమీ లేదు. ఈ లెక్కన ట్రంప్ హెచ్చరించినట్టుగా సుంకాలు పడితే జెమ్స్ అండ్ జ్యుయెల్లరీ ఇండస్ట్రీ కుదేలైనట్టే. దేశంలో 2 లక్షలకుపైగా జనాభా ఈ రంగం ద్వారా ఉపాధి పొందుతున్నది. వీరిలో మహిళలే ఎక్కువ. ఇప్పుడు టారిఫ్‌ల సెగ వీరందరికీ తగులుతున్నట్టే. ఇలాగే అనేక రంగాల పరిస్థితి నెలకొన్నది.

### ఐటీ రంగానికీ తిప్పలే...

భారతీయ ఐటీ రంగానికున్న ప్రధాన మార్కెట్లలో అమెరికా ఒకటి. అయితే తొలిసారి అగ్రరాజ్య అధ్యక్షుడైనప్పుడే దేశీయ ఐటీ రంగాన్ని ట్రంప్ తీవ్రంగా దెబ్బతీశారు. వీసా నిబంధనలు కఠినతరం, ప్రాజెక్టుల్ని దూరం చేయడం, అమెరికాలో అమెరికన్లతోనే పనిచేయించాలనడం వంటివి ఇండియన్ ఐటీ ఇండస్ట్రీకి ఇబ్బందుల్ని తెచ్చిపెట్టాయి. ఇక్కడి ఐటీ ఉద్యోగ నియామకాలనూ ప్రభావితం చేశాయి. అమెరికాలోనూ భారతీయులకు ఉద్యోగాలు తగ్గిపోయాయి. మళ్లీ ఇప్పుడు ట్రంప్ రావడంతో ఐటీ రంగంలోనూ ప్రకంపనలు మొదలవుతున్నాయి. ఇప్పటికే ఏఐ దెబ్బకు రిక్రూట్‌మెంట్లు మందగించిన విషయం తెలిసిందే. మొత్తానికి ట్రంప్.. ప్రధాని మోదీకి మధ్య సత్సంబంధాలే ఉన్నప్పటికీ.. దేశ ప్రయోజనాలే ముందు అంటున్నారు ట్రంప్. నిజానికి అమెరికా మోటర్‌సైకిళ్లు, విస్కీలపై 20 నుంచి 50 శాతం మేర సుంకాలను కేంద్రం తగ్గించింది. మరికొన్నింటిపైనా సమీక్ష జరుపుతున్నది. మరోవైపు వాణిజ్య మంత్రి గోయల్ అమెరికాలో చర్చల కోసం వెళ్లారు. ఇవన్నీ ఏ మేరకు ఫలిస్తాయో చూడాల్సిందే.

### జాబ్ మార్కెట్ మటాష్!

ఇటీవలికాలంలో జాబ్‌మార్కెట్ అల్లకల్లోలంగానే తయారైంది. కృత్రిమ మేధస్సు (ఏఐ) దెబ్బకు ఉద్యోగావకాశాలు భారీగానే కోల్పోవాల్సి వస్తున్నది. దీనికితోడు దేశ, విదేశీ ప్రతికూల పరిస్థితులతో కంపెనీల ఆదాయాలు, లాభాలు తగ్గుముఖం పట్టాయి. ఫలితంగా కొత్త నియామకాలు అంతంతమాత్రంగానే తయారయ్యాయి. ఈ నేపథ్యంలో అమెరికా సుంకాలను పెంచితే.. ఆ ప్రభావం అక్కడి మార్కెట్‌లో మన వస్తువులకున్న డిమాండ్‌ను తప్పక ప్రభావితం చేయగలదు. ఇదే జరిగితే ఇక్కడి నుంచి అక్కడికి ఎగుమతులు పడిపోయి.. ఉత్పత్తి మందగిస్తుంది. దాంతో అంతిమంగా నష్టపోయేది ఉద్యోగులేనన్నది మార్కెట్ నిపుణుల విశ్లేషణ. నిజానికి కరోనా ప్రభావం నుంచి ఇప్పుడిప్పుడే మార్కెట్ కోలుకుంటున్నది. ఈ సమయంలో ట్రంప్ సుంకాల పిడుగు అంగట్లో గట్టిగానే అలజడులను సృష్టిస్తున్నదని చెప్పవచ్చు.

**టారిఫ్‌ల దెబ్బకు వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26)లో అమెరికాకు భారతీయ ఎగుమతులు 2 నుంచి 7 బిలియన్ డాలర్ల మేర పడిపోయే అవకాశం ఉందంటున్న ఇండియా రేటింగ్స్.**

**ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) ఏప్రిల్-డిసెంబర్‌లో అమెరికాకు భారత ఎగుమతులు గతంతో పోల్చితే 5.57 శాతం పెరిగి 59.93 బిలియన్ డాలర్లుగా నమోదు. అమెరికా నుంచి దిగుమతులు కూడా 1.91 శాతం పెరిగి 33.4 బిలియన్ డాలర్లకు చేరిక.**

**అమెరికా పెంచే సుంకాలతో భారత జీడీపీ వృద్ధిరేటు 5 నుంచి 10 బేసిస్ పాయింట్లు క్షీణించే వీలుందంటున్న ఇండియా రేటింగ్స్ ప్రధాన ఆర్థికవేత్త దేవేంద్ర కుమార్ పంత్.**

# ఔషధానికి ట్రంప్ సుస్తీ

## భారతీయ ఫార్మాకు అమెరికా టారిఫ్ భయాలు పరిశ్రమపై రూ.లక్ష కోట్లదాకా ప్రభావం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వాణిజ్య యుద్ధానికి కాలుదువ్వుతుండటం.. ఇప్పుడు భారత్‌సహా అన్ని దేశాల్లో గుబులు పుట్టిస్తున్నది. ముఖ్యంగా అమెరికా మార్కెట్‌పై ఆధారపడ్డ భారతీయ ఔషధ పరిశ్రమకు పెద్ద దెబ్బేనన్న అభిప్రాయాలు రోజురోజుకూ పెరుగుతుండటం గమనార్హం. సుంకాలు పెంచితే లక్ష కోట్ల రూపాయలపైనే దేశీయ ఫార్మా ఇండస్ట్రీ ప్రభావితం కావచ్చన్న అంచనాలు వినిపిస్తున్నాయిప్పుడు. తొలి దశలో 25 శాతం చొప్పున భారతీయ ఫార్మా దిగుమతులపై ట్రంప్ సర్కారు సుంకాలు వేయవచ్చని తెలుస్తున్నది. క్రమేణా దీన్ని పెంచుతూపోయే వీలున్నట్టు సమాచారం.

### మేకిన్ అమెరికా..

అమెరికాలో మళ్లీ తయారీ రంగాన్ని బలోపేతం చేయడానికి, అక్కడి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పెంచడానికి దేశంలోకి వస్తున్న విదేశీ వస్తువులపై దిగుమతి సుంకాలను పెంచడమే మార్గమని ట్రంప్ భావిస్తున్నారు. ఈ క్రమంలోనే ఆటో, సెమీకండక్టర్స్‌తోపాటు ఫార్మా దిగుమతులపైనా హై టారిఫ్‌లను పరిశీలిస్తున్నట్టు సంబంధిత వర్గాల ద్వారా తెలుస్తున్నది. అమెరికాలో తయారు చేయండి.. లేకపోతే అధిక టారిఫ్‌లను ఎదుర్కోవాల్సి వస్తుందని ఇప్పటికే ఆయా కంపెనీలకు ట్రంప్ సర్కారు తేల్చిచెప్పినట్టు కూడా తెలియవస్తున్నది. ఇక ప్రస్తుతం భారత్ నుంచి దిగుమతి అవుతున్న ఫార్మా ఉత్పత్తులపై అమెరికా ఎలాంటి సుంకాలు వేయడం లేదు. కానీ అమెరికా నుంచి దిగుమతి అవుతున్న ఔషధాలపై భారత్ 10 శాతం సుంకాలను వేస్తున్నది. ఇది కూడా ట్రంప్ ఆగ్రహానికి దారితీస్తున్నదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

### మన ఫార్మాతో లాభమే..

అమెరికాకు భారతీయ ఫార్మా దిగుమతులతో లాభమే ఎక్కువగా జరుగుతున్నది. అగ్రరాజ్య ఆరోగ్య సంరక్షణ రంగాన్ని 2022లో దాదాపు 408 బిలియన్ డాలర్ల మేర చౌక జనరిక్ ఔషధాలు ఆదుకున్నాయి. ఇవన్నీ భారత్, చైనా నుంచి వస్తున్నవే. దీంతో ఇప్పుడు వీటిపై సుంకాలు వేస్తే అమెరికా ప్రజలపైనే భారం మోపినట్టు అవుతుందన్న వాదనలూ తెరపైకి వస్తున్నాయి. దీంతో ఇప్పటికైతే ఫార్మా ఇండస్ట్రీకి సుంకాల నుంచి మినహాయింపు దక్కే అవకాశాలూ లేకపోలేదని అంటున్నారు. ప్రధానంగా భారతీయ ఔషధ కంపెనీలు తక్కువ లాభాలకే అమెరికా మార్కెట్‌లో తమ మందులను విక్రయిస్తున్నాయని మార్కెట్ నిపుణులూ గుర్తుచేస్తున్నారు.

### ఏటా రూ.లక్షల కోట్లలో నష్టం?

ట్రంప్ హెచ్చరిస్తున్నట్టుగా ఏప్రిల్ 2 నుంచి అమెరికాకు ఎగుమతయ్యే భారతీయ వస్తూత్పత్తులపై అధిక సుంకాలు విధిస్తే.. ఏటా లక్షల కోట్ల రూపాయల్లో నష్టం వాటిల్లుతుందని అంచనా. రసాయనాలు, లోహ వస్తువులు, నగలు, ఆటోమొబైల్స్, ఔషధాలు, వ్యవసాయం-ఆహారోత్పత్తి రంగాల కంపెనీలకు ఈ సుంకాల సెగ అధికంగా తగలనున్నది. అమెరికాకు భారత్ నుంచి వ్యవసాయ ఉత్పత్తులు పెద్ద ఎత్తున ఎగుమతి అవుతున్నాయి. 2021-22లో 5.7 బిలియన్ డాలర్ల మేర జరిగాయి. ఈ క్రమంలో భారతీయ అగ్రీ ఎక్స్‌పోర్ట్స్‌పై 100 శాతం సుంకాలకు వీలున్నట్టు చెప్తున్నారు. స్మార్ట్‌ఫోన్ ఎగుమతులకూ ఇబ్బందేనంటున్నారు. ఈ ఏడాదికి ఐఫోన్ల ఎగుమతి భారత్ నుంచి అమెరికాకు 8 బిలియన్ డాలర్ల వరకు ఉండొచ్చని అంచనా. దీంతో వీటిపై ట్రంప్ సుంకాల ప్రభావం పడనున్నది. అలాగే ఆభరణాలు, విలువైన రత్నాల ఎగుమతులు 7.6 బిలియన్ డాలర్లదాకా, యంత్ర పరికరాల ఎగుమతులు 6.1 బిలియన్ డాలర్ల వరకు ప్రభావితం కావచ్చని వినిపిస్తున్నది. 2023-24లో అమెరికాకు భారతీయ ఎగుమతులు 77.51 బిలియన్ డాలర్లుగా.. అమెరికా నుంచి దిగుమతులు 42.2 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి.

### ఇదీ సంగతి..

గత ఏడాది అమెరికాకు భారత వ్యాపార ఎగుమతులు సుమారు 74 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ముత్యాలు, రత్నాలు, ఆభరణాల వాటానే 8.5 బిలియన్ డాలర్లు. ఔషధాల వాటా మరో 8 బిలియన్ డాలర్లుండగా, పెట్రోకెమికల్స్ ఎగుమతులు దాదాపు 4 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ఇక 2023లో అమెరికా నుంచి భారత్‌కు దిగుమతైన వస్తూత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం సగటున సుమారు 11 శాతం సుంకాలను వేసింది. భారత్ నుంచి అమెరికాకు దిగుమతైన వాటిపై అక్కడి ప్రభుత్వం వేసిన సుంకాలతో పోల్చితే ఇది దాదాపు 8.2 శాతం అధికం. మోటర్‌సైకిళ్లు, యాపిల్స్, క్రాన్‌బెర్రీస్, బాదాం, చిక్‌పీస్, వ్యాధి నిర్ధారణ వైద్య పరికరాల వంటి భారత్‌కు వస్తున్న కొన్ని ప్రధాన అమెరికా ఉత్పత్తులపై రెండంకెల స్థాయిలో దిగుమతి సుంకాలను మోదీ సర్కారు మోపుతున్నది. నిజానికి అంతకుముందు ఇంకా ఎక్కువే ఉండేవి. బడ్జెట్‌లో తగ్గించినప్పటికీ మోటర్‌సైకిళ్లపై 30 శాతం, బాదాంపై 42-120 శాతం, యాపిల్స్‌పై 50 శాతం, డయాగ్నోస్టిక్ పరికరాలపై 35 శాతం సుంకాలు వర్తిస్తున్నాయి. అయితే ఇండోనేషియా, మలేషియా, ఫిలిప్పీన్స్ దేశాల నుంచి వస్తున్న దిగుమతుల కంటే అమెరికా నుంచి వస్తున్న దిగుమతులపైనే సుంకాలు ఎక్కువగా ఉంటున్నాయి. మినరల్స్‌పై సగటున 9.2 శాతం, పాదరక్షలపై 26.1 శాతం, టెక్స్‌టైల్స్‌పై 24.8 శాతం సుంకాలు పడుతున్నాయి. ఈ తీరే ఇప్పుడు ట్రంప్ ఆగ్రహానికి కారణమవుతున్నది. ఈ క్రమంలోనే తమపై ఎంత సుంకం వేస్తే.. అంతే సుంకం తిరిగి వేస్తామని తెగేసి చెప్తున్నారు. వచ్చే నెల 2 నుంచి టారిఫ్‌లుంటాయని ప్రకటించారు. ఫలితంగా భారత్‌పై ఇప్పుడు ఒత్తిడి పెరుగుతున్నది. వీలున్నంత వరకు ఆయా అమెరికా వస్తూత్పత్తులపై దిగుమతి సుంకాలకు కోత పెట్టింది. మరికొన్నింటిని సమీక్షిస్తున్నది. అమెరికా టారిఫ్‌ల పెంపు భారతీయ జనరిక్ ఔషధాల తయారీ సంస్థలను పెద్ద ఎత్తున ప్రభావితం చేయగలదు. అయితే అమెరికా అవసరాల దృష్ట్యా ఫార్మాస్యూటికల్స్, జనరిక్ డ్రగ్స్‌పై ఈ సుంకాల నుంచి మినహాయింపు లభించగలదని ఆశిస్తున్నాను. అలాకాకపోతే అమెరికాలో తయారీపై దృష్టి పెట్టాల్సి ఉంటుంది.

### వినితా గుప్తా, లుపిన్ ఫార్మా సీఈవో

అమెరికా టారిఫ్‌లను పెంచితే భారతీయ ఎగుమతులకు తప్పక విఘాతం కలుగుతుంది. అందుకే ఏప్రిల్‌లోగా అమెరికా సర్కారును భారత ప్రభుత్వం మెప్పించగలగాలి. అప్పుడే సుంకాల పెంపు ప్రభావం నుంచి బయటపడగలం. ఇక సుంకాల పెంపు ఎంత? అనేది ప్రస్తుతం అమెరికా వస్తూత్పత్తులపై భారత్ విధిస్తున్నదానిపైనే ఆధారపడి ఉంటుంది.

### అజయ్ శ్రీవాత్సవ, జీటీఆర్ఐ వ్యవస్థాపకుడు

ప్రపంచవ్యాప్తంగా జనరిక్ ఔషధాల సరఫరాలో భారతే అగ్రగామి. ఎగుమతులపరంగా మూడో స్థానం. మొత్తం అవసరాల్లో దాదాపు 20 శాతం భారత్ నుంచే తీరుతున్నది. సుమారు 200 దేశాలకు భారతీయ ఔషధ ఎగుమతులు జరుగుతున్నాయి.




అమెరికా ప్రజలకు సరసమైన ధరలకే నాణ్యమైన ఔషధాలు అందడంలో భారతీయ ఫార్మా కంపెనీలది కీలకపాత్ర. అమెరికాలో లభించే జనరిక్ ఔషధాల్లో దాదాపు 70 శాతం దిగుమతి అయినవే. ఇందులో సుమారు 50 శాతం భారత్ నుంచి వచ్చినవే.

సిప్లా, లుపిన్, సన్ ఫార్మా వంటి సంస్థలతో పోల్చితే జనరిక్ ఔషధాలను భారీగా ఉత్పత్తి చేస్తున్న జైడస్, అరబిందో, డాక్టర్ రెడ్డీస్ తదితర కంపెనీలపైనే అమెరికా టారిఫ్ పెంపు ప్రభావం ఎక్కువగా ఉంటుందన్న అంచనాలున్నాయి.

అమెరికా ఆరోగ్య సంరక్షణ రంగం వ్యయభారాన్ని 2022లో 219 బిలియన్ డాలర్లు తగ్గించిన భారతీయ ఫార్మా ఇండస్ట్రీ. 2022-23లో అమెరికాలోని హైపర్‌టెన్షన్ రోగుల చికిత్సకు వాడిన జనరిక్ ఔషధాల్లో 60 శాతం భారత్‌వే. దీనివల్ల అక్కడ 25.3 బిలియన్ డాలర్లు ఆదా అయ్యింది.

అమెరికాకు భారత్ నుంచి 9 బిలియన్ డాలర్ల విలువైన ఔషధాలు ఎగుమతి అవుతున్నాయి. భారత్ చేసుకుంటున్న దిగుమతులతో పోల్చితే ఇది 10 రెట్లు అధికం.

ట్రంప్ సర్కారు టారిఫ్‌లను పెంచడం ఖాయమని ఫార్మా కంపెనీలు భావిస్తే.. అమెరికా మార్కెట్ నుంచి ఐరోపా, ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాల మార్కెట్ల వైపునకు వెళ్లడమే ఉత్తమమని ఔషధ రంగ నిపుణులు చెప్తున్నారు.

# లాభాల్లో సూచీలు

ఎట్టకేలకు ఒక్క శాతానికిపైగా పెరిగిన సెన్సెక్స్, నిఫ్టీ



దేశీయ స్టాక్ మార్కెట్లు కదంతొక్కాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల అంశాలకు తోడు దేశీయంగా యుటిలిటీ, పవర్ రంగ షేర్లు భారీగా పుంజుకోవడంతో సూచీలు ఒక్క శాతానికి పైగా లాభపడ్డాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ల యుద్ధానికి తెరలేపడంతో గత నెలరోజులుగా తీవ్ర ఒడిదుడులకు గురైన సూచీలు బుధవారం భారీగా లాభపడ్డాయి. ఇంట్రాడేలో 900 పాయింట్లకు పైగా లాభపడిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 740.30 పాయింట్లు లేదా 1.01 శాతం అందుకొని తిరిగి 73 వేల పాయింట్ల పైన 73,730.23 వద్ద ముగిసింది. గత పది సెషన్లుగా నష్టపోయిన ఎన్ఎస్ఈ నిఫ్టీ 254.65 పాయింట్లు లేదా 1.15 శాతం అందుకొని 22,337.30 వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో 300 పాయింట్లకు పైగా పెరిగింది. అలాగే బీఎస్ఈ స్మాల్‌క్యాప్ ఇండెక్స్, మిడ్‌క్యాప్ ఇండెక్స్‌లు రెండు శాతానికి పైగా బలపడ్డాయి.

**8 లక్షల కోట్లు పెరిగిన సంపద**

స్టాక్ మార్కెట్లు భారీగా లాభపడటంతో మదుపరులు ఖుషి అవుతున్నారు. గత కొన్ని రోజులుగా నష్టాలే పరమావధిగా కొనసాగిన సూచీలు బుధవారం భారీగా పుంజుకోవడంతో మదుపరుల సంపద 8 లక్షల కోట్ల మేర పెరిగింది. దీంతో బీఎస్ఈలో లిట్కస్టైన సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ విలువ రూ.7,97,247.7 కోట్లు పెరిగి రూ. 3,93,04,041.75 కోట్లు(4.51 ట్రిలియన్ డాలర్లు)గా నమోదైంది. భారత్‌పై సుంకాలను విధించడానికి ట్రంప్ సిద్ధమవుతున్నప్పటికీ మదుపరుల్లో సెంటిమెంట్‌పై ఎలాంటి ప్రభావం చూపలేదని జియోజిట్ ఫైనాన్షియల్ సర్వీసెస్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు.

# 73 వేల దిగువకు సెన్సెక్స్



దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడో రోజూ నష్టపోయాయి. టారిఫ్ల పెంపు ఆందోళనలు, మరోవైపు విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు భారీగా నిధులను తరలించుకుపోతుండటం సూచీ 73 వేల దిగువకు పడిపోయింది 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్. చివరకు మార్కెట్ ముగిసే సమయానికి సూచీ 96.01 పాయింట్లు కోల్పోయి 72,989.93 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో 450 పాయింట్లకు పైగా నష్టపోయిన సూచీ చివర్లో ఈ భారీ నష్టాలను తగ్గించుకున్నది. మరో సూచీ నిఫ్టీ వరుసగా పదోరోజూ నష్టపోయింది. 36.65 పాయింట్లు కోల్పోయి 22,082.65 వద్ద ముగిసింది. ఒక దశలో 22 వేల దిగువకు పడిపోయింది. బ్లూచిప్ సంస్థలు భారీగా నష్టపోవడం వల్లనే సూచీలు ఒత్తిడికి గురయ్యాయని దలాల్‌స్ట్రీట్ వర్గాలు వెల్లడించాయి.

**బ్లూస్టార్ 100 కోట్ల పెట్టుబడి**

హైదరాబాద్, మార్చి 4: ప్రముఖ ఏసీల తయారీ సంస్థ బ్లూస్టార్ దూకుడు పెంచింది. ఈ వేసవి సీజన్‌లో కస్టమర్లను ఆకట్టుకోవడానికి ఒకేసారి 150 మాడళ్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. 0.8 టీఆర్ నుంచి 4 టీఆర్ రకాల కూలింగ్ సామర్థ్యాలతో విడుదల చేసిన ఈ ఏసీలు 3-స్టార్, 5-స్టార్ విభాగంలో లభించనున్నాయి. వీటి ప్రారంభ ధర రూ.28,990గా నిర్ణయించినట్లు కంపెనీ ఎండీ త్యాగరాజన్ చెప్పారు. వీటిలో దాదాపు 40 స్మార్ట్ వైఫై ఏసీ మాడళ్లు కూడా ఉన్నాయని, ఈ ఫీచర్‌తో ఉష్ణోగ్రత, ఫ్యాన్ స్పీడ్, కూల్/ఫ్యాన్ మోడ్, 12 గంటలపాటు ప్రతి గంటకు ఒకసారి స్విచ్ ఆన్/ఆఫ్ అయ్యేలా ముందుగా సెట్ చేసుకోవచ్చునని చెప్పారు. నూతన శ్రేణి ఏసీలను రూపొందించడానికి వచ్చే ఆర్థిక సంవత్సరంలో రూ.100 కోట్లకు పైగా ఖర్చు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు.

# సరుకు రవాణాలోనూ టాప్

ఎగుమతుల్లో హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ రికార్డు

2024లో 1.80 లక్షల మెట్రిక్ టన్నులు




సరుకు రవాణాలో హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం గణనీయమైన వృద్ధిని సాధించింది. 2024లో సంస్థ 1,80,914 మెట్రిక్ టన్నుల సరుకును ఇతర దేశాలకు సరఫరా చేసింది. ఒకే ఏడాది ఇంతటి స్థాయిలో సరుకును రవాణా చేయడం ఇదే తొలిసారి. 2023లో సరుకు రవాణాతో పోలిస్తే ఇది 22 శాతం అధికమని పేర్కొంది. దీంట్లో అంతర్జాతీయ కార్గో 36 శాతం వృద్ధితో 1,08,520 టన్నులు కాగా, దేశీయంగా 3 శాతం వృద్ధితో 72,385 మెట్రిక్ టన్నులు సరఫరా చేసినట్లు వెల్లడించింది. ఎగుమతైన వాటిలో 72 శాతం ఫార్మా ఉత్పత్తులే కావడం విశేషం. గడిచిన ఏడాదికాలంలో ఇంజినీరింగ్ వస్తువులతోపాటు ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ వస్తువుల బలమైన వృద్ధిని సాధించాయి. దేశాల పరంగా చూస్తే యూఏఈ, యూరప్ దేశాలకు 51 శాతానికి పైగా ఎగుమతి అయ్యాయి. వీటితోపాటు అమెరికా, యూరప్, లాటిన్ అమెరికా, ఆఫ్రికా, మధ్యప్రాచ్యం, దక్షిణాసియా, ఆస్ట్రేలియా, చైనా దేశాలకు ఉత్పత్తులు ఎగుమతి అయ్యాయి. కార్గో మౌలిక సదుపాయలకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని జీఎమ్మార్ ఎయిర్‌పోర్ట్..ఈ అంతర్జాతీయ విమానాశ్రయ సామర్థ్యాన్ని విస్తరిస్తున్నది. సరుకురవాణా కోసం ప్రత్యేకంగా టర్మినల్‌ను అభివృద్ధి చేస్తున్నది. ఇక్కడి నుంచి 20 అంతర్జాతీయ ఎయిర్‌పోర్ట్‌లకు సరుకు రవాణా అవుతున్నది. సరుకు రవాణా కోసం ఖతార్ ఎయిర్‌వేస్..విమానాల సంఖ్యను పెంచుకున్నది. హైదరాబాద్-దోహా రూట్‌లో వారానికి మూడు సర్వీసులను అందుబాటులోకి తీసుకొచ్చింది. 'హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి కార్గో కార్యకలాపాల్లో విశేషమైన వృద్ధి నమోదవుతున్నది. అంతర్జాతీయ, దేశీయ కార్గో నిర్వహణలో ఉన్నత ప్రమాణాలు పాటించడం వల్లనే ఇది సాధ్యమైంది. వరుసగా రెండో ఏడాది కూడా కార్గో ఎగుమతుల్లో రెండో అత్యున్నత విమానాశ్రయంగా హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ దక్కింది.


# బజాజ్ 'ఈ-ఆటో'




ప్రముఖ వాహన సంస్థ బజాజ్ ఆటో..తాజాగా ఎలక్ట్రిక్ ఆటో సెగ్మెంట్‌లోకి అడుగుపెట్టింది. గోగో బ్రాండ్‌తో సరికొత్త ఆటోలను మార్కెట్‌కు పరిచయం చేసింది. సింగిల్ చార్జింగ్‌తో 251 కిలోమీటర్లు ప్రయాణించనున్నది. రెండు రకాల్లో లభించనున్న ఈ ఆటోల్లో గోగో పీ5009 రకం ధర రూ.3,26,797 గాను, పీ7012 ధర రూ.3,93,004గా నిర్ణయించింది. బ్యాటరీపై సంస్థ ఐదేండ్లపాటు వ్యారంటీ కల్పించింది.

# అటకెక్కిన తయారీ..

# 14 నెలల కనిష్ఠానికి ఉత్పాదక వృద్ధిరేటు






ఫిబ్రవరిలో ఉత్పాదక రంగం కుదేలు

14 నెలల కనిష్ఠానికి పీఎంఐ సూచీ

గత నెలలో 56.3గానే నమోదు

2023 డిసెంబర్ తర్వాత ఇదే తొలిసారి

దేశంలో తయారీ రంగ వృద్ధిరేటు గత నెల 14 నెలల కనిష్ఠాన్ని తాకింది. ఫిబ్రవరిలో 56.3గానే నమోదైంది. అంతకుముందు నెల జనవరిలో ఇది 57.7గా ఉండగా.. నెల రోజుల్లోనే 1.4 మేర దిగజారిపోవడం గమనార్హం. గత ఏడాది డిసెంబర్, నవంబర్ నెలల్లోనూ 56.4, 56.5గా ఉన్నది. ఈ క్రమంలోనే 2023 డిసెంబర్ తర్వాత తొలిసారి ఏడాదికిపైగా కనిష్ఠ స్థాయికి పడిపోయినైట్టెంది. సోమవారం హెచ్ఎస్‌బీసీ ఇండియా మాన్యుఫ్యాక్చరింగ్ పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్ (పీఎంఐ) సర్వే వచ్చింది. కొత్త ఆర్డర్లు అంతంతమాత్రంగానే ఉండటం, ఇందుకు తగ్గట్టుగా ఉత్పత్తీ మందగించిపోవడం.. పీఎంఐ సూచీని మరింత తగ్గేలా చేసిందని హెచ్ఎస్‌బీసీ ఇండియా ప్రధాన ఆర్థికవేత్త ప్రంజుల్ భండారీ తెలిపారు.

**ఎగుమతులు పెరిగినా..**

గత నెల ఎగుమతులకు సంబంధించి ఆర్డర్లు పెరిగినా.. అవి దేశంలో ఆర్థిక కార్యకలాపాలు, తయారీ రంగాన్ని ఉత్సాహపర్చలేకపోయాయని తాజా గణాంకాలనుబట్టి తెలుస్తున్నది. ముఖ్యంగా మార్కెట్‌లో అమ్మకాలు పడిపోవడం.. ఉత్పాదకతను దెబ్బతీసిందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో డిమాండ్‌ను దేశీయ తయారీ రంగ సంస్థలు అందిపుచ్చుకోలేకపోతున్నాయన్న విమర్శలూ వినిపిస్తున్నాయి. అయితే ఉత్పాదక సామర్థ్యం పెంపు, నాణ్యత వంటి వాటిపై దృష్టిపెట్టి.. వాటికనుగుణంగా పెట్టుబడులను సమకూర్చుకుంటే ఈ పరిస్థితి నుంచి బయటపడవచ్చన్న సూచనలు నిపుణుల నుంచి వస్తున్నాయి.

**ద్రవ్యోల్బణం సెగ**

ద్రవ్యోల్బణం పెరగడం కూడా ఉత్పత్తి, అమ్మకాలను ప్రభావితం చేస్తున్నది. వస్తు, సేవల ధరలు అధికంగా ఉంటే కొనుగోలుదారులు సహజంగానే వెనకడుగు వేస్తారని, కాబట్టి ధరలు అదుపులో ఉన్నప్పుడే వినియోగదారుల కొనుగోలు శక్తి పెరుగుతుందని మార్కెట్ నిపుణులు గుర్తుచేస్తున్నారు. ప్రస్తుతం అటు హోల్‌సేల్ ద్రవ్యోల్బణం, ఇటు రిటైల్ ద్రవ్యోల్బణం రెండూ కూడా విజృంభిస్తున్నాయి. ఫలితంగా ఆహార, ఆహారేతర వస్తూత్పత్తుల ధరలు ఠారెత్తిస్తున్నాయి. దీంతో అమ్మకాలు క్షీణించి, ఉత్పాదకత కూడా దిగాలుపడుతున్నది.

**అప్పుడే.. జీడీపీ వృద్ధి**

భారత జీడీపీలో ఒక్క తయారీ రంగం వాటానే 17 శాతం వరకు ఉంటుంది. కాబట్టి తయారీ రంగం పరుగులు పెడితే.. దేశ ఆర్థిక వ్యవస్థ కూడా ఉరకలెత్తుతుంది. అయితే ప్రభుత్వాల నుంచి అరకొర సాయం, పెరిగే విదేశీ దిగుమతులు, పెట్టుబడుల కొరత, నైపుణ్య-సాంకేతిక లేమి, రుణ లభ్యత అంతంతే ఉండటం వంటివి.. తయారీ రంగాన్ని కుదేలు చేస్తున్నాయన్న ఆందోళనలు కనిపిస్తున్నాయి. నిజానికి దేశ ఉద్యోగావకాశాల్లోనూ ఉత్పాదక రంగం పనితీరు స్పష్టంగా కనిపిస్తుంది. కనుక తయారీ రంగంపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని, అప్పుడే దేశ ఆర్థిక వృద్ధికి పెట్టుకున్న లక్ష్యాలు నెరవేరగలవని అంతా అంటున్నారు.

# కార్ల మార్కెట్‌కు కొత్త కళ

# మార్చిలో విడుదలకానున్న కొత్త మోడళ్లు ఇవే



భారత ఆటో మొబైల్ పరిశ్రమకు ఈ ఏడాది మంచి ఆరంభం లభించింది. మొదటి రెండు నెలల్లోనే మంచి విజయాలు నమోదు చేసింది. ఈ ఏడాది జనవరిలో ఢిల్లీలో జరిగిన ఆటో ఎక్స్ పో 2025 ను ప్రపంచమంతా ఎంతో ఆసక్తిగా గమనించింది. దేశ, విదేశాలకు చెందిన పలు కంపెనీలు తమ కొత్త ఉత్పత్తులను ప్రదర్శించాయి. ఫిబ్రవరిలో అనేక కొత్త కార్లు మార్కెట్ లోకి విడుదలయ్యాయి. ఈ నేపథ్యంలో మార్చి నెలలో కూడా కొన్ని కొత్త కార్లు రానున్నాయి. వాటి ప్రత్యేకతలు, ఇతర వివరాలను తెలుసుకుందాం.

**మారుతీ సుజుకి ఇ-విటారా**

మారుతీ సుజుకి తయారు చేసిన ఎలక్ట్రిక్ ఎస్ యూవీ అయిన ఇ-విటారా మార్చిలో మార్కెట్ లోకి అందుబాటులోకి రానుంది. ఈ కారు ఇప్పటికే డీలర్ల వద్దకు చేరుకుంది. ఢిల్లీలో జరిగిన ఆటో ఎక్స్ పో లో ఈ కారును ప్రదర్శనకు ఉంచారు. గుజరాత్ లోని కంపెనీ ప్లాంట్ లో ఉత్పత్తి మొదలైంది. ఇక్కడి నుంచి ప్రపంచంలోని 100కి పైగా దేశాలకు ఈ కారును ఎగుమతి చేయనున్నారు. ఇ-విటారా కారు 49 కేడబ్ల్యూహెచ్, 61 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ఎంపికలతో అందుబాటులోకి వచ్చింది. 61 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ మోడల్ సింగిల్ చార్జింగ్ పై 500 కిలోమీటర్ల రేంజ్ ఇస్తుంది. వీటకి జత చేసిన సింగిల్ మోటారు నుంచి 144 హెచ్ పీ, 174 హెచ్ పీ శక్తి విడుదలవుతుంది. అలాగే 189 ఎన్ఎం గరిష్ట టార్కును విడుదల చేస్తాయి. వైర్ లెస్ చార్జింగ్ ప్యాడ్, రెండు స్పోక్ స్టీరింగ్ వీల్స్, బ్రష్ట్ సిల్వర్ సరౌండ్ లతో కూడిన ఏసీ వెంట్లు, రోటరీ డ్రైవ్ స్టేట్ సెలెక్టర్, లెవెల్ 2 అడాస్, ఏడు ఎయిర్ బ్యాగులు తదితర ప్రత్యేకతలు ఉన్నాయి.

**మెర్సిడెస్ మేబ్యాక్ ఎస్ఎల్**

మెర్సిడెస్ మేబ్యాక్ ఎస్ఎల్ 680 మోనోగ్రామ్ సిరీస్ కారు మార్చి 17వ తేదీన మార్కెట్ లోకి రానుంది. ఈ కారు స్టైలిష్ లుక్ తో అదరగొడుతోంది. కాంతివంతమైన నిలువు స్లాట్, సొగసైన ఫ్రంట్ గ్రిల్, మేబ్యాక్ లోగోలతో కూడి అబ్సిడియర్ బ్లాక్ బో నెట్, గార్నెట్ రెడ్ షేడ్ ఆకట్టుకుంటున్నాయి. ఎస్ఎల్ 680 మే బ్యాక్ ఎక్స్ క్యూజివ్ మల్టీ స్పోక్ అల్లాయ్ వీల్స్, వెనుక భాగంలో బ్లాక్ ఫినిష్డ్ వింగ్ మిర్రర్, ఆధునాతన బంపర్ డిజైన్ బాగున్నాయి. ఈ కొత్త కారు ఎస్ఎల్ 63 మాదిరిగానే కనిపిస్తుంది. కానీ దానికంటే ఎక్కువ శక్తిని అందిస్తుంది. దీనిలో 4.0 లీటర్ ట్విన్ టర్బో వీ8 ఇంజిన్ నుంచి 585 హెచ్ పీ, 800 ఎన్ఎం టార్కు విడుదల అవుతుంది. ఇంజిన్ కు 9 స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ జత చేశారు. కేవలం 4.1 సెకన్లలో సున్నా నుంచి 100 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది.

**2025 వాల్వో ఎక్స్ సీ 90**

2025 వాల్వో ఎక్స్ సీ 90 కారు కూడా మార్చిలో అందుబాటులోకి వస్తుంది. పాత మోడల్, అదే ఇంజిన్ ను కొత్త కారులో ఏర్పాటు చేశారు. అయితే కొత్త ఫీచర్లు చేర్చడంతో పాటు డిజైన్ పరంగా పలు మార్పులు తీసుకువచ్చారు. వీటిలో ముఖ్యంగా ఆకట్టుకునే గ్రిల్, బంపర్ కు రెండు వైపులా నిలువుగా అమర్చిన ఎయిర్ వెంట్లు, అప్ డేట్ చేసిన థోర్స్ హామర్ ఎల్ఈడీ హెడ్ లైట్లు, కొత్త అల్లాయ్ వీల్స్ ఏర్పాటు చేశారు. ఫీచర్ల విషయానికి వస్తే ఓటీఏ నవీకరణలతో 11.0 అంగుళాల టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్ మెంట్ సిస్టమ్, గూగుల్ ఆధారిత యూఐ, డిజిటల్ ఇన్ స్ట్రుమెంట్ క్లస్టర్, మల్టీ జోన్ క్లైమెట్ కంట్రోల్ బాగున్నాయి. 2.0 లీటర్ల 4 సిలిండర్ టర్బో పెట్రోలు ఇంజిన్ నుంచి 250 హెచ్ పీ పవర్, 360 ఎన్ ఎం టార్కు విడుదల అవుతుంది. దీనికి 8 స్పీడ్ ఆటోమేటిక్ గేర్ బ్యాక్స్ జత చేశారు.

## బీమాలో పాలసీదారు మరణానంతరం నామినీకి మాత్రమే ప్రయోజనం లభిస్తుందా? కోర్టు తీర్పు ఏంటి?




ఈ రోజుల్లో బీమా అనేది ప్రతి ఒక్కరికి అవసరంగా మారిపోయింది. ఇన్సూరెన్స్ పాలసీ తీసుకునే ముందు అన్ని వివరాలు సరిగ్గా అందించడం చాలా ముఖ్యం. లేకుంటే క్లెయిమ్ సమయంలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా నామినీ పేరు చేర్చడం ముఖ్య. బీమాలో మరణానంతరం నామినీకి మాత్రమే ప్రయోజనం లభిస్తుందా? ఓ కేసులో హైకోర్టు తీర్పు ఏంటి? కర్ణాటక హైకోర్టు ఒక ముఖ్యమైన తీర్పులో బీమా పాలసీలో పేరున్న వ్యక్తి పాలసీదారుడి చట్టపరమైన వారసులు క్లెయిమ్ చేస్తే బీమా ప్రయోజనాలపై పూర్తి హక్కులు ఉండవని పేర్కొంది. నామినీ ప్రొవిజన్‌తో వ్యవహరించే బీమా చట్టం, 1938లోని సెక్షన్ 39, హిందూ వారసత్వ చట్టం, 1956 వంటి వ్యక్తిగత వారసత్వ చట్టాలను అధిగమించదని కోర్టు స్పష్టం చేసింది. నీలవ్వ అలియాస్ నీలమ్మ చంద్రవ్వ అలియాస్ చంద్రకళ అలియాస్ హేమ, ఇతరుల కేసులో జస్టిస్ అనంత రామనాథ్ హెగ్డే ఈ తీర్పును వెలువరించారు. బీమా చెల్లింపులకు సరైన హక్కుదారులకు సంబంధించి ఈ పార్టీల మధ్య వివాదం ఉంది. చట్టబద్ధమైన వారసులు వాటిని క్లెయిమ్ చేయకపోతే మాత్రమే బీమా పాలసీలో పేర్కొన్న వ్యక్తి బీమా ప్రయోజనాలను పొందగలరని జస్టిస్ హెగ్డే తన తీర్పులో పేర్కొన్నారు. ఎవరైనా చట్టబద్ధమైన వారసుడు తన హక్కును క్లెయిమ్ చేసుకుంటే, నామినీ క్లెయిమ్ వ్యక్తిగత వారసత్వ చట్టాలకు లోబడి ఉండాలి.

**హైకోర్టు నిర్ణయం ఒక ఉదాహరణగా మారింది:** ఈ కేసులో పాల్గొన్న వ్యక్తి తన వివాహానికి ముందు రెండు బీమా పాలసీలలో తన తల్లిని ఏకైక వ్యక్తిగా పేర్కొన్నాడు. అతని వివాహం, అతని బిడ్డ పుట్టిన తరువాత కూడా అతను నమోదు వివరాలను మార్చలేదు. 2019 సంవత్సరంలో ఆ వ్యక్తి మరణించిన తర్వాత బీమా మొత్తాన్ని చెల్లించడానికి సంబంధించి అతని తల్లి, భార్య మధ్య న్యాయ పోరాటం ప్రారంభమైంది. దిగువ కోర్టు నిర్ణయాన్ని హైకోర్టు సమర్థించింది. అలాగే మరణించిన వ్యక్తి తల్లి, భార్య, బిడ్డకు బీమా ప్రయోజనాలలో మూడింట ఒక వంతు లభిస్తుందని తీర్పు ఇచ్చింది. ఎవరి కుటుంబంలోనైనా బీమా పాలసీకి సంబంధించి అలాంటి వివాదం ఉంటే, కర్ణాటక హైకోర్టు నిర్ణయం దానికి న్యాయం అందించడంలో సహాయపడుతుంది. బీమా కంపెనీ నామినీకి మాత్రమే పాలసీ ప్రయోజనాన్ని ఇస్తుందని చెబుతోంది.

## భారత్‌లో టెస్లా మొదటి షోరూమ్ ఇక్కడే ఎలాన్ మస్క్ కీలక ఒప్పందం! అద్దె ఎంతో తెలుసా?




ఎలోన్ మస్క్ నేతృత్వంలోని ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ టెస్లా ఇండియాలోకి అడుగుపెట్టడానికి చాలా సమయం పట్టింది. భారతదేశంలో కార్యాచరణ ప్రయత్నాలను వేగవంతం చేసిన తర్వాత ఆటోమేకర్ ఇప్పుడు భారతదేశంలో తన మొదటి షోరూమ్‌ను ప్రారంభించడానికి ఒప్పందాన్ని ఖరారు చేసింది. ముంబైలో తన మొదటి షోరూమ్ కోసం ఒప్పందాన్ని ఖరారు చేయడంతో టెస్లా భారతదేశంలో ప్రారంభించటానికి దగ్గరగా ఉంది. వేగంగా అభివృద్ధి చెందుతున్న భారతీయ మార్కెట్‌లోకి ప్రవేశించడానికి సిద్ధమవుతున్న ఈ సమయంలో కంపెనీకి ఇది ఒక ముఖ్యమైన అడుగు. ఇటీవలి మీడియా నివేదికల ప్రకారం, టెస్లా ముంబైలోని ప్రధాన బాంద్రా-కుర్లా కాంప్లెక్స్ (%దీఖజ%)లో 4,000 చదరపు అడుగుల వాణిజ్య సముదాయాన్ని బుక్ చేసుకుంది.

రూ.35 లక్షల అద్దె: ఈ ఫ్లాగ్‌షిప్ షోరూమ్ టెస్లా తాజా ఎలక్ట్రిక్ మోడళ్లను ప్రదర్శిస్తుంది. టెస్లా నెలవారీ అద్దెను దాదాపు రూ.35 లక్షలు (చదరపు అడుగుకు రూ.900)గా నిర్ణయించింది. లీజు ఒప్పందం ఐదు సంవత్సరాలు. టెస్లా ఇప్పటికే ఢిల్లీలోని ఏరోసిటీ కాంప్లెక్స్‌లో రెండవ షోరూమ్‌ను ప్రారంభించాలని యోచిస్తోంది. టెస్లా భారతదేశంలో తన ఉనికిని విస్తరించాలని యోచిస్తోంది. అలాగే దీని కోసం కంపెనీ ఢిల్లీ, ముంబై, పూణే వంటి నగరాల్లో అనేక ప్రాంతాలను ఎంచుకోగా, టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్, ప్రధాని నరేంద్ర మోడీ మధ్య జరిగిన సమావేశం తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆ కంపెనీ తన మొదటి షోరూమ్‌ను ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లో ప్రారంభించాలని యోచిస్తోంది. ఇది ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన ప్రాంతాలలో ఒకటి. దీనితో పాటు టెస్లా ఢిల్లీలోని ఏరోసిటీలో తన షోరూమ్‌ను కూడా ప్రారంభించాలని యోచిస్తోంది. భారతదేశంలోకి టెస్లా ప్రవేశం ఎలక్ట్రిక్ వాహన మార్కెట్‌లో పోటీని పెంచడమే కాకుండా భారతదేశ ఆటోమొబైల్ రంగానికి ఒక కొత్త విప్లవంగా కూడా నిరూపించుకోనుంది.

**ధర ఎంత ఉంటుంది?**

టెస్లా మోడల్స్ భారతదేశంలో ప్రీమియం ఆఫర్‌లుగా ఉండనున్నాయి. ధరలు దాదాపు రూ. 21 లక్షల ( 25,000) నుండి ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

## భారీగా పడిపోయిన ఇండస్ఇండ్ బ్యాంక్ షేర్లు..! 52 వారాల కనిష్ఠానికి చేరిన షేర్ ధర..!



వరుసగా ఐదోరోజు ఇండస్ ఇండ్ బ్యాంక్ షేర్లు భారీగా పడిపోయాయి. ఉదయం ట్రేడింగ్‌లో బ్యాంక్ షేర్లు 25శాతం తగ్గాయి. ప్రైవేటురంగ బ్యాంక్ డెరివేటివ్ పోర్ట్‌ఫోలియోలో అవకతవకలను గుర్తించిన నేపథ్యంలో షేర్లు నష్టాల్లోకి జారుకున్నాయి. మంగళవారం ఉదయం ఇండస్ఇండ్ షేర్లు మధ్యాహ్నం 1.45 గంటలకు రూ.226.90 తగ్గి ఒక్కో షేరు ధర రూ.673.60 చేరి.. 52 వారాల కనిష్ఠానికి చేరుకుంది. అదే సమయంలో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో కంపెనీ షేరు రూ.227.70 తగ్గి.. ఒక్కో షేరుకు రూ.673కి చేరింది. సోమవారం రెగ్యులేటరీ ఫైలింగ్‌లో డెరివేటివ్ పోర్ట్‌ఫోలియోకు సంబంధించిన ప్రక్రియల అంతర్గత సమీక్ష సందర్భంగా ఖాతాల బ్యాలెన్స్‌లో కొన్ని వ్యత్యాసాలను గుర్తించినట్లు ఇండస్ఇండ్ బ్యాంక్ పేర్కొంది. ముంబయికి చెందిన ఇండస్ఇండ్ బ్యాంక్ డెరివేటివ్ పోర్ట్‌ఫోలియోలో అవకతవకలను గుర్తించామని అంతర్గత సమీక్షలో పేర్కొంది. దాంతో బ్యాంక్ నికర విలువపై దాదాపు 2.35 శాతం ప్రతికూల ప్రభావం పడనున్నట్లు అంచనా వేసింది. ఇది రూ.1,530 కోట్ల నష్టానికి సమానం అన్నమాట. బ్యాంక్ ప్రకటన షేర్లపై ఒత్తిడి పెరిగింది. ఈ క్రమంలోనే షేర్లు 25శాతం వరకు పతనమయ్యాయి. ఫలితంగా బ్యాంక్ మార్కెట్ విలువ ఏకంగా రూ.14వేల కోట్లు తగ్గింది. గతేడాది డిసెంబర్ నాటికి బ్యాంక్ నికర విలువ రూ.65,102 కోట్లుగా ఉన్నది. సెప్టెంబర్ 2023లో ఆర్‌బీఐ జారీ చేసిన సూచనల మేరకు ఈ సమీక్ష జరిగింది. ఈ విషయాన్ని ఆడిటర్ పరిశీలిస్తుందని.. మార్చి 2025 నాటికి నివేదిక వస్తుందని అంచనా వేస్తున్నట్లు పేర్కొంది. అయితే, ప్రతికూల ప్రభావాన్ని తట్టుకోగలమని బ్యాంక్ స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా.. ఇండస్ఇండ్ బ్యాంక్ షేర్లు సోమవారం దాదాపు నాలుగుశాతం పడిపోయాయి.

## నిస్సాన్‌కు సీఈవో మకోటో ఉచిడా రాజీనామా..! కొత్త సీఈవోగా ఆయనే..!



ప్రముఖ జపాన్ కార్ల తయారీ సంస్థ నిస్సాన్ మోటార్ కంపెనీకి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మకోటో ఉచిడా రాజీనామా చేశారు. కంపెనీ ఆర్థిక ఫలితాలు నిరాశజనకంగా ఉండడంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. ఉచిడా స్థానంలో ప్రస్తుతం కంపెనీ చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్‌గా ఉన్న ఇవాన్ ఎస్పినోసా కొత్త సీఈవోగా బాధ్యతలు స్వీకరిస్తారని నిస్సాన్ పేర్కొంది. ఉచిడా కంపెనీ డైరెక్టర్‌గా కొనసాగనున్నారు. నిస్సాన్ జనరల్ షేర్ హోల్డర్ల సమావేశం వరకు పదవిలో కొనసాగుతారు. గత నెలలో హోండా మోటార్ కంపెనీతో జాయింట్ హోల్డింగ్ కంపెనీని ఏర్పాటుకు సంబంధించిన చర్చలను ఉచిడా నిలిపివేశారు. ఈ నిర్ణయం తర్వాత భవిష్యత్ గురించి ఊహాగానాలున్నాయి. జపాన్‌కు చెందిన ఆటోమొబైల్ కంపెనీలైన హోండా, నిస్సాన్ జాయింట్ వెంచర్ ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నాయి. విలీనానికి తమ వ్యాపారాలను విలీనం చేయాలన్న నిర్ణయాన్ని ఉపసంహరించుకుంటున్నట్లు గత ఫిబ్రవరిలో కంపెనీలు ప్రకటించాయి. విలీన చర్చలపై ఇక ముందుకు వెళ్లకూడదని బోర్డులు నిర్ణయించాయని పేర్కొన్నాయి. ఈ క్రమంలో మూడో అతిపెద్ద కార్ల తయారీ సంస్థ ఒకటి అవతరించబోతోందన్న అంచనాలకు బ్రేక్ పడినట్లయ్యింది. ప్రపంచ వాహన మార్కెట్‌లో పెరిగిన పోటీని తట్టుకునేందుకు మూడు కంపెనీలు ఏకమవ్వాలని భావించామని.. ప్రస్తుత చర్చలు సాగుతున్న తీరు మాత్రం నిస్సాన్ సత్తాను పూర్తి స్థాయిలో రాబట్టలేదని.. నిస్సాన్‌ను హోండా అనుబంధ విభాగంగా మార్చే ప్రతిపాదనకు ఒప్పుకోమని ఉచిడా పేర్కొన్నారు. అయితే, ఎలక్ట్రిక్ వాహనాలు, ఇతర పరిశోధన ప్రాజెక్టులపై రెండు కంపెనీల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి నిస్సాన్ 80 బిలియన్ యెన్ (సుమారు 540 మిలియన్ డాలర్లు) నష్టాన్ని అంచనా వేసింది. ఇక సీఈవో రాకతో నిస్సాన్ వ్యూహంలో మార్పులు ఉండవచ్చని.. కొత్త నాయకత్వంలో ఆర్థికంగా మెరుగైన పనితీరు కనబరుస్తుందని.. మార్కెట్‌లో తన స్థానం బలోపేతమవుతుందని కంపెనీ అంచనా వేస్తున్నది.

## ఫ్లాట్‌గా ముగిసిన దేశీయ స్టాక్ మార్కెట్లు



దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం ఫ్లాట్‌గా ముగిశాయి. అమెరికాలో ఆర్థిక మాంద్యం భయాల మధ్య పెట్టుబడిదారులు భయాందోళనకు గురయ్యారు. అమెరికా మార్కెట్ల పతనం సైతం దేశీయ మార్కెట్లపై భారీ ప్రభావం పడింది. ఈ క్రమంలో మార్కెట్లు ఫ్లాట్‌గా ముగిశాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్.. 73,743.88 పాయింట్ల వద్ద నష్టాల్లో మొదలైంది. ఆ తర్వాత మార్కెట్లు కోలుకున్నాయి. ఈ క్రమంలో ఇంట్రాడేలో 74,195.17 పాయింట్ల గరిష్ఠానికి సెన్సెక్స్ పెరిగింది. చివరలో స్వల్పంగా లాభాల స్వీకరణకు దిగడంతో మార్కెట్లు ఫ్లాట్‌గా ముగిశాయి. ఇంట్రాడేలో 73,663.60 కనిష్ఠానికి చేరింది. చివరకు 12.85 పాయింట్లు తగ్గి.. 74,102.32 వద్ద ముగిసింది. నిఫ్టీ 37.60 పాయింట్ల లాభంతో 22,497.90 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో దాదాపు 1,411 షేర్లు పెరగ్గా.. 2,406 షేర్లు పతనమయ్యాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.7 శాతం పెరిగాయి. స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.7 శాతం తగ్గాయి. నిఫ్టీలో ట్రెంట్, సన్ ఫార్మా, ఐసీఐసీఐ బ్యాంక్, శ్రీరామ్ ఫైనాన్స్, బీపీసీఎల్ అత్యధికంగా లాభపడ్డాయి. ఇండస్ఇండ్ బ్యాంక్, ఇన్ఫోసిస్, బజాజ్ ఫిన్‌సర్వ్, పవర్ గ్రిడ్ కార్ప్, ఎంఅండ్ఎం నష్టపోయాయి. రంగాల్లో మెటల్, రియాల్టీ, టెలికాం, ఆయిల్, గ్యాస్ 0.5 నుంచి 3శాతం వరకు పెరిగాయి. ఆటో, ఐటీ, బ్యాంక్ 0.3 నుంచి 0.7 శాతం వరకు పడిపోయాయి.

## 4 ట్రిలియన్ డాలర్లు ఆవిరి.. అమెరికా మార్కెట్ కుదేలు



ట్రంప్ ఇచ్చిన షాక్‌తో ఇన్వెస్టర్లు భయపడ్డారు. దీంతో వాళ్లు మార్కెట్ షేర్లను అమ్మేసుకున్నారు. సోమవారం వాల్ స్ట్రీట్‌లో సుమారు నాలుగు ట్రిలియన్ల డాలర్ల నష్టం జరిగింది. యూఎస్ స్టాక్ మార్కెట్ల నుంచి 4 ట్రిలియన్ డాలర్లు ఆవిరైపోయాయి. ట్రంప్ ఆర్థిక విధానాల వల్ల మార్కెట్లు షేక్ అవుతున్నట్లు నిపుణులు చెబుతున్నారు. వాల్ స్ట్రీట్‌కు చెందిన అన్ని ప్రధాన ఇండెక్స్‌లు సోమవారం ట్రేడింగ్‌లో వడిదిడుకులు ఎదుర్కొన్నాయి. డౌ, ఎస్ అండ్ పీ 500, నాక్‌డాక్ మార్కెట్లు .. తీవ్ర వత్తిడికి లోనయ్యాయి. డౌ ఇండెక్స్ ట్రేడింగ్‌లో సుమారు 890 పాయింట్లు తక్కువ వద్ద ముగిసింది. ఇక ఎస్ అండ్ పీ 500.. 2.7 శాతం తక్కువ ట్రేడ్ అయ్యింది. టెకీ కంపెనీలు ఉండే నాస్‌డాక్ 4 శాతం నష్టపోయినట్లు తెలుస్తోంది. నవంబర్‌లో దేశాధ్యక్షుడిగా ట్రంప్ ఎన్నికైన నాటి నుంచి అమెరికా మార్కెట్లు డౌన్ అవుతూనే వస్తున్నాయి.

# షియోమీ నుంచి 15 సిరీస్ ఫోన్ల ఆవిష్కరణ.. ఇవీ ఫీచర్లు.. స్పెషిఫికేషన్లు..!




15 ఎ ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ షియోమీ తన షియోమీ 15 సిరీస్ ఫోన్లను మంగళవారం భారత్ మార్కెట్‌లో ఆవిష్కరించింది. ఇందులో షియోమీ 15, షియోమీ 15 అల్ట్రా ఫోన్లు ఉన్నాయి. ఈ రెండు ఫోన్లు స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ ప్రాసెసర్‌పై నడుస్తాయి. లైకా బ్యాక్డ్ రేర్ కెమెరా మాడ్యూల్స్, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 32- మెగా పిక్సెల్ కెమెరాలు ఉంటాయి. ఈ ఫోన్లు హైపర్ ఓఎస్ 2.0 స్కిన్‌తో ఆండ్రాయిడ్ 15 పై పని చేస్తాయి. షియోమీ 15 అల్ట్రా ఫోన్‌ను గత ఫిబ్రవరిలో, షియోమీ 15 ప్రోతోపాటు షియోమీ 15 ఫోన్లను గత అక్టోబర్‌లో చైనా మార్కెట్‌లో ఆవిష్కరించింది. షియోమీ 15, షియోమీ 15 అల్ట్రా ధర ఇలా.. షియోమీ 15 అల్ట్రా ఫోన్ 16జీబీ ర్యామ్ విత్ 512జీబీ స్టోరేజీ వేరియంట్ రూ 1,09,999 పలుకుతుంది. ఐసీఐసీఐ బ్యాంక్ డెబిట్ లేదా క్రెడిట్ కార్డుపై ప్రీ-బుకింగ్స్ నమోదు చేసుకున్న వారికి ఫ్రీ ఫోటోగ్రఫీ కిట్ లెజెండ్ ఎడిషన్, రూ.10 వేలు ఇన్‌స్టంట్ డిస్కౌంట్ లభిస్తుంది. షియోమీ 15 అల్ట్రా ఫోటోగ్రఫీ కిట్ లెజెండ్ ఎడిషన్‌లో యూఎస్బీ టైప్-సీ కెమెరా గ్రిప్, 2000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ, డిటాచబుల్ షట్టర్ బటన్ ఉంటాయి. షియోమీ 15 ఫోన్ 12జీబీ ర్యామ్ విత్ 512 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ. 64,999 లకు లభిస్తుంది. ఐసీఐసీఐ బ్యాంకు కార్డులపై ప్రీ-బుకింగ్ చేసుకున్న వారికి రూ.5,000 ఇన్‌స్టంట్ డిస్కౌంట్‌తోపాటు రూ.5,999 విలువైన ఫ్రీ షియోమీ కేర్ ప్లాన్ బెనిఫిట్లు లభిస్తాయి. రెండు ఫోన్లు కూడా ఈ నెల 19 నుంచి ఏప్రిల్ రెండో తేదీ వరకూ ప్రీ బుకింగ్ చేసుకోవచ్చు. ఈ నెల 11 నుంచి భారత్ మార్కెట్‌లో లభిస్తాయి. అమెజాన్, షియోమీ ఇండియా ఈ-స్టోర్, సెలెక్టెడ్ రిటైల్ స్టోర్లలో సేల్స్ ప్రారంభం అవుతాయి. షియోమీ 15 ఫోన్ బ్లాక్, గ్రీన్, వైట్ కలర్స్, షియోమీ 15 అల్ట్రా ఫోన్ సిల్వర్ క్రోమ్ కలర్ ఆప్షన్‌లో అందుబాటులో ఉంటుంది.

**షియోమీ 15 అల్ట్రా.. షియోమీ 15 ఫోన్లలో ఫీచర్లు.. స్పెషిఫికేషన్స్.. !**

షియోమీ 15 అల్ట్రా ఫోన్ 6.73- అంగుళాల డబ్ల్యూక్యూహెచ్‌డీం (1,440ఐ3,200 పిక్సెల్స్) క్వాడ్ కర్వ్ ఎల్టీపీఓ అమోలెడ్ స్క్రీన్ విత్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్ కలిగి ఉంటుంది. గరిష్టంగా 3200 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్ కలిగి ఉంటుంది. షియోమీ షీల్డ్ గ్లాస్ 2.0 ప్రొటెక్షన్‌తో వస్తోందీ ఫోన్. హెచ్‌డీఆర్10ం, డోల్బీ విజన్‌కు డిస్‌ప్లే మద్దతుగా ఉంటుంది. షియోమీ 15 ఫోన్ 6.36- అంగుళాల ఫుల్ హెచ్‌డీం (1,200 %ఇ% 2,670 పిక్సెల్స్) ఎల్టీపీఓ అమోలెడ్ డిస్‌ప్లే కలిగి ఉంటుంది. షియోమీ 15, షియోమీ 15 అల్ట్రా ఫోన్లు క్వాల్‌కామ్ ఓక్టాకోర్ స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ ప్రాసెసర్‌లతో పని చేస్తాయి. షియోమీ 15 అల్ట్రా లైకా బ్యాక్డ్ క్వాడ్ కెమెరా యూనిట్‌తో వస్తోంది. 50-మెగా పిక్సెల్ ప్రైమరీ ఎల్వైటీ -900 సెన్సర్ విత్ ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ (ఓఐఎస్), 50-మెగా పిక్సెల్ అల్ట్రా వైడ్ కెమెరా, 50-మెగా పిక్సెల్ సోనీ ఐఎంఎక్స్ 858 టెలిఫోటో కెమెరా విత్ ఓఐఎస్,200-మెగా పిక్సెల్ ఐసోసెల్ హెచ్‌పీ9 పెరిస్కోప్ టెలిఫోటో కెమెరా విత్ ఓఐఎస్ అండ్ అప్‌టూ 4.3ఎక్స్ ఆప్టికల్ జూమ్ ఉంటాయి. షియోమీ 15 ఫోన్ లైకా ట్యూన్డ్ రేర్ కెమెరా సెటప్ కలిగి ఉంటుంది. 50- మెగా పిక్సెల్ మెయిన్ సెన్సర్ కెమెరా విత్ ఓఐఎస్ సపోర్ట్, 50-మెగా పిక్సెల్ అల్ట్రా వైడ్ షూటర్, 50-మెగా పిక్సెల్ టెలిఫోటో కెమెరా విత్ ఓఐఎస్ అండ్ అప్‌టూ 3ఎక్స్ ఆప్టికల్ జూమ్ కలిగి ఉంటాయి. రెండు ఫోన్లలోనూ సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 32- మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటాయి. షియోమీ 15 అల్ట్రా ఫోన్ 90వాట్ల వైర్డ్, 80వాట్ల వైర్‌లెస్ ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5,410 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తుంది. షియోమీ 15 ఫోన్ 90వాట్ల వైర్డ్, 50 వాట్ల వైర్‌లెస్ ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5,240 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తున్నది. సెక్యూరిటీ కోసం ఇన్-డిస్‌ప్లే అల్ట్రా సోనిక్ ఫింగర్ ప్రింట్ సెన్సర్లో వస్తున్నాయి. 5జీ, 4జీ ఎల్టీఈ, వై-ఫై 7, బ్లూటూత్, జీపీఎస్, ఎన్ఎఫ్‌సీ, యూఎస్బీ 3.2 టైప్-సీ పోర్ట్ కనెక్టివిటీ కలిగి ఉంటాయి.

# రూపాయి బెంబేలు



**ఒక్కరోజే 36 పైసలు క్షీణత**
**డాలర్‌తో పోల్చితే 87.31 వద్దకు**

ముంబై, మార్చి 10: రూపాయికి మరిన్ని చిల్లులుపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు భగ్గుమనడం, టారిఫ్ అనిశ్చిత పరిస్థితులు కొనసాగుతుండటంతోపాటు విదేశీ పెట్టుబడిదారులు భారీగా నిధులను తరలించుకుపోతుండటంతో దేశీయ కరెన్సీ విలువ సోమవారం ఒకేరోజు 36 పైసలు పడిపోయింది. ఫారెక్స్ మార్కెట్ ముగిసే సమయానికి డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ వారం కనిష్ఠ స్థాయి 87.31కి జారుకున్నది. దేశీయ ఈక్విటీ మార్కెట్లు పతనం చెందడంతో కరెన్సీ మార్కెట్లో సెంటిమెంట్‌ను నిరాశపరిచిందని ఫారెక్స్ డీలర్ వెల్లడించారు. 87.24 వద్ద ప్రారంభమైన డాలర్-రూపీఎక్స్ఛేంజ్ రేటు ఇంట్రాడేలో 87.36 కనిష్ఠ స్థాయిని తాకింది. చివరకు 36 పైసలు నష్టపోయి 87.31 వద్ద స్థిరపడింది. గత నెల 25న రూపాయి ఒకేరోజు 47 పైసలు నష్టపోయిన విషయం తెలిసిందే. దీనితర్వాత ఈరోజు అత్యధికంగా పడిపోయింది. డాలర్‌తో పాటు మిగతా ఆరు కరెన్సీలు కూడా పతనం చెందాయి. గ్లోబల్ మార్కెట్లో బ్యారెల్ బ్రెంటాయిల్ స్వల్పంగా పెరిగి 70.56 డాలర్లు పలుకగా, సెన్సెక్స్ 217.41 పాయింట్లు కోల్పోయింది. దీంతో ఈక్విటీ మార్కెట్ల నుంచి విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు(ఎఫ్ఐఐ)లు రూ.485.41 కోట్ల పెట్టుబడులను వెనక్కితీసుకున్నారు.

**మళ్లీ నష్టాల్లోకి మార్కెట్లు**

దేశీయ స్టాక్ మార్కెట్లు మళ్లీ నష్టాల్లోకి జారుకున్నాయి. ప్రారంభంలో భారీగా లాభపడిన సూచీలకు అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన ప్రతికూల సంకేతాలతో మదుపరులు అమ్మకాలకు మొగ్గుచూపారు. ఇండస్ట్రియల్స్, చమురు అండ్ గ్యాస్ రంగ షేర్లలో చివరి గంటలో భారీగా అమ్మకాలు చోటు చేసుకోవడం సూచీలు నష్టాల్లోకి జారుకోవడానికి ప్రధాన కారణం. వరుసగా ఎనిమిది సెషన్లుగా లాభపడిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ సోమవారం 217.41 పాయింట్లు పతనం చెంది 74,115.17 వద్ద స్థిరపడింది. ప్రారంభంలో 74,741 పాయింట్ల గరిష్ఠ స్థాయిని తాకిన సూచీ ఇంట్రాడేలో 74,022.24 పాయింట్లకు పడిపోయింది. మరో సూచీ నిఫ్టీ సైతం 92.20 పాయింట్లు కోల్పోయి 22,460.30 వద్ద స్థిరపడింది. దీంతో మదుపరులు రూ.4 లక్షల కోట్లకు పైగా సంపదను కోల్పోయారు. బీఎస్ఈలో లిట్కస్టైన సంస్థల మార్కెట్ విలువ రూ.4,43,269.25 కోట్లు కరిగిపోయి రూ.3,93,85,818.73 కోట్లు(4.51 ట్రిలియన్ డాలర్లు)గా నమోదైంది.

# గోల్డ్ రష్‌కు కారణాలివే..

### ట్రంప్ సుంకాలతోనూ బంగారం ధరలు పైపైకి

ఈ ఏడాదీ మదుపరులకు హాట్ ఫేవరేట్ బంగారమే. ముఖ్యంగా స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులు పెట్టిన ఇన్వెస్టర్లు.. తమకు వాటిల్లే నష్టాల నుంచి రక్షణగా పుత్తడినే ఎంచుకుంటున్నారు. ఈ క్రమంలోనే గడిచిన 12 నెలల్లో పసిడి ధర 40 శాతానికిపైగా ఎగబాకింది. అయితే ఇదొక్కటే గోల్డ్ రేట్లను పరుగులు పెట్టిస్తున్న కారణమా? అంటే కాదనే చెప్పాల్సి వస్తున్నది. ఈ గోల్డ్ రన్ వెనుక ఒక్క కారణమే ఉందంటే ఎంతమాత్రం సరికాదు మరి. అయితే ఇంకేంటి? బంగారం ధరలు రికార్డుల్లో పరుగులు పెట్టడానికి ప్రధాన కారణాలను విశ్లేషిస్తే..

**అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్**

జూన్ 2022లో అమెరికా ద్రవ్యోల్బణం 9.1 శాతం గరిష్ఠాన్ని తాకింది. నిజానికి ఆ ఏడాది మార్చి నుంచే ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్.. ధరల అదుపునకు వడ్డీరేట్లను పెంచ డం మొదలుపెట్టింది. అయినప్పటికీ ఫలితం శూన్యం. దీంతో జూలై 2023దాకా రేట్లను ఫెడ్ రిజర్వ్ పెంచుతూనే పోయింది. ఆ తర్వాత కూడా సెప్టెంబర్ 2024 వరకు వడ్డీరేట్లను తగ్గించకుండా గరిష్ఠ స్థాయిల్లోనే ఉంచింది. భారత్‌లోనూ ఆర్బీఐ ఇదే రకమైన ద్రవ్య విధానాన్ని అవలంభించిన విషయం తెలిసిందే. అయితే ఇన్వెస్టర్లు డాలర్ కంటే గోల్డ్ సురక్షితమని భావించి పెద్ద ఎత్తున కొనడం మొదలు పెట్టారు. దీంతో అంతర్జాతీయ మార్కెట్‌లో ఫిబ్రవరి 2024 నుంచి పసిడి ధరలు పెరగడం మొదలైంది. కానీ గతకొద్ది నెలలుగా ఫెడ్ రిజర్వ్ వడ్డీరేట్లను తగ్గిస్తూ వస్తున్నది. ఇప్పటికే 100 బేసిస్ పాయింట్లు కోత పెట్టింది. అయితే ద్రవ్యోల్బణం ఇంకా ఎక్కువగానే ఉండటంతో చివరి ద్రవ్యసమీక్షలో వడ్డీరేట్లను యథాతథంగానే ఉంచింది. ఈ పరిణామం గ్లోబల్ మార్కెట్‌లో ధరలను అధిక స్థాయిల వద్దే ఉంచేలా చేస్తున్నది.

**సెంట్రల్ బ్యాంకులు**

ప్రపంచవ్యాప్తంగా ఆయా దేశాల సెంట్రల్ బ్యాంకులు బంగారాన్ని భారీగా కొని నిల్వ చేసుకుంటున్నాయి. దేశ, విదేశీ ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఇవి చక్కగా ఉపయోగపడుతాయని రిజర్వ్ బ్యాంకులు గట్టిగా విశ్వసిస్తున్నాయి. ఈ క్రమంలోనే భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తతలు పెరిగినప్పుడు డిమాండ్ మరింత పెరుగుతున్నది. 2022లో రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మొదలైనప్పుడు, ఆ తర్వాత చైనా-తైవాన్ మధ్య సంఘర్షణలు తలెత్తినప్పుడు, ఇజ్రాయెల్-హమాస్ దాడులు జరిగినప్పుడు పసిడి కొనుగోళ్లను సెంట్రల్ బ్యాంకులు పెంచుతూపోయాయి. భారత్, చైనా ఈ విషయంలో ముందుంటున్నాయి.



**స్వదేశంలోకి తరలింపులు**

సెంట్రల్ బ్యాంకులు కేవలం బంగారాన్ని కొనడమే కాదు.. ఇన్నాళ్లూ విదేశాల్లో దాచిపెట్టిన పసిడి నిల్వలను తమ దేశంలోకి తీసుకొచ్చుకుంటున్నాయి. భారత్, అమెరికాసహా పలు దేశాల రిజర్వ్ బ్యాంకులు, ఇన్వెస్టర్లు, ట్రేడర్లు బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ వాల్ట్‌ల్లో బంగారాన్ని దాచిపెడుతున్నాయి. అయితే గత ఏడాది నుంచి ఈ పుత్తడి నిల్వలను తమతమ దేశాల్లోకి అంతా తీసుకెళ్తున్నారు. తమ సొంత వాల్ట్‌ల్లో భద్రపర్చుకుంటున్నాయి. దీనికి అసలు కారణం తెలియకపోయినా.. ట్రంప్ టారిఫ్‌లు లేదా ఇతర సుంకాల నేపథ్యంలో ముప్పు పొంచి ఉందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. రష్యన్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ హోల్డింగ్స్‌ల్లో దాదాపు 300 బిలియన్ డాలర్లను అమెరికా, దాని మిత్ర దేశాలు బ్లాక్ చేశాయి. దీంతో మన సొమ్ము మన దగ్గరే ఉంటే ఉత్తమమన్న ఆలోచనకు అన్ని దేశాలూ వస్తున్నాయి. ఇక అమెరికా అధ్యక్ష ఎన్నికల తర్వాత న్యూయార్క్ కొమెక్స్ ఎక్స్ఛేంజ్‌కు గోల్డ్ షిప్‌మెంట్స్ దాదాపు 75 శాతం పెరగడం గమనార్హం. బ్రిటన్ వాల్ట్‌ల్లో నుంచి బంగారాన్ని వెనక్కి తీసుకుంటుండటంతో భౌతిక బంగారానికి అక్కడ డిమాండ్ ఒక్కసారిగా పెరుగుతున్నది. గ్లోబల్ మార్కెట్‌లో ధరల పెరుగుదలకూ ఇది కూడా కారణమే.

**మార్కెట్ డిమాండ్**

బహిరంగ మార్కెట్ల నుంచి పుత్తడికి డిమాండ్ పెరుగుతుండటం కూడా ధరలను ఎగదోస్తున్నది. జ్యుయెల్లర్స్, ఇండస్ట్రీ, ఇన్వెస్టర్లు, సెంట్రల్ బ్యాంకులు, రిటైల్ కస్టమర్ల నుంచి బంగారానికి ఆదరణ పెరుగుతూపోతున్నది. గత ఏడాది రికార్డు స్థాయిలో 4,974 టన్నుల గోల్డ్ డిమాండ్ నమోదైంది. దీని విలువ మునుపెన్నడూ లేనివిధంగా 382 బిలియన్ డాలర్లను తాకింది.

**వాణిజ్య యుద్ధం**

అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. ప్రతీకార సుంకాలకు దిగుతుండటంతో ట్రేడ్‌వార్ భయాలు చుట్టుముడుతున్నాయి. మెక్సి కో, కెనడాలతోపాటు చైనా, భారత్ మరికొన్ని దేశాలపై పెద్ద ఎత్తున సుంకాలను పెంచుతామని హెచ్చరిస్తున్నది చూస్తూనే ఉన్నాం. ఇప్పటికే కొన్ని దేశాలపై అమలు చేస్తుండగా, మరికొన్నింటిపై వచ్చే నెల నుంచి మొదలు కానున్నాయి. ఇది స్టాక్ మార్కెట్లను కూలదోస్తున్నది. ఫలితంగా ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను బంగారం వైపునకు మళ్లిస్తున్నారు. ఇదొక్కసారిగా డిమాండ్‌ను పెంచుతున్నది. గత ఏడాది భారతీయ మార్కెట్‌లో తొలిసారి తులం 24 క్యారెట్ బంగారం గరిష్ఠంగా రూ.89,450 పలికిన సంగతి విదితమే. గ్లోబల్ మార్కెట్‌లోనూ ఔన్స్ 2,950 డాలర్ల దరిదాపుల్లోకి వెళ్లింది.

**ఏటా సగటున 3వేల టన్నుల బంగారాన్ని తవ్వి తీస్తున్నారు.**

**2022 నుంచి 2024 మధ్య 3,299 టన్నుల పుత్తడిని సెంట్రల్ బ్యాంకులు కొన్నాయి.**

**గత ఏడాది పోలాండ్ (89.54 టన్నులు) తర్వాత అత్యధికంగా పసిడి నిల్వల్ని పెంచుకున్నది భారత్ (72.60 టన్నులు).**

**నిరుడు సెప్టెంబర్ ఆఖరునాటికి ఆర్బీఐ వద్ద 854 టన్నుల బంగారం నిల్వలు.**

**2024 మే, అక్టోబర్ నెలల్లో బ్రిటన్‌లో దాచిన 200 టన్నుల బంగారాన్ని తిరిగి తెచ్చుకున్న ఆర్బీఐ.**

## పోస్టాఫీస్ స్కీమ్స్ స్టాక్ మార్కెట్ మీ డబ్బు వేగంగా పెరగాలంటే ఏది మంచిది?



డబ్బు పొదుపు చేయాలా? పోస్టాఫీస్ పథకాలా? స్టాక్ మార్కెటా? అనేది చాలామందికి సందేహం. భద్రతకు పోస్టాఫీస్ పథకాలు, అధిక రాబడులకు స్టాక్ మార్కెట్ సరైనవి. అయితే, పూర్తి పెట్టుబడిని ఒకేచోట పెట్టకుండా, రెండింటినీ కలిపి పెట్టుబడి పెట్టడం ద్వారా రిస్క్‌ను సమతుల్యం చేస్తూ మంచి రాబడులు పొందవచ్చు. డబ్బు పొదుపు చేయాలనుకునే చాలా మందికి ఉండే డౌట్ ఏంటంటే.. పోస్టాఫీస్ పథకాల్లో పెట్టుబడి పెట్టాలా? లేక స్టాక్ మార్కెట్‌లో ఇన్వెస్ట్ చేయాలా? అనే అయోమయంలో ఉంటారు. డబ్బు భద్రత ముఖ్యమా? వేగంగా పెరగాలా? అనే అంశాలపై ఆధారపడి ఈ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది అని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు.

**పోస్టాఫీస్ పథకాలు: భద్రతకు ప్రాధాన్యం**

పోస్టాఫీస్ పథకాలు ప్రభుత్వ హామీతో నడుస్తాయి. పీపీఎఫ్, సుకన్య సమృద్ధి యోజన, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్, మంత్లీ ఇన్కమ్ స్కీమ్ వంటి పథకాలు ఉంటాయి. రిస్క్ ఉండదు. ఎందుకంటే ప్రభుత్వ హామీ ఉంటుంది. మార్కెట్ హెచ్చుతగ్గుల ప్రభావం ఉండదు. వడ్డీ రేట్లు ముందే నిర్ణయించబడినందున పెట్టుబడిదారులకు స్థిరమైన ఆదాయం లభిస్తుంది. అయితే ఇక్కడ రాబడులు పరిమితంగా ఉంటాయి. సాధారణంగా పోస్టాఫీస్ పథకాల్లో వడ్డీ రేట్లు ద్రవ్యోల్బణాన్ని స్వల్పంగా మించుతాయే తప్ప, డబ్బు వేగంగా పెరిగే అవకాశం తక్కువ.

**స్టాక్ మార్కెట్: అధిక రాబడి, అధిక రిస్క్**

మరోవైపు స్టాక్ మార్కెట్ పెట్టుబడులు దీర్ఘకాలంలో అధిక రాబడులు ఇచ్చే అవకాశం కలిగి ఉంటాయి. మ్యూచువల్ ఫండ్లు, వాటాలు, షేర్లలో పెట్టుబడులు పెట్టడం ద్వారా కాంపౌండింగ్ ప్రయోజనం పొందవచ్చు. అయితే మార్కెట్ అస్థిరత కారణంగా స్వల్పకాలంలో నష్టాలు ఎదురయ్యే అవకాశం కూడా ఉంటుంది. సరైన అవగాహన, ఓపిక, క్రమశిక్షణ లేకపోతే రిస్క్ ఎక్కువగా మారుతుంది.

**ఏది బెస్ట్?**

నిపుణుల అభిప్రాయం ప్రకారం డబ్బు భద్రత కావాలంటే పోస్టాఫీస్ పథకాలు, డబ్బు వేగంగా పెరగాలంటే స్టాక్ మార్కెట్ అనేది సరైన ఎంపిక. అయితే పూర్తి పెట్టుబడిని ఒకే చోట పెట్టకుండా, రిస్క్‌ను సమతుల్యం చేయడానికి రెండింటినీ కలిపి పెట్టుబడి పెట్టడం మంచిదని సూచిస్తున్నారు. పెట్టుబడి చేసే ముందు మీ ఆదాయం, లక్ష్యాలు, రిస్క్ తీసుకునే సామర్థ్యాన్ని అంచనా వేసుకోవాలి. ముఖ్యంగా స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టే ముందు నిపుణుల సలహా తీసుకోవడం అత్యంత అవసరం అని ఆర్థిక విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

## లక్షా 50 వేలు తగ్గిన వెండి ధర.. మరో రూ.50 వేలు తగ్గనుందా? నిపుణులేమంటున్నారు?



ప్రస్తుతం బంగారం, వెండి ధరలు భారీ స్థాయిలో పతనం అవుతున్నాయి. ఎన్నడు లేని విధంగా పరుగులు పెట్టిన వెండి ధర.. ఇప్పుడు రికార్డు స్థాయిలో పడిపోతుంది. రానున్న రోజుల్లో ఇంకా భారీ స్థాయిలో పతనమయ్యే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు నిపుణులు.. ప్రస్తుతం బంగారం, వెండి ధరలు భారీ స్థాయిలో దిగి వస్తున్నాయి. వెండి విషయానికొస్తే ఎన్నడు లేని విధంగా పరుగులు పెట్టగా, ప్రస్తుతం అంతే స్థాయిలో పతనం అవుతోంది. అయితే, బంగారం, వెండి ధరలు ఇప్పటికీ వాటి ఆల్ టైమ్ గరిష్ఠ స్థాయిల కంటే చాలా తక్కువగా ఉన్నందున, బంగారం, వెండి పెట్టుబడిదారులకు ఇది మంచి అవకాశాన్ని అందిస్తుంది. అయితే బులియన్ మార్కెట్‌లో వెండి ధరల పతనం ప్రకంపనలు సృష్టిస్తోంది. కేవలం గడచిన 19 రోజుల్లోనే కిలో వెండి ధర ఏకంగా లక్షా 50 వేల రూపాయల మేర దిగిరావడం ఇన్వెస్టర్లను, కొనుగోలుదారులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. గత నెల చివరలో రూ.4లక్షల10 వేల ఆల్-టైమ్ గరిష్ట స్థాయికి చేరిన వెండి. ప్రస్తుతం రూ.2 లక్షల 60 వేల దిగువకు ట్రేడవుతోంది. ఈ భారీ పతనం వెనుక అనేక కారణాలు ఉన్నాయంటున్నారు నిపుణులు. భవిష్యత్తులో వెండి ఎంత వరకు తగ్గుతుందో నివేదికల ద్వారా తెలుసుకుందాం.బులియన్ మార్కెట్ నిపుణుల అభిప్రాయం ప్రకారం ప్రస్తుతం వెండి ధరల పతనానికి ప్రధానంగా మూడు కారణాలు ఉన్నాయి. 1. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల తగ్గింపుపై వేచి చూసే ధోరణిని అవలంబించడం, అమెరికా డాలర్ ఇండెక్స్ బలపడటం వెండి ధరలపై తీవ్ర ఒత్తిడిని పెంచింది. ఇక అంతర్జాతీయ ఎక్స్ఛేంజీలు (జూవీజుఊ) వెండి ఫ్యూచర్స్ ట్రేడింగ్‌పై మార్జిన్లను పెంచడంతో, ఇన్వెస్టర్లు తమ పొజిషన్లను వదిలించుకోవాల్సి రావటం రెండో కారణంగా ఉంది. ఇక చివరిగా ఈ నెల ప్రారంభంలో వెండి కేజీ రూ.4 లక్షలు దాటాక పెట్టుబడిదారులు లాభాలు బుక్ చేసుకోవటం కూడా మార్కెట్లో రేట్లు ఒక్కసారిగా కుప్పకూలేలా చేశాయి

**ఇంకా ఎంత తగ్గుతుంది?**

రానున్న రోజుల్లో వెండి ధర భారీగా తగ్గే అవకాశాలు ఉన్నాయని బులియన్ మార్కెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఒక వేళ అంతర్జాతీయ పరిస్థితులు ఇంకా దిగజారితే లేదా అమెరికాలో వడ్డీ రేట్లు అనూహ్యంగా పెరిగితే మరో రూ.50 వేలు తగ్గే అవకాశం ఉందంటున్నారు. అంటే అప్పుడు కిలో వెండి ధర 2 లక్షలకు పడిపోయే అవకాశం ఉంటుంది.

## వ్యర్థాల నుంచి వైట్ గోల్డ్‌ను వెలికి తీస్తున్నారు! ఖనిజాల కొరత తీరుస్తున్న చెత్త కుప్పలు.. ఎలాగంటే?



లిథియం, కోబాల్ట్ వంటి కీలక ఖనిజాల కొరతతో భారత్, పెరుగుతున్న ఇ-వ్యర్థాలను ప్రత్యామ్నాయ వనరుగా మారుస్తోంది. పట్టణ మైనింగ్ ద్వారా వ్యూహాత్మక ఖనిజాలను వెలికితీయడం దేశ ఆర్థిక వ్యవస్థకు, దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడానికి కీలకం. హర్యానాలో ఇ-స్కూటర్ బ్యాటరీల నుండి 'వైట్ గోల్డ్' లిథియంను విజయవంతంగా తయారు చేస్తున్నారు. థియం, కోబాల్ట్, నికెల్ వంటి వ్యూహాత్మక ఖనిజాల కొరతను ఎదుర్కొంటున్న భారత్, పెరుగుతున్న ఎలక్ట్రానిక్ వ్యర్థాలు (ఇ-వేస్ట్)ను ప్రత్యామ్నాయ వనరుగా మార్చుకుంటోంది. స్మార్ట్‌ఫోన్ల నుంచి ఎలక్ట్రిక్ వాహనాలు, యుద్ధ విమానాల తయారీ వరకు అవసరమైన ఈ ఖనిజాలను వ్యర్థాల నుంచే వెలికితీయడంపై దృష్టి సారిస్తోంది. నివేదిక ప్రకారం.. దేశంలో వేగంగా పెరుగుతున్న ఇ-వేస్ట్ రంగం ఇప్పుడు కీలక ఖనిజాలకు ఒక బంగారు గనిగా మారుతోంది. దేశీయ మైనింగ్ కనీసం మరో దశాబ్దం పాటు గణనీయమైన ఉత్పత్తి ఇవ్వే అవకాశం లేకపోవడంతో భారత్ తన ఎలక్ట్రానిక్ వ్యర్థాల వైపు మొగ్గు చూపింది.

**భారీగా ఇ-వేస్ట్ ఉత్పత్తి**

అధికారిక గణాంకాల ప్రకారం.. గత సంవత్సరం భారత్ సుమారు 1.5 మిలియన్ టన్నుల ఇ-వేస్ట్‌ను ఉత్పత్తి చేసింది. ఇది దాదాపు 2 లక్షల చెత్త ట్రక్కులను నింపే పరిమాణం. అయితే వాస్తవ సంఖ్య దీనికంటే రెట్టింపు ఉండవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ వ్యర్థాల్లో హార్డ్‌డిస్కులు, బ్యాటరీలు, ఎలక్ట్రానిక్ భాగాలు ఉండి, వీటిలో అరుదైన భూమి ఖనిజాలు అధికంగా ఉంటాయి.


**హర్యానాలో 'వైట్ గోల్డ్' తయారీ**

హర్యానా రాష్ట్రంలోని ఎక్సిగో రీసైక్లింగ్ ప్లాంట్‌లో ఆధునిక యంత్రాల సహాయంతో ఈ-స్కూటర్ బ్యాటరీలను మొదట నల్లటి పొడిగా మారుస్తున్నారు. ఆ పొడిని రసాయన ప్రక్రియల ద్వారా ద్రవంగా చేసి, ఫిల్టర్ చేసి, ఆవిరి చేయడం ద్వారా చివరికి చక్కటి తెల్లటి లిథియం పొడిని తయారు చేస్తున్నారు. ఈ ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించిన సంస్థ ప్రధాన శాస్త్రవేత్త, లిథియంను వైట్ గోల్డ్ గా అభివర్ణించారు.

**పట్టణ మైనింగ్‌కు ఆర్థిక విలువ**

ఇ-వేస్ట్ నుంచి ఖనిజాలను వెలికితీయడాన్ని పట్టణ మైనింగ్‌గా పిలుస్తారు. పరిశ్రమ అంచనాల ప్రకారం.. ఈ రంగం వార్షికంగా 6 బిలియన్‌ల వరకు విలువ కలిగి ఉంది. ఇది దేశం మొత్తం ఖనిజ అవసరాలను పూర్తిగా తీర్చకపోయినా, దిగుమతులపై ఆధారాన్ని తగ్గించడంలో, సప్లయ్ చైన్‌ను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించగలదని విశ్లేషకులు చెబుతున్నారు. అయితే, భారత్‌లో ఉత్పత్తి అవుతున్న ఇ-వేస్ట్‌లో పెద్ద భాగం ఇప్పటికీ అనధికారిక బ్యాక్‌యార్డ్ వర్క్‌షాప్‌లలోనే విడదీయబడుతోంది. అక్కడ రాగి, అల్యూమినియం వంటి సులభంగా అమ్ముడయ్యే లోహాలకే పరిమితం అవుతూ, లిథియం, కోబాల్ట్ వంటి కీలక ఖనిజాలు వృథా అవుతున్నాయి.

## జీతం స్లిప్‌లపై దాగి ఉన్న 'ప్రొఫెషనల్ ట్యాక్స్' గురించి మీకు తెలుసా? దీన్ని ఎవరెవరు చెల్లిస్తారు?




జీతం పొందే వ్యక్తులకు, వృత్తిపరమైన పన్ను అనేది మీ గ్రాస్ సాలరీ నుండి మినహాయింపు. ఇది మీ జుజలో భాగం కాదు. ఇది మిమ్మల్ని నియమించడానికి మీ కంపెనీ ఖర్చు. బదులుగా, క్లియర్ టాక్స్ ప్రకారం, ప్రొఫెషనల్ టాక్స్ అనేది మీరు ఇంటికి తీసుకెళ్లే జీతం నుండి మినహాయింపు.. భారతదేశంలో పన్ను చెల్లింపుదారులు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వంతో సహా బహుళ స్థాయిలలో ప్రత్యక్ష, పరోక్షంగా వివిధ పన్నులు చెల్లించాల్సి ఉంటుంది. పరోక్ష పన్నులలో +ూ, ూూ ఉన్నాయి. అయితే ప్రత్యక్ష పన్నులలో ఆదాయపు పన్ను వంటి నిబంధనలు ఉన్నాయి. ప్రత్యక్ష పన్నుకు ఒక ఉదాహరణ ప్రొఫెషనల్ టాక్స్. దీనిని దేశవ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వాలు విధిస్తాయి. ఆదాయపు పన్ను వలె ఇది ఉన్నప్పటికీ పన్ను విధించే రాష్ట్రాలలో వారి వృత్తుల నుండి ఆదాయం సంపాదించే వారికి ప్రొఫెషనల్ టాక్స్ చాలా ముఖ్యమైనది. ఇది ఆర్థిక ప్రణాళికకు సంబంధించి ఎక్కువ స్పష్టతను అందిస్తుంది. ప్రొఫెషనల్ టాక్స్ అంటే ఏమిటి? ఎవరు చెల్లించాలి? ఏ రాష్ట్రాలు దానిని విధిస్తాయి? పూర్తి వివరాలు తెలుసుకుందాం..

**ప్రొఫెషనల్ టాక్స్ అంటే ఏమిటి?**

వృత్తి పన్ను అనేది రాష్ట్ర ప్రభుత్వాలు వృత్తి, వాణిజ్యం లేదా ఉపాధిలో నిమగ్నమైన వ్యక్తులు లేదా కంపెనీలపై విధించే ప్రత్యక్ష పన్ను. ఇది సంపాదించిన ఆదాయంలో ఒక శాతంగా విధిస్తారు. యజమానులు ఉద్యోగుల జీతాల నుండి వృత్తిపరమైన పన్నును తీసివేస్తుండగా, స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తులు దానిని నేరుగా రాష్ట్ర ప్రభుత్వాలకు చెల్లించాలి. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 276 ప్రకారం.. వృత్తిపరమైన పన్ను సంవత్సరానికి రూ.2,500 మించకూడదు. ఆదాయపు పన్ను చట్టం, 1961 ప్రకారం, వృత్తిపరమైన పన్ను మినహాయింపులు అందుబాటులో ఉన్నాయి. ఇవి మీ పన్ను విధించదగిన ఆదాయాన్ని తగ్గించగలవు. అలాగే మీ మొత్తం పన్ను బాధ్యతను తగ్గించగలవు. ఇది రాష్ట్ర స్థాయి పన్ను కాబట్టి, దాని నిర్మాణం రాష్ట్రం నుండి రాష్ట్రానికి మారవచ్చు.

**భారతదేశంలోని అన్ని రాష్ట్రాలు వృత్తి పన్ను విధించవు:**

వృత్తిపన్ను విధించే రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్, అస్సాం, బీహార్, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, కర్ణాటక, కేరళ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, మణిపూర్, మేఘాలయ, మిజోరం, ఒడిశా, పుదుచ్చేరి, తమిళనాడు, త్రిపుర, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్ ఉన్నాయి. వృత్తిపరమైన పన్ను విధించని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో అరుణాచల్ ప్రదేశ్, ఢిల్లీ, గోవా, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, నాగాలాండ్, పంజాబ్, రాజస్థాన్, సిక్కిం, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, అండమాన్ నికోబార్, చండీగఢ్, డామన్ దయ్యూ, దాద్రా నగర్ హవేలీ, లక్షద్వీప్ ఉన్నాయి.

**వృత్తి పన్ను ఎవరు చెల్లించాలి?**

ఒక వృత్తి నుండి ఆదాయం సంపాదించే ఎవరైనా దానిని విధించే రాష్ట్రాలకు వృత్తిపరమైన పన్ను చెల్లించాలి. ఇందులో వైద్యులు, న్యాయవాదులు, కన్సల్టెంట్ల వంటి జీతాలు పొందే ఉద్యోగులు, నిపుణులు కూడా ఉన్నారు. జీతం పొందే వ్యక్తులు, ప్రభుత్వ, ప్రైవేట్ కంపెనీలలోని ఉద్యోగులు వృత్తిపరమైన పన్ను చెల్లించాల్సి ఉంటుంది. నిపుణులు , వైద్యులు, న్యాయవాదులు, ఆర్కిటెక్ట్‌లు, చార్టర్డ్ అకౌంటెంట్లు మొదలైన వృత్తులలో పనిచేసే వ్యక్తులు వృత్తిపరమైన పన్ను చెల్లించాల్సి ఉంటుంది. వ్యాపార యజమానులు, అనేక రాష్ట్రాల్లో స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తులు, వ్యవస్థాపకులు కూడా వృత్తిపరమైన పన్ను చెల్లించాల్సి ఉంటుంది. అయితే నిర్దిష్ట మొత్తం కంటే తక్కువ సంపాదించే వ్యక్తులకు వృత్తిపరమైన పన్ను వర్తించదు. ఖచ్చితమైన మినహాయింపు పరిమితి రాష్ట్రం నుండి రాష్ట్రానికి మారుతుంది.

**ప్రొఫెషనల్ ట్యాక్స్ మీ జుజలో భాగమా?**

జీతం పొందే వ్యక్తులకు, వృత్తిపరమైన పన్ను అనేది మీ గ్రాస్ సాలరీ నుండి మినహాయింపు. ఇది మీ జుజలో భాగం కాదు. ఇది మిమ్మల్ని నియమించడానికి మీ కంపెనీ ఖర్చు. బదులుగా, క్లియర్ టాక్స్ ప్రకారం, ప్రొఫెషనల్ టాక్స్ అనేది మీరు ఇంటికి తీసుకెళ్లే జీతం నుండి మినహాయింపు. ఇది ప్రతి నెలా మీ ఆ నెల స్థూల జీతం ఆధారంగా లెక్కిస్తారు.

**ఆదాయపు పన్ను వర్సెస్ వృత్తి పన్ను**

ఆదాయపు పన్ను , వృత్తిపరమైన పన్ను రెండూ ప్రత్యక్ష పన్నులు అయినప్పటికీ, అవి గణనీయంగా భిన్నంగా ఉంటాయి. ఒక ఆర్థిక సంవత్సరంలో ఒక వ్యక్తి లేదా సంస్థ ఆదాయంపై కేంద్ర ప్రభుత్వం ఆదాయపు పన్నును విధిస్తుంది. ఆదాయపు పన్ను రేటు ప్రభుత్వం నిర్ణయించే పన్ను చెల్లింపుదారుల పన్ను స్లాబ్‌పై ఆధారపడి ఉంటుంది. ఈ పన్ను భారతదేశం అంతటా వర్తిస్తుంది. అలాగే నిర్దిష్ట మొత్తాన్ని సంపాదించే వ్యక్తులు, సంస్థలపై విధిస్తారు. మీరు ఎంత ఎక్కువ సంపాదిస్తే, పన్ను రేటు అంత ఎక్కువగా ఉంటుంది. గరిష్ట పరిమితి ఉండదు. దీనికి విరుద్ధంగా కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగి వ్యక్తులు, నిపుణులు, వ్యాపార యజమానుల స్థూల జీతంపై వృత్తిపరమైన పన్నును విధిస్తాయి. ఇది వృత్తి లేదా వాణిజ్యంపై ఆధారపడి ఉంటుంది. కొన్ని రాష్ట్రాలు వృత్తిపరమైన పన్నును విధిస్తా. మరికొన్ని రాష్ట్రాలు మినహాయింపులను అందిస్తాయి. వృత్తిపరమైన పన్నుకు గరిష్ట పరిమితి రూ.2,500. వృత్తి పన్నును సాధారణంగా నెలవారీగా చెల్లిస్తారు. ఆదాయపు పన్నును సాధారణంగా ఏటా చెల్లిస్తారు. ఆదాయపు పన్నులో పెరుగుతున్న స్లాబ్‌లు ఉంటాయి. అయితే వృత్తి పన్నులో రాష్ట్రాల వారీగా మారే స్థిర స్లాబ్‌లు ఉంటాయి. ఆదాయపు పన్నును స్వీయ-దాఖలు లేదా TDS ద్వారా చెల్లిస్తారు. అయితే వృత్తి పన్నును యజమానులు జీతం పొందే వ్యక్తుల నుండి మినహాయించుకుంటారు.

## మ్యూచువల్ ఫండ్స్‌లో రాబడి చూడాలంటే ఎన్నేళ్లు ఓపిగ్గా ఉండాలి? కొత్త పెట్టుబడిదారులు తప్పక తెలుసుకోండి!




మ్యూచువల్ ఫండ్‌లలో పెట్టుబడి పెడుతున్నారా? ప్రారంభ సంవత్సరాల్లో మార్కెట్ అస్థిరత కారణంగా నష్టాలు సహజం. కానీ భయపడి పెట్టుబడులను నిలిపివేయవద్దు. ఆర్థిక నిపుణుల ప్రకారం, 5-7 సంవత్సరాల తర్వాత వాటాలు రికవరీ అయి, సానుకూల రాబడులను అందిస్తాయి. ఓపికగా ఉండటమే కీలకం. మీరు మ్యూచువల్ ఫండ్ (సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్)లో పెట్టుబడి పెట్టాలని భావిస్తున్నారా? లేదా ఇప్పటికే వాటా ప్రారంభించి పోర్ట్‌ఫోలియోలో నష్టాలు కనిపించి ఆందోళన చెందుతున్నారా? అయితే ముందుగా ఈ విషయం తెలుసుకోవాల్సిందే. ప్రస్తుతం ప్రతి నెలా చిన్న మొత్తాలతో పెట్టుబడి పెట్టేందుకు ఎక్కువ మంది మ్యూచువల్ ఫండ్ లను ఎంచుకుంటున్నారు. దీర్ఘకాలంగా క్రమశిక్షణతో లో పెట్టుబడి పెడితే, కాంపౌండింగ్ ఇంట్రెస్ట్‌తో పెద్ద నిధి సృష్టించుకోవచ్చని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. అయితే దీనికి ఓపిక, దీర్ఘకాలిక దృష్టికోణం అత్యంత కీలకం.

**ప్రారంభ సంవత్సరాల్లో నష్టాలు సహజమే**

డేటా ప్రకారం 2000 సంవత్సరం తర్వాత స్టాక్ మార్కెట్‌లో తీవ్ర అస్థిరత ఉన్న అనేక కాలాలు ఉన్నాయి. ఈ సమయంలో ప్రారంభించిన వాటాలు మొదటి 1--3 సంవత్సరాల్లో ప్రతికూల రాబడిని చూపిన సందర్భాలు చాలానే ఉన్నాయి. కొన్ని సందర్భాల్లో 1 సంవత్సరం వాటా రాబడి -65 శాతం వరకు పడిపోయింది. 2 సంవత్సరాల వాటా రాబడి -40 శాతం వరకు తగ్గింది. 3 సంవత్సరాల రాబడి -22 శాతం వరకు నమోదైంది. ఇలాంటి పరిస్థితులు పెట్టుబడిదారులను భయపెడతాయి. కానీ మార్కెట్ తిరోగమనంలో ప్రారంభమైతే, స్వల్పకాలంలో లాభం కనిపించకపోవడం సహజమని నిపుణులు చెబుతున్నారు. తక్కువ కాలంలో పెట్టుబడి పెట్టినప్పుడు "టైమింగ్ రిస్క్" ఎక్కువగా ఉంటుంది.5 నుంచి 7 సంవత్సరాల తర్వాత రికవరీ

ఆర్థిక విశ్లేషణల ప్రకారం 5 నుంచి 7 సంవత్సరాల కాలం తర్వాత చాలా పెట్టుబడులు రికవరీ దశలోకి ప్రవేశిస్తాయి. మార్కెట్ పతన సమయంలో ప్రారంభమైన అనేక 5 సంవత్సరాల లు, తిరిగి కోలుకున్న తర్వాత మధ్య నుంచి రెండంకెల వార్షిక రాబడులను అందించాయి. 7 సంవత్సరాల తర్వాత చాలా రోలింగ్ పీరియడ్‌లలో వాటాలు సానుకూల రాబడిని చూపినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఈ దశలోనే కాంపౌండింగ్ ప్రభావం స్పష్టంగా కనిపించడం ప్రారంభమవుతుంది.

**7 సంవత్సరాల తర్వాతే నిజమైన దీర్ఘకాల పెట్టుబడి**

నిపుణుల అభిప్రాయం ప్రకారం.. 7 సంవత్సరాల తర్వాత కాలాన్ని నిజమైన దీర్ఘకాల పెట్టుబడిగా పరిగణిస్తారు. ఈ దశలో మార్కెట్ హెచ్చుతగ్గులు ఉన్నప్పటికీ, వాటి ప్రభావం సగటు అయిపోతుంది. ఫలితంగా రాబడుల్లో స్థిరత్వం కనిపించడం ప్రారంభమవుతుంది. చాలా మంది పెట్టుబడిదారులు ప్రారంభించిన తర్వాత 1 లేదా 2 సంవత్సరాల్లో పోర్ట్‌ఫోలియో నష్టాల్లో ఉండటాన్ని చూసి పెట్టుబడిని మధ్యలోనే నిలిపివేస్తారు. ఇది పెద్ద తప్పిదమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీర్ఘకాలంలో మార్కెట్ హెచ్చుతగ్గులు సగటుగా మారి, రాబడులు మెరుగుపడతాయని వారు సూచిస్తున్నారు.

## భారత్‌కు బంగారం దిగుమతి చేసే టాప్ 5 దేశాలు ఇవే!








బంగారం విలువ ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ముఖ్యంగా ఈ మధ్య కాలంలో బంగారం రేట్లు ఆకాశాన్ని అంటుతున్నాయి. రోజు రోజుకు ధరలు విపరీతంగా పెరుగుతూ చుక్కలు చూపిస్తున్నాయి. అయితే బంగారం ధరలు పెరగడానికి అనేక కారణాలు ఉన్నాయి. ఇక గోల్డ్ రేట్స్ పెరుగుతున్నప్పటి నుంచి బంగారానికి సంబంధించిన అనేక వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ క్రమంలోనే అసలు భారత్ ఏ దేశాల నుంచి ఎక్కువ బంగారం దిగుమతి చేసుకుంటుందో తెలుసుకోవడానికి చాలా మంది ఆసక్తి చూపుతున్నారు. కాగా, భారత్‌కు బంగారం దిగుమతి చేసే టాప్ 5దేశాలు ఏవో చూసేద్దాం.

భారత దేశం స్విట్జర్లాండ్ నుంచి అత్యధిక బంగారాన్ని దిగుమతి చేసుకుంటుంది. ఇండియాకు బంగారం దిగుమతి చేసే దేశంలో స్విట్జర్లాండ్ మొదటి స్థానంలో ఉంది. 2024 నుంచి 2026 వరకు ఈ దేశం భారత దేశానికి దాదాపు రూ. 1,77,767.10 కోట్ల బంగారాన్ని దిగుమతి చేయడం జరిగింది.

**1 / 5**

అదేవిధంగా భారత దేశం బంగారం దిగుమతి చేసుకునే దేశాలలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ రెండవ స్థానంలో ఉంది. ఈ దేశం భారత దేశానికి ఇప్పటి వరకు దాదాపు రూ. 1,46,022.98 కోట్ల విలువైన బంగారాన్ని దిగుమతి చేసింది.

**2 / 5**

దక్షిణా ఫ్రికా భారత్‌కు బంగారం దిగుమతి చేసే దేశంలో మూడవ స్థానంలో ఉంది. ఈ దేశంలో అత్యధిక బంగారు నిక్షేపాలు ఉన్నాయి. బంగారు గనులు ఎక్కువగా ఉన్న దేశల్లో ఇది టాప్ 5లో



ఉంటుంది. అయితే భారత్ దక్షిణాఫ్రికా నుంచి దాదాపు రూ.57,592.91 కోట్ల విలువైన బంగారాన్ని దిగుమతి చేసుకుంది.

**3 / 5**

భారత దేశానికి అత్యధిక బంగారాన్ని దిగుమతి చేసే దేశాలలో పెరూ నాలుగో స్థానంలో నిలిచింది. ఈ దేశం నుంచి భారత్ దాదాపు రూ. 38,183.65 కోట్ల బంగారాన్ని దిగుమతి చేసుకుంది.


**4 / 5**

ఇక చివరగా ఇండియాకు అత్యధిక బంగారం దిగుమతి చేసే దేశాలలో ఆస్ట్రేలియా ఐదవ స్థానంలో ఉంది. అత్యధిక బంగారు గనులు ఉన్న దేశంలో ఇది మొదటి స్థానంలో ఉంది. అయితే ఆస్ట్రేలియా నుంచి ఇప్పటి వరకు భారత దేశం దాదాపు. రూ. 27,118.55 కోట్ల విలువైన బంగారాన్ని దిగుమతి చేసుకుంది.

# మిరాకిల్ షూట్‌లో ఎంటర్ కానున్న హెబ్బా పటేల్



టాలీవుడ్ హాట్ బ్యూటీ హెబ్బా పటేల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ ఎంట్టంల్గ÷నర్ 'మిరాకిల్'.'సత్య గ్యాంగ్', 'రౌటర్ శివ' వంటి చిత్రాలతో దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్న ప్రభాస్ నిమ్మల ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే రెండు షెడ్యూల్స్ పూర్తి చేసుకున్న ఈ సినిమా, మూడో షెడ్యూల్‌ను ఈనెల 24 నుంచి హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ప్రారంభించనుంది. ఈ షెడ్యూల్‌లో హెబ్బా పటేల్ షూటింగ్‌లో పాల్గొనబోతున్నట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. సైదా ఫ్యామిలీ ఎంట్టంల్గ÷న్మెంట్ బ్యానర్‌పై రమేష్ ఎగ్గిడి, శ్రీకాంత్ మొగదాసు, చందర్ గౌడ్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రణధీర్ భీసు హీరోగా నటిస్తున్న ఈ సినిమాలో సీనియర్ హీరోలు శ్రీరామ్, సురేష్ కీలక పాత్రలు పోషించడం విశేషం. ఈ చిత్రం ద్వారా నాయుడు పెంద్ర విలన్‌గా పరిచయమవుతున్నారు. గ్లామర్, యాక్షన్ కలగలిసిన ఈ చిత్రంలో సీనియర్ జర్నలిస్ట్ ధీరజ అప్పాజీ ఫోరెన్సిక్ ఆఫీసర్‌గా నటిస్తున్నారు. దర్శకుడు ప్రభాస్ నిమ్మల స్వయంగా కథ, మాటలు, స్క్రీన్ ప్లే అందించడమే కాకుండా సంగీతాన్ని కూడా సమకూర్చడం ఈ సినిమా ప్రత్యేకత. రవి బస్రూర్ వంటి దిగ్గజాల స్ఫూర్తితో రూపొందుతున్న యాక్షన్ బ్లాక్స్ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని నిర్మాతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఆమని, ఝాన్సీ, విజయ్ సూర్య వంటి భారీ తారాగణంతో రూపొందుతున్న ఈ 'మిరాకిల్' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి అద్భుతాలు సృష్టిస్తుందో చూడాలి.




# విశ్వక్‌సేన్ డైరెక్షన్‌లో కల్ట్

మాస్ కా దాస్ విశ్వక్ సేన్ మరోసారి మెగా ఫోన్ పట్టాడు. విశ్వక్ స్వీయ దర్శకత్వంలో రాబోతున్న చిత్రం 'కల్ట్' . 'ఫలక్‌నుమా దాస్', 'దాస్ కా దమ్కీ' వంటి సినిమాల తర్వాత ఆయన దర్శకత్వం వహిస్తున్న చిత్రం కావడంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రం ఎంతో ఉత్కంఠభరితంగా, సాహసోపేత మైన కథాంశంతో ఉండబోతుందని తెలుస్తుంది. మరోవైపు ఈ సినిమా ద్వారా ఏకంగా 40 మంది కొత్త నటీనటులను వెండితెరకు పరిచయం చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇందులో గాయత్రి భరద్వాజ్ కథానాయికగా నటిస్తున్నట్లు సమాచారం. వియత్నాంలో జరిగిన నిజ జీవిత సంఘటనల ఆధారంగా, నేటి కాలపు యువతను ఆకట్టుకునేలా ఒక కొత్త తరహా కథను విశ్వక్ సేన్ స్వయంగా రాసి తెరకెక్కించినట్లు తెలుస్తుంది. ఇప్పటికే విడుదలైన ఈ చిత్ర పోస్టర్లు మరియు ప్రచార చిత్రాలు సినిమాపై భారీ అంచనాలను పెంచాయి. అయితే తాజాగా ఈ సినిమా టీజర్‌ను ఫిబ్రవరి 21న విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ చిత్రానికి 'కేజీఎఫ్' ఫేమ్ రవి బస్రూర్ సంగీతాన్ని అందిస్తుండగా, ప్రముఖ దర్శకుడు తరుణ్ భాస్కర్ సంభాషణలు రాస్తుండటం విశేషం. సందీప్ కాకర్ల మరియు కరాటే రాజు నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని తెలుగుతో పాటు హిందీ, ఇంగ్లీష్, జపనీస్ మరియు స్పానిష్ వంటి అంతర్జాతీయ భాషల్లో కూడా విడుదల చేసేందుకు సిద్ధమవుతున్నారు.



# హృతిక్‌ను చూసి భయపడి.. మాజీ ప్రియుడి గురించి చెప్పిన మృణాల్

హృతిక్‌తో సినిమా చేసే సమయంలో తన మాజీ ప్రియుడు భయపడినట్లు నటి మృణాల్ తెలిపారు. కెరీర్ ప్రారంభంలో చేసిన 'సూపర్ 30' షూటింగ్ రోజులను ఆమె గుర్తుచేసుకున్నారు. ఆ సమయంలో తన బాయ్‌ఫ్రెండ్ ఎదుర్కొన్న అభద్రతా భావం గురించి ఆమె పంచుకున్నారు."నేను ఆ సినిమా షూటింగ్ చేస్తున్నప్పుడు తను చాలా ఆందోళనకు గురయ్యాడు. బాలీవుడ్‌లో అగ్ర హీరో సరసన నేను నటిస్తున్నానని.. తనని ఎక్కడ విడిచిపెడతానోనని తనను తాను నిరూపించుకోవాలని ప్రయత్నించాడు. జిమ్‌కు వెళ్లి కండలు పెంచాడు. 20 కిలోలు తగ్గాడు. కానీ, కొన్ని రోజులకు మొత్తం వదిలేసి మళ్లీ బరువు పెరిగాడు. అతడి వింత ప్రవర్తనకు నేను ఆశ్చర్యపోయాను. 'ఎందుకిలా చేస్తున్నావు' అంటే.. భయంతో సమాధానమిచ్చాడు. 'నీ చుట్టూ ఉండే సినీ తారలతో పోటీపడాలనుకున్నా. వాళ్లలా నేనూ మారాలని ప్రయత్నించా. కానీ, నావల్ల కాలేదు. అందుకే జిమ్ మానేశా' అని సమాధానమిచ్చాడు. నేను ఎంత నిజాయతీగా ఉన్నా ఆ బంధం నిలవలేదు" అని మృణాల్ తెలిపారు. అందం, ఫిటినెస్ విషయాల్లో ఇతరులతో పోల్చుకోవడం వల్ల ఎంత ఒత్తిడికి గురవుతారో అతడిని చూశాకే తెలిసిందని ఆమె అన్నారు.ఇటీవల కూడా ఆమె తన మాజీ బాయ్‌ఫ్రెండ్ గురించి చెప్పిన విషయం తెలిసిందే. తాను యాక్టింగ్ చేయడం అతడికి నచ్చలేదని అందుకే బ్రేకప్ చెప్పినట్లు వెల్లడించారు. అలాంటివాళ్లతో కొనసాగడం కూడా కష్టమేనని అందుకే తాము విడిపోయినట్లు చెప్పారు.

# కేరళ స్టోరీ-2కు 'యూ/ఏ' సర్టిఫికెట్ జారీ




మనోజ్ బాజ్‌పేయి చిత్రం 'ఘూస్‌ఖోర్ పండత్' టైటిల్‌పై సుప్రీంకోర్టు ఆంక్షలు విధించిన తరుణంలో మరో వివాదాస్పద చిత్రం 'ది కేరళ స్టోరీ 2' విడుదలకు లైన్ క్లియర్ అయింది. ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు 'యూ/ఏ' సర్టిఫికెట్‌ను జారీ చేసింది. దీనివల్ల 14 ఏళ్లు పైబడిన వారు ఈ సినిమాను వీక్షించే అవకాశం లభించినట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ నిర్ణయంపై చిత్ర నిర్మాత విపుల్ అమృత్‌లాల్ షా స్పందిస్తూ, సెన్సార్ బోర్డు తమ కథలోని నిజాయితీని నమ్మిందని, బోర్డు సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. మత మార్పిడి వంటి సున్నితమైన అంశాలతో రూపొందిన ఈ చిత్రంపై కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఇప్పటికే తీవ్ర విమర్శలు చేశారు. ఇది రాష్ట్రాన్ని కించపరిచేలా ఉన్న 'విద్వేషపూరిత ప్రోపగాండా' అని ఆయన అభివర్ణించారు. కేరళలోని లౌకిక సంప్రదాయాన్ని దెబ్బతీసేందుకు ఇలాంటి సినిమాలు ప్రయత్నిస్తున్నాయని ఆయన ఆరోపించారు. అయితే నిర్మాత విపుల్ షా మాత్రం, ఈ సినిమా యువతులకు మరియు కుటుంబాలకు అవగాహన కల్పించేందుకు ఉద్దేశించినదని అందుకే సెన్సార్ బోర్డు సానుకూలంగా స్పందించిందని అభిప్రాయపడ్డారు. కామఖ్య నారాయణ్ సింగ్ దర్శకత్వంలో ఉల్కా గుప్త, అదితి భాటియా మరియు ఐశ్వర్య ఓజా ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమాను విపుల్ షా నిర్మించాడు. ఈ చిత్రం ఫిబ్రవరి 27, 2026న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

# హీరోగా ఎంట్రీ ఇస్తున్న రామమచరణ్ మేనేజర్ కొడుకు

టాలీవుడ్ నుంచి హీరోల వారసులే కాకుండా, వారి వెన్నంటి ఉండే సన్నిహితుల కుటుంబాల నుంచి కూడా కొత్త టాలెంట్ వస్తుంటుంది. తాజాగా రామ్ చరణ్ డేట్స్, ఇతర సినిమా వ్యవహారాలను దశాబ్ద కాలంగా చూసుకుంటున్న ఆయన మేనేజర్ ప్రవీణ్ కుమారుడు దృషిక్ హీరోగా పరిచయం కాబోతున్నాడు. దృషిక్ చిన్నప్పటి నుంచే నటనపై ఆసక్తితో లండన్‌లోని ఒక ప్రముఖ యాక్టింగ్ స్కూల్‌లో శిక్షణ పొందినట్లు తెలుస్తుంది. శిక్షణ పూర్తి చేసుకున్న తర్వాత ఆయన ఇప్పుడు ఒక క్రేజీ ప్రాజెక్ట్ ద్వారా



వెండితెరకు పరిచయం కాబోతున్నారు. బ్లాక్‌బస్టర్ హిట్ సిరీస్ అయిన 'మ్యాడ్' ఫ్రాంచైజీలో రాబోతున్న 'మ్యాడ్ 3' చిత్రంలో దృషిక్ ఒక హీరోగా ఎంపికైనట్లు తెలుస్తోంది. సితార ఎంట్టంల్గ÷న్మెంట్స్ నిర్మిస్తున్న ఈ యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్‌లో దృషిక్‌కి అవకాశం రావడం విశేషం. రామ్ చరణ్‌కు అత్యంత సన్నిహితుడైన ప్రవీణ్ కుమారుడు కావడంతో, ఈ కుర్రాడికి మెగా ఫ్యామిలీ మద్దతు కూడా ఉండవచ్చని సినీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. నటనతో పాటు డ్యాన్స్,

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com